ఈనాడు
ప్రకాశం

బుధవారం 23 ఆగస్టు 2017 16 పేజీలు



పెద్దచెరువు పరిరక్షణకు చర్యలు

• అధికారులకు హైకోర్టు ఆదేశం

ఈనాడు, హైదరాబాద్: ప్రకాశం జిల్లా దేవరపల్లిలోని కృష్ణంరాజు చెరువు(పెద్దచెరువు)ను ఆక్రమణల నుంచి రక్షించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను హైకోర్టు ఆదేశించింది. ఈ వ్యవహారంపై పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్, ఒంగోలు ఆర్డీవో, పర్చూరు తహశీల్దార్, ఆ గ్రామపంచాయతీ కార్యదర్శిని ఆదేశించింది. ఉమ్మడి హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేశ్ రంగనాథన్, జస్టిస్ జె.ఉమాదేవితో కూడిన ధర్మాసనం మంగళవారం ఈమేరకు ఆదేశాలు జారీచేసింది. పర్చూరు మండలం దేవరపల్లిలోని సర్వేనంబరు 159/1లోని 39.37 ఎకరాల్లో ఉన్న పెద్దచెరువు భూములు ఆక్రమణలకు గురయ్యాయని, వాటిని రక్షించేలా అధికారులను ఆదేశించాలని అభ్యర్థిస్తూ ఆ గ్రామానికి చెందిన ఎంపీటీసీ సభ్యుడు గండు సుబ్బారావు మిగతా 11లో »

సర్కారీ భూమిలో సాగు బాగోతం



• చదును చేసి మొక్కల పెంపకం • చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు



రాళ్లగుట్టను చదును చేసి నాటిన బత్తాయి మొక్కలు

గడికోట (గిద్దలూరు పట్టణం), న్యూస్‌టుడే

మేతబీడు, రాళ్లగుట్టలను అక్రమార్కులు ఆక్రమించి యంత్రాలతో చెట్లను తొలగించి పొలాలు సాగుచేస్తున్నప్పటికీ అడ్డుకోవాల్సిన రెవెన్యూ అధికారులు మిన్నకుండిపోతున్నారు. అక్రమార్కులు ఇచ్చే మామూళ్లతో పాటు అధికారపార్టీ నాయకుల అండదండలతో రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. స్థానికులు మేతబీడు, రాళ్లగుట్ట అక్రమాలపై ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోకుండా అలసత్వం వహిస్తున్నారు. రాళ్లగుట్టలో అక్రమంగా వేసిన పైపులైన్లను తొలగించేందుకు వెళ్లిన తహసీల్దార్‌కు అధికార పార్టీ నాయకుల నుంచి ఒత్తిడి రావడంతో ఆయన చర్యలు చేపటకుండానే వెనుదిరిగారనే విమర్శలు వెలువెత్తుతున్నాయి. గిద్దలూరు మండలం గడికోట గ్రామంలో సాగుతున్న బాగోతమిది.

జామాయిల్, బత్తాయి సాగు...

● గిద్దలూరు మండలం గడికోట రెవెన్యూ పరిధిలోని గడికోట గ్రామం నుంచి యగ్గన్నపల్లెకు వెళ్లే రహదారిలో పడమర వైపు 377/1 సర్వే నెంబరులో 103.36 ఎకరాల మేతబీడు ఉంది. ఇది సంజీవరాయునిపేట పంచాయతీ అంకిరెడ్డిపల్లె మిగతా 11లో »



దేవనగరం స్వామి చెరువు సమీపంలోని రాళ్లగుట్టలో వేసిన డీప్‌బోరు

చదును చేసి జామాయిల్ మొక్కలు నాటిన మేతబీడు భూమి



బ్యాంకు సంస్కరణల పేరుతో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరిని నిరసిస్తూ తొమ్మిది బ్యాంకు ఉద్యోగ సంఘాల ఐక్య వేదిక యూఎఫ్‌బీయూ ఆధ్వర్యంలో మంగళవారం బ్యాంకు ఉద్యోగులు చేపట్టిన సమ్మె విజయవంతమైంది. జిల్లా వ్యాప్తంగా అన్ని బ్యాంకులు మూతపడగా- కార్యకలాపాలన్నీ నిలిచిపోయాయి. ఆ క్రమంలోనే మూతపడిన ఒంగోలు-కర్నూలు రోడ్డులోని ఎస్‌బీఐ బ్యాంకు. -16లో

మౌనమేల నాయకా!



◗ కనపర్తి భూ అక్రమాలపై నోరు మెదపని జిల్లా ప్రముఖులు

◗ రికార్డులు లభించక విచారణ దశలోనే చిక్కులు

ఒంగోలు: వందల ఎకరాల ప్రభుత్వ భూమిని ఓ అధికారి అమ్ముకున్నారు... పేదల అధీనంలో ఉన్న అసైన్‌మెంటు భూమిని ఓ ప్రజాప్రతినిధి మధ్యవర్తిత్వంతో అమ్మకాలు సాగించారు... చాపకింద నీరులా జిల్లా అంతటా ఈ వ్యవహారం చర్చకు దారితీసింది. ఓ వైపు ఆర్డీవో, కొందరు తహసీల్దార్లు, మరోవైపు జిల్లా సంయుక్త కలెక్టరు విచారణ సాగిస్తున్నారు. కలెక్టరు కూడా దీనిపై తరచూ నివేదికలు తెప్పించుకుంటున్నారు. తీరం వెంబడి పరిశ్రమలు రావాలన్నా, ఉపాధి కల్పించాలన్నా కీలకమైన భూములివి. ఇంతటి ప్రాధాన్యమున్న ఈ విషయమై జిల్లాలోని ప్రజాప్రతినిధుల్లో ఏ ఒక్కరూ స్పందించకపోవడం గమనార్హం. పార్టీ పరంగా, పనుల పరంగా చిన్న ఆరోపణలు వచ్చినా తీవ్రంగా స్పందించే నాయకులు ప్రభుత్వం మెడకు చుట్టుకుంటున్న ఈ పాపంపై నోరు మెదపడం లేదు.

విచారణకు చిక్కులెన్నో...: ఇప్పుడు ఈ వ్యవహారంపై ఆరుగురు అధికారులు తీవ్రస్థాయిలో దృష్టిపెట్టి విచారణ జరుపుతున్నారు. అక్రమాలు జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. గ్రామంలోని 70 ఎకరాల అసైన్‌మెంటు భూమికి చెక్కులు ఇచ్చి స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు జరిగాయి. సగం భూమిని తీసుకోగా, మిగిలిన వారు ఎదురు తిరిగారు. దీనిపై దర్యాప్తు చివరి దశకు వచ్చింది. నిజానికి ఇది చిన్న వ్యవహారమే. ప్రస్తుతం భూములు అప్పగించిన వారు ఒక వర్గంగా, ఫిర్యాదుదారులు ఒక వర్గంగా ఏర్పడ్డారు. స్థానిక ప్రజాప్రతినిధి ఈ వ్యవహారాన్ని మిగతా 11లో »

తెగుళ్ల గుట్టు రట్టు - 8,9లో

పీడీసీసీ బ్యాంకు రుణ లక్ష్యం రూ.880 కోట్లు - 14లో



పంతులు నేర్పిన పాఠాలివే... - 15లో

సీనరేజీ నిధులపై వివాదం

ఒంగోలు (బల్లికురవ, న్యూస్‌టుడే)

భౌగోళికంగా భూములున్నది ఒక గ్రామంలో... రెవెన్యూ లెక్కల్లో ఆ భూములు పది కిలోమీటర్ల దూరంలో ఉన్న మరో గ్రామానికి చెందినవి. ఈ సీనరేజి నిధులను ఇన్నాళ్లు మధ్యలోని నాలుగు గ్రామాలు పంచుకునేవి... అంతా బాగానే ఉంది. ఇంతలో పరిస్థితి తారుమారైంది. పదేళ్లు ఒకలా జరిగితే, ఇప్పుడు ఆ నిధులన్నీ ఒకే గ్రామం ఖాతాలో జమవుతుండడంతో మిగిలిన గ్రామాల్లో ఆందోళన మొదలై... వివాదాస్పదంగా మారింది.

బల్లికురవ మండలంలోని మల్లాయపాలెం పంచాయతీ పరిధిలో ఉన్న ఈర్లకొండలో 22 గ్రానైట్ క్వారీలు ఉన్నాయి. ఇవి రెవెన్యూపరంగా కొణిదెన గ్రామానికి చెందినవి. వీటి ద్వారా మూడు నెలలకోసారి రూ. 16 లక్షలు సీనరేజీ నిధులుగా వచ్చేవి. ఈ నగదును మల్లాయపాలెం 32 శాతం,

◆ మూడు గ్రామాల్లో ఆందోళన

నక్కబొక్కలపాడు 28 శాతం, కొణిదెన 23 శాతం, కె.రాజుపాలెం 17 శాతంగా పంచుకునేవి. తద్వారా ఒక్కో గ్రామానికి కనీసం నెలకు రూ. లక్షన్నర వరకు ఆదాయం సమకూరేది. గడచిన పదేళ్లుగా ఇదే జరుగుతోంది. అయితే ఆ నిధులు పూర్తిగా కొణిదెన గ్రామానికే చెందాలంటూ కొందరు స్థానిక నాయకులు, అధికార పార్టీ నాయకుల సహకారంతో ప్రయత్నించారు. ఫలితంగా పదేళ్లలో జరుగుతున్నది కాదని, ఈ సారి కొణిదెన గ్రామం ఖాతాలోకే రూ. 16 లక్షల నిధులు వచ్చిపడ్డాయి. ఈ నిధులే ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న మిగిలిన మూడు గ్రామాల్లో ఖజానా ఖాళీ అయ్యింది. పదేళ్లుగా లేనిది ఇప్పుడు నివేదికలు మార్పులు చేయడం ఏమిటంటూ ఇతర మిగతా 11లో »

థలస్సేమియా బాధితులకు ఊరట



థలస్సేమియా వార్డులో రిమ్స్ డైరెక్టర్ వల్లీశ్వరి, తదితరులు

◆ ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా ఉచితవైద్యం

◆ రిమ్స్‌లో ప్రత్యేక వార్డు ప్రారంభం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: థలస్సేమియా వ్యాధితో బాధపడుతున్న వారికి శుభవార్త. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా వ్యాధిగ్రస్థులకు ఇకపై ఉచిత చికిత్స అందిస్తారు. రిమ్స్ రెండో అంతస్తులో దీనికి సంబధించిన ప్రత్యేక వార్డును డైరెక్టర్ డాక్టర్ వల్లీశ్వరి మంగళవారం ప్రారంభించారు. థలస్సేమియా వ్యాధితో బాధపడుతున్న 18 ఏళ్ల లోపు పిల్లలు 43 మందిని గుర్తించామని ఆమె తెలిపారు. వారందరికీ ప్రతి మంగళవారం ఉచితంగా వైద్యపరీక్షలు, రక్తపరీక్షలు చేసి వారికి రక్తం ఎక్కిస్తామన్నారు. ఇప్పటి వరకు ఇబ్బందులు పడుతున్న రోగులు ప్రభుత్వం కల్పించిన ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలన్నారు. ఎన్టీఆర్ వైద్యసేవ సమన్వయకర్త డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ రోగులకు ఉచితంగా భోజన సౌకర్యంతో బాటు రానుపోను ఛార్జీలు మిగతా 11లో »

కల్తీ రాజ్యం... ప్రజారోగ్యంతో చెలగాటం

ఆహార పదార్థాల్లో కల్తీ పతాకస్థాయికి చేరుకుంది. కొన్ని చోట్ల ఆహార పదార్థాల్లో యథేచ్ఛగా కల్తీ జరుగుతుండగా .. మరికొన్ని చోట్ల అపరిశుభ్ర వాతావరణంలో వాటిని తయారు చేస్తున్నారు. అధికారులు అప్పుడప్పుడూ తనిఖీలు చేస్తున్నా దీనికి పూర్తిస్థాయిలో కళ్లెం పడడంలేదు. ఇటీవల కాలంలో చీరాలలో కల్తీ దందా ఎక్కువయింది. ముఖ్యంగా హోటళ్లు, రెస్టారెంట్లలో ఇది మరింత ఎక్కువైంది. దీనిపై ప్రజల నుంచి ఎన్నోసార్లు ఫిర్యాదులొస్తున్నా చర్యలు తీసుకోవడంలేదు. వ్యాపారులు అధికారులను సంతృప్తి పరుస్తుండడంతో ఈ దందా సాఫీగా సాగిపోతోందని స్థానికులు వాపోతున్నారు.

అధికారుల తనిఖీల్లో దిమ్మతిరిగే వాస్తవాలు

'ఈనాడు' కథనాలతో కదిలిన డొంక

చీరాల, న్యూస్‌టుడే

చీరాలలోని కొన్ని రెస్టారెంట్లలో నిబంధనలను యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారు. ఇటీవల అధికారుల తనిఖీలలో నమ్మలేని వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. వంట గదులలో అపరిశుభ్ర వాతావరణం దర్శనమిచ్చింది. కల్తీ కారం, కొన్నిరోజులుగా ఫ్రిజ్‌లో నిల్వ ఉంచిన మాంసం, కల్తీ నూనె, బిర్యానీలో మంచి వాసన వచ్చేందుకు రోజ్‌వాటర్ వినియోగిస్తుండటం చూసి అధికారులు విస్తుపోయారు.

సిబ్బంది కొరత ప్రధాన సమస్య

గతంలో ఆహార పదార్థాల తనిఖీ అధికారం స్థానికంగా ఉండే పురపాలక అధికారులకు ఉండేది. దీంతో కొంతవరకూ అపుడప్పుడూ తనిఖీలు చేస్తుండేవారు. అయితే ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. ఈ తనిఖీ అధికారం జిల్లా స్థాయిలో ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌కు ఇచ్చారు. ఆయనతోపాటు మరో సహాయకుడు జిల్లా మొత్తం తిరిగి తనిఖీలు చేయాలంటే కష్టంగా మారింది. దీనికి తోడు ఇందులో ఉండే సిబ్బంది కూడా చాలా తక్కువమంది. దీంతో తనిఖీలు ఎపుడో ఒకసారి మొక్కుబడిగా సాగుతున్నాయి. దీనివల్ల వ్యాపారులు చెలరేగిపోతున్నారు. దీనికితోడు తనిఖీలు చేసిన వాటి నమూనాలు పరీక్షలకు పంపాలి. రిపోర్టులు వచ్చిన తరువాత కానీ వారిపై పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉండదు. లేదంటే అపుడే పట్టుబడితే మొక్కుబడిగా 6ఏ కేసు పెడుతున్నారు. దీంతో అక్రమార్కుల ఆగడాలకు కళ్లెం పడడంలేదు. దీంతో వారు ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుకుంటున్నారు.



కొన్ని రోజులుగా నిల్వ ఉంచటంతో ప్రమాదకరంగా ఉన్న మాంసం

న్యాయస్థానం ఆదేశాలతో కదలిక



తనిఖీలు చేస్తున్న అధికారులు (పాతచిత్రం)

ఇటీవల అన్ని ఆహార పదార్థాల్లో కల్తీలు ఎక్కువైనట్లు 'ఈనాడు'లో వచ్చిన కథనాలకు స్పందించిన ఫోరం ఫర్ బెటర్ సొసైటీ ప్రతినిధులు సీనియర్ న్యాయవాది సీహెచ్ మస్తానరావు ఆధ్వర్యంలో లోక్ అదాలత్‌లో అర్జీ ఇచ్చారు. దీనిపై సానుకూలంగా స్పందించిన న్యాయమూర్తి సంబంధిత శాఖల అధికారులకు నోటీసులు పంపారు. దీంతో వారు లోక్ అదాలత్‌కు హాజరై తనిఖీలు చేపడతామని కల్తీని అరికట్టటానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో మూడు రోజుల క్రితం ఆహార తనిఖీ అధికారి ఆధ్వర్యంలో సంబంధిత సిబ్బంది పట్టణంలో విస్తృతంగా తనిఖీలు చేశారు. ఈ ఆకస్మిక తనిఖీలలో అనేక వాస్తవాలు వెలుగుచూశాయి.



కల్తీకారం, రోజ్‌వాటర్

ప్రమాదకర రంగుల వినియోగం

బిర్యానీ ఆకర్షణీయంగా కన్పించేందుకు ప్రమాదకరమైన రంగులు కలుపుతున్నట్లు అధికారులు గుర్తించారు. అదేవిధంగా పలు మిఠాయి దుకాణాల్లో వివిధ రకాల ప్రమాదకరమైన రంగులను వినియోగించి స్వీట్లు తయారుచేస్తున్నారు. అధికారులు తనిఖీ చేసిన ప్రతిచోటా ఇదే పరిస్థితి కనిపించింది. దీంతో అధికారులు తాము తనిఖీలు చేసిన ప్రతిచోట నమూనాలు సేకరించి పరీక్షలకు పంపారు. ఇవన్నీ కూడా పట్టణంలో ప్రముఖమైన స్వీట్ల దుకాణాలు, రెస్టారెంట్లే కావటం ఆందోళన కలిగించే అంశం.

ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకే...



ఇటీవల కాలంలో కల్తీల గురించి 'ఈనాడు'లో వచ్చిన కథనాలు భయాందోళనకు గురిచేశాయి. ఈ కల్తీలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఫోరం ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాలను చేపట్టాం. అదేవిధంగా లోక్ అదాలత్‌లో కూడా అర్జీ ఇచ్చాం. కోర్టు ఆదేశాలతో అధికారులు తనిఖీలు చేయటంతో ఆహార పదార్థాల్లో ప్రమాదకరమైన వాటిని కలుపుతున్న విషయం వెలుగుచూసింది. అధికారులు తరచుగా తనిఖీలు చేసి ఇటువంటి కల్తీలను అరికట్టాలి. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి.

- సీహెచ్ మస్తానరావు, సీనియర్ న్యాయవాది

ఏం తినాలన్నా భయమేస్తోంది




చీరాలలో అధికారుల తనిఖీలలో ఆహార పదార్థాల్లో కల్తీల విషయం తెలిసి తీవ్ర ఆందోళన చెందాం. కల్తీల విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలి. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. పరిశుభ్రమైన, నాణ్యమైన ఆహారం ప్రజలకు అందించే విధంగా చూసి ప్రజారోగ్యానికి భరోసా కల్పించాలి.

- గుంటి ఆదినారాయణ, చీరాల

పక్కా తనిఖీలతోనే ప్రయోజనాలు

సర్వే సెటిల్‌మెంట్ ఆర్‌డీడీ ఝాన్సీరాణి

ఒంగోలు క్రీడావిభాగం, న్యూస్‌టుడే: ఫీల్డ్ మెజర్‌మెంట్ బుక్(ఎఫ్‌ఎంబీ) డిజిటలైజేషన్ నాణ్యతా తనిఖీని ఎలాంటి పొరబాట్లు లేకుండా పక్కాగా నిర్వహించాలని సర్వే సెటిల్‌మెంట్ శాఖ ప్రాంతీయ ఉప సంచాలకులు కె.ఝాన్సీరాణి అధికారులను ఆదేశించారు. ప్రకాశం భవన్‌లోని కలెక్టర్ సమావేశ మందిరంలో మంగళవారం అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలో సుమారు వందేళ్లకుపైబడిన నాలుగు లక్షల భూ రికార్డుల్లో ఇప్పటి వరకూ 3.06లక్షల రికార్డుల డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం అభినందనీయమన్నారు. మిగిలిన రికార్డులనూ త్వరితంగా చేయాలని సూచించారు. ఈ నెల 26వతేదీలోపు ప్రక్రియను పూర్తి చేయాలని, అమరావతి ఎక్స్‌ప్రెస్ హైవే సర్వే, తనిఖీలకు సంబంధించి పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని కోరారు. ఇప్పటికే జిల్లాలో పలు సర్వే అభ్యర్థనలు అపరిష్కృతంగా ఉన్నాయని, ఎంత పని ఒత్తిడి ఉన్నా, ప్రజల నుంచి వచ్చిన వినతులను నిర్లక్ష్యం చేయరాదన్నారు. సర్వే శాఖ సహాయ సంచాలకులు బి.సురేంద్ర మాట్లాడుతూ జిల్లాలో ఎఫ్‌ఎంబీ డిజిటలైజేషన్ నాణ్యతా తనిఖీ వేగంగా జరుగుతోందన్నారు. 90శాతానికి పైగా దస్త్రాల డిజిటలైజేషన్ జరిగిన 343 గ్రామాల్లో నాణ్యతా తనిఖీ జరుగుతోందని వివరించారు. 206 గ్రామాలకు సంబంధించిన తనిఖీ ప్రక్రియ పూర్తయిందనీ, మిగిలిన వాటినీ త్వరితంగా పూర్తి చేస్తామన్నారు. సమావేశంలో జిల్లాలోని సర్వేయర్లు, ఇన్‌స్పెక్టర్లు, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డీడీ ఝాన్సీరాణి, చిత్రంలో ఏడీ సురేంద్ర

మద్యం దుకాణం ఏర్పాటుపై కన్నెర్ర

ఒంగోలు సమతానగర్, న్యూస్‌టుడే: ఒంగోలు కర్నూలు రోడ్డులోని ఆంధ్రకేసరినగర్‌లో రాత్రికి రాత్రే ఎవరికీ తెలియకుండా ఇళ్ల మధ్య మద్యం దుకాణం ఏర్పాటు చేయడంపై మహిళలు మండిపడ్డారు. గతంలో ఇక్కడే దుకాణం ఏర్పాటు చేసేందుకు యత్నించగా... అప్పట్లో మహిళలు అడ్డుకున్నారు. మళ్లీ మంగళవారం ఉదయం దుకాణం ఏర్పాటు విషయం తెలుసుకున్న స్థానికులు-అక్కడికి చేరుకుని నిర్వాహకులను నిలదీశారు. ఇక్కడ నివాసాల మధ్య దుకాణం పెట్టమంటూనే మాట తప్పారని, ఇలా ఎందుకు చేయాల్సి వచ్చిందని నిలదీశారు. మద్యం దుకాణం ఏర్పాటుకు మా కాలనీనే అవసరమైందా అంటూ ఒక్కసారిగా విరుచుకుపడ్డారు. సమ్మెట, కర్రలతో దుకాణంపై దాడి చేసి మద్యం సీసాలను ధ్వంసం చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో సమాచారం అందుకున్న స్థానిక తాలుకా ఎస్.ఐ. సురేష్ అక్కడకు చేరుకుని మహిళలను వారించారు. దాంతో ఆగ్రహించిన మహిళలు.. తప్పు దుకాణం యజమాని చేస్తే, మీరు ఒత్తాసు పలకడమేమిటంటూ ప్రశ్నించారు. రోడ్డుపై బైఠాయించారు. మద్యం దుకాణం బోర్డును తగలబెట్టి, మాల కాలనీలో మద్యం దుకానం వద్దంటూ నినాదాలు చేశారు. ఇంతలో అక్కడకు చేరుకున్న సీఐ గంగా వెంకటేశ్వర్లు మహిళలతో, స్థానిక నాయకుడు రాములు తదితరులతో మాట్లాడి సమస్యను సామరస్యకంగా పరిష్కరించుకోవాలని సూచించారు. అభ్యంతరాలను జిల్లా అధికారుల దృష్టికి వినతిపత్రం ద్వారా తీసుకువెళ్లాలని, ఆందోళనకు దిగడం తగదంటూ సర్దిచెప్పారు. ఈ రోజు వరకూ దుకాణం మూసివేయాలని యజమానికి సూచించారు. దాంతో సమస్య తాత్కాలికంగా సద్దుమణిగింది.



సమ్మెటతో దుకాణంపై దాడి చేస్తున్న మహిళ



రాస్తారోకో చేస్తున్న మహిళలు

మూడు ఇళ్లలో వరుస చోరీలు


స్థానికుల నుంచి వివరాలు తెలుసుకుంటున్న ఎస్సై రామా నాయక్

సినీనటి మాధవీలత ఇంట్లోనూ...

చిన్నకంభం(కంభం), న్యూస్‌టుడే: మండలంలోని చిన్నకంభం పంచాయతీ పరిధిలోని పోరుమామిళ్ల పల్లి గ్రామంలో తాళాలు వేసి ఉంచిన మూడు ఇళ్లలో సోమవారం రాత్రి వరుసగా మూడు దొంగతనాలు జరిగాయి. గ్రామానికి చెందిన సినీనటి మాధవీలత తల్లిదండ్రులు పసుపులేటి చిన్న లక్ష్మయ్య, నాగేశ్వరి నెల రోజులుగా హైదరాబాద్‌లోని కూతురి వద్ద ఉంటున్నారు. వారి ఇంటి పక్కన ఉన్న జక్కి రాములమ్మ హౌస్ పేటలో ఉన్న కోడలి వద్దకు వెళ్లింది. పక్కనే నివాసం ఉంటున్న మరో వ్యక్తి రామాంజనేయులు నంద్యాలలో ఉంటున్న తన భార్యాపిల్లల వద్దకు శుక్రవారం వెళ్లాడు. దీంతో వరుసగా మూడు గృహాలకు తాళాలు వేసి ఉండటాన్ని గుర్తించిన దొంగలు సోమవారం రాత్రి తాళాలు పగలగొట్టి ఇళ్లలో ఉన్న సొత్తును, విలువైన ఆభరణాలను ఎత్తుకెళ్లారు. సమాచారం అందుకున్న కంభం ఎస్సై రామా నాయక్ గ్రామానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. వెంటనే ఒంగోలు నుంచి వచ్చిన క్లూస్‌టీం మూడు గృహాల్లో వేలిముద్రలు సేకరించారు. దొంగతనం జరిగిన విషయాన్ని బాధితులకు సమాచారం అందించగా రామాంజనేయులు గ్రామానికి చేరుకున్నారు. జక్కి రాములమ్మ, పసుపులేటి చిన్న లక్ష్మయ్యలు బుధవారం ఉదయానికి చేరుకుంటారని ఎస్సై రామా నాయక్ చెప్పారు. రామాంజనేయులు ఇంట్లో నుంచి అయిదు తులాల లాంగ్ చైన్, అయిదు తులాల విలువైన నాలుగు గాజులు, అరతులం ఉంగరం, అరతులం కమ్మలు, రూ. 40 వేల నగదు, కొన్ని వెండి వస్తువులు అపహరణకు గురైనట్లు తెలిపారు. మిగిలిన రెండు గృహాల్లో ఏ స్థాయిలో దొంగతనం జరిగిందో తెలియలేదు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామా నాయక్ తెలిపారు. ప్రజలు దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడికైనా దూర ప్రాంతాలకు వెళ్లే సమయంలో సమాచారం తెలియజేస్తే ఆ గృహాలపై ప్రత్యేక నిఘా ఉంచనున్నట్లు ఎస్సై రామా నాయక్ తెలిపారు.


వేలిముద్రలు సేకరిస్తున్న క్లూస్‌టీం ఎస్సై బ్రహ్మయ్య

మహిళను దగా చేసిన కేసులో నిందితుడి అరెస్టు

అద్దంకి, న్యూస్‌టుడే: మండలంలోని మణికేశ్వరం గ్రామానికి చెందిన మహిళను రేప్ చేయడం, వివాహం చేసుకుంటానని మోసగించిన ఘటనకు సంబంధించిన నిందితుడు షేక్ కరీముల్లాను మంగళవారం అరెస్టు చేసినట్లు సీఐ ఎం. హైమారావు తెలిపారు. మణికేశ్వరానికి చెందిన ఓ యువతి, అదే గ్రామానికి చెందిన కరీముల్లా గత 2010 నుంచి 2013 వరకు ప్రేమించుకున్నారు. యువతికి చెన్నైలో ఉద్యోగం రావడంతో ఆమె అక్కడికి వెళ్లింది. అప్పటి నుంచి ఇరువురి మధ్య సరైన సంబంధాలు లేవు. నిందితుడు కరీముల్లాకు ఈ నెల 17వతేదీన మరో మహిళతో వివాహం నిశ్చయమైంది. అయితే తొలుత ప్రేమించి, సహజీవనం చేసి మోసగించాడంటూ తొలి నాటి ప్రేయసి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఈనెల 16న ఫిర్యాదు చేసింది. ఆ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడు కరీముల్లాను మంగళవారం ఉదయం అద్దంకి మసీదు వద్ద అరెస్టు చేసి కోర్టుకు హాజరుపర్చినట్లు సీఐ తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై సుబ్బరాజు ఉన్నారు.


నిందితుడ్ని అరెస్టు చూపుతున్న సీఐ, ఎస్సైలు

16 మంది ఎర్రచందనం స్మగ్లర్ల అరెస్టు


స్మగ్లర్లతో పోలీసు సిబ్బంది


వివరాలను వెల్లడిస్తున్న డీఎస్పీ శ్రీనివాసులు

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: పోరుమామిళ్ల అటవీ ప్రాంత పరిధిలోని మూడు చోట్ల నిర్వహించిన దాడుల్లో 16 ఎర్రచందనం దుంగలు, 16 మంది రెండు వాహనాలను స్వాధీనం చేసుకున్నామని మైదుకూరు డీఎస్పీ శ్రీనివాసులు తెలిపారు. పోరుమామిళ్ల సర్కిల్ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరెస్టు అయిన వారిలో మోస్టువాంటెడ్ స్మగ్లర్లు బెంగళూరుకు చెందిన శశికుమార్, నెల్లూరు జిల్లా ఇంజమూరు గుద్దేటి రాంనాథ్‌రెడ్డికి అనుచరులైన చలమచర్ల శ్రీనివాసులు, నల్లు కిష్టయ్య, షేక్ చింపర్తి పక్కవల్లి ఉన్నారన్నారు. వీరు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఎర్రచందనం దుంగలను నరికి బెంగళూరు ప్రాంతాలకు అక్రమంగా తరలిస్తున్నట్లు విచారణలో వెల్లడైందని చెప్పారు. పోరుమామిళ్ల మండలం పరిధిలోని వెంకటాపురం సమీపంలో చేపట్టిన వాహనాల తనిఖీలో ఆటోలో అక్రమంగా తరలిస్తున్న ఆరు ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. రామేశ్వరం గ్రామానికి చెందిన చలమల చెర్ల శ్రీనివాసులు, సవరం కిట్టయ్య, షేక్ నాయబ్ రసూల్ ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం సంజీవరాయునిపేట, బసన్నపల్లెకు చెందిన రత్తయ్య, రామాపురం ఆవుల పోలిరెడ్డి, కర్నూలు జిల్లా ఆళ్లగడ్డ మండలం అహోబిలానికి చెందిన సవరం వీరయ్యలను ఈ కేసులో అరెస్టు చేశామన్నారు. కలసపాడు మండలంలోని నీలాపురం అటవీ ప్రాంతంలో అక్రమంగా తరలించేందుకు సిద్ధపరచిన 5 ఎర్రచందనం దుంగలను కూడా స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ కేసులో కర్నూలు జిల్లా పాణ్యంకు చెందిన నల్లు కిట్టయ్య, ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం దిగువమెట్ట మొగావత్ రామకృష్ణనాయక్, కర్నూలు జిల్లా రుద్రవరంపుల్లెడ మల్లేశ్వరుడు, రామాపురం రసూల్‌బాషా, రామేశ్వరానికి చెందిన సవరం రమణయ్యలను అరెస్టు చేశామని చెప్పారు. వీరి నుంచి ఒక ద్విచక్ర వాహనం, 141 కిలోల బరువున్న 5 ఎర్రచందనం దుంగలు, మూడు చరవాణులు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కాశినాయన మండలం ఇగుళ్లపాడు అటవీప్రాంత పరిధిలోని తోకరస్తా ప్రాంతంలో రవాణాకు సిద్ధపరచిన 5 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఈ దాడిలో చాపాడు మండలం ఖాదరపల్లె చింపతి పక్కవల్లి, మహబూబ్‌బాషా, యాపరపల్లె ఆలీ, కడప పట్టణంలోని భాగ్యనగర్ కాలనీకి చెందిన సురభి మహేష్, రామేశ్వరం గ్రామానికి చెందిన సవరం శ్రీనివాసులను అరెస్టు చేశామని తెలిపారు. ఈ దాడిలో పాల్గొన్న సీఐ పద్మనాభన్, పోరుమామిళ్ల, కలసపాడు, బి.కోడూరు మండలాల ఎస్సైలు పెద్దఓబన్న, వెంకటరమణ, మద్దిలేటి, ఏఎస్సై పుల్లన్న, సర్కిల్ పోలీసులు పాల్గొన్నారు. 16 మంది స్మగ్లర్లను అరెస్టు చేయటంలో కృషి చేసిన ఎస్సైలు, పోలీసులను డీఎస్పీ అభినందించారు.

యువకుడి దుర్మరణం

ఆలస్యంగా వెలుగు చూసిన రోడ్డు ప్రమాదం


ఈశ్వర్‌రెడ్డి మృతదేహం


రోదిస్తున్న భార్య భాగ్యలక్ష్మి

కొండపి, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదం ఆ కుటుంబంలో విషాదం నింపింది. పెళ్లై నిండా సంవత్సరం కూడా పూర్తికాకుండానే ఆ యువతి జీవితం అంధకారంలోకి వెళ్లిపోయింది. ఇప్పుడే వస్తానని చెప్పి వెళ్లిన భర్త శవమై కనిపించేసరికి ఆమె గుండెలవిసేలా రోదించింది. హృదయవిదారకమైన ఈ సంఘటన కొండపి-జాళ్లపాలెం రోడ్డులో మంగళవారం వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పెదకండ్లగుంట పంచాయతీ జాళ్లపాలెం గ్రామానికి చెందిన ఇరిగెల ఈశ్వర్‌రెడ్డి(21) జాళ్లపాలెం వెళ్లే మార్గంలో ప్రమాదవశాత్తు వాహనం అదుపుతప్పి రోడ్డు అంచున ఉన్న కాలువలోకి పడి మృతిచెందారు. ముళ్లపొదల్లో వాహనం పడి ఉన్నప్పటికీ దాని కింద ఉన్న ఈశ్వర్‌రెడ్డి మృతదేహాన్ని అటుగా వచ్చేవారు సైతం గుర్తించలేకపోయారు. దీంతో సోమవారం రాత్రి జరిగిన ఈ ప్రమాదం మంగళవారం మధ్యాహ్నం వెలుగులోకి వచ్చింది. భర్త కనిపించక ఆందోళన చెందుతున్న ఆయన భార్య భాగ్యలక్ష్మి సంఘటనాస్థలానికి చేరుకొని కన్నీరుమున్నీరుగా విలపించారు. ఎస్.ఐ ఎ.చంద్రశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

విషజ్వరంతో ఒకరి మృతి

లక్కవరం(తాళ్లూరు), న్యూస్‌టుడే: మండలంలోని లక్కవరం గ్రామానికి చెందిన ఓ యువకుడు సోమవారం రాత్రి విష జ్వరంతో మృతిచెందారు. కాలనీకి చెందిన కిరణ్‌కు నాలుగు రోజుల కిందట జ్వరం వచ్చింది. చీమకుర్తి ప్రైవేటు ఆస్పత్రిలో వైద్యం చేయించినా ఆరోగ్యం మెరుగుపడలేదు. సోమవారం ఒంగోలులోని సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు. వైద్యాధికారులు దళిత వాడలో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

పిడుగుపాటుకు కూలిన గోడ


దెబ్బతిన్న ఇంటి ఉపరితల భాగం

బొమ్మనంపాడు(అద్దంకి), న్యూస్‌టుడే: అద్దంకి పట్టణం, మండలంలో మంగళవారం భారీ వర్షం కురిసింది. బొమ్మనంపాడులో పిడుగు పడింది. కొందరి ఇళ్లలో ఎలక్ట్రానిక్ వస్తువులు కాలిపోయాయి. బొద్దులూరాయికి దక్షిణంగా నిర్మించుకున్న చెన్నుపాటి రామారావు ఇంటి ఆగ్నేయ దిక్కులో పిడుగు పడడంతో కట్టడం గోడ ఒకవైపు దెబ్బతిని కిందకు పడిపోయింది. అద్దాలు ముక్కలై, ఆ వేడికి అల్యూమినియం కవచం కరిగిపోయింది. ఇంటిపై నుంచి ఎదురుగా ఉన్న సిమెంటు రేకుల షెడ్‌పై ఇటుక ముక్కలు పడటంతో అవి పగిలి పోయాయి. మొత్తం మీద సుమారు రూ.1.5లక్షల వరకు నష్టం వాటిల్లిందని యజమాని చెన్నుపాటి రామారావు తెలిపారు. విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. అర్ధరాత్రి 1.20గంటల సమయంలో పెద్ద శబ్దంతో పిడుగు ఎక్కడో పడిందనుకున్నా. బయటకు వచ్చి చూడగా విషయం తెలిసిందని బాధితుడు తెలిపారు. దెబ్బతిన్న భాగం మొత్తం తొలగించి మరమ్మతులు చేయించాలన్నారు.

విద్యుదాఘాతానికి సహాయకుడి బలి


వెంకటేశ్వర్లు మృతదేహం


రోదిస్తున్న భార్య జ్యోతి

వినుకొండ పట్టణం, న్యూస్‌టుడే: విద్యుత్తు స్తంభంపై నుంచి పడి ప్రైవేటు హెల్పరు మృతి చెందిన సంఘటన పట్టణంలో మంగళవారం చోటుచేసుకుంది. ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం రాజుపాలేనికి చెందిన నుసుమ వెంకటేశ్వర్లు(28) తన భార్య జ్యోతి, కుమారుడు విష్ణుతో కలిసి పట్టణంలో నివాసం ఉంటున్నాడు. తొమ్మిదేళ్లుగా ఉపకేంద్రంలో లైన్‌మెన్ వద్ద ప్రైవేటు హెల్పరుగా విధులు నిర్వర్తిస్తున్నాడు. మంగళవారం వెన్నపూసకాలనీలోని ఒక ఉన్నత పాఠశాల వసతి గృహం వద్ద మరమ్మతులు చేసేందుకు లైన్‌మెన్ రవికుమార్, మరో సహాయ లైన్‌మెన్ సలీంతో కలిసి స్తంభం వద్దకు వచ్చాడు. మిగతా వారు కింద ఉండగా స్తంభం ఎక్కిన అతడికి విద్యుత్తు ప్రసారం అవుతోన్న తీగలు తగలడంతో విద్యుదాఘాతానికి గురై ఒక్కసారిగా కిందపడ్డాడు. దాంతో తీవ్రంగా గాయపడిన వెంకటేశ్వర్లును ప్రైవేటు ఆసుపత్రికి తీసుకువెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. అనంతరం మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రి శవాగారానికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. ఎమ్మెల్యే జీవీఎస్ ఆంజనేయులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. పది నెలల కుమారుడిని పట్టుకుని భర్త మృతదేహం వద్ద భార్య రోదిస్తున్న తీరు చూపరులను కంటతడి పెట్టించింది. నాలుగో పీడరుకు ఎల్‌సీ తీసుకుని రెండో పీడరు ఎక్కటంతో ప్రమాదం సంభవించిందని, తాము కింద నుంచి హెచ్చరిస్తున్నంతలోనే ప్రమాదం సంభవించిందని సిబ్బంది తెలిపారు. మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు.

గిద్దలూరు

వ్యక్తిపై దాడి

బేస్తవారపేట, న్యూస్‌టుడే: డబ్బులు ఇవ్వలేదని మద్యం మత్తులో ఓ వ్యక్తిపైన, అడ్డువచ్చిన మరొకరిపై దాడి చేసి లక్ష రూపాయలు నగదు లాక్కున్న ఘటన గొట్ట మిండ్ల సమీపంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. బాధితుల వివరాల ప్రకారం.. కంభం మండలం పోరుమామిళ్లపల్లికి చెందిన వనిజా వెంకటరంగయ్యపై మద్యం మత్తులో కంభం తిప్పవీధికి చెందిన చాబోలు పిచ్చయ్య డబ్బులు అడిగితే ఇవ్వలేదని ఇనుపరాడ్‌తో దాడి చేశాడు. కొట్టవద్దని అడ్డువచ్చిన వెంకటయ్యకు గాయాలయ్యాయి. తన వద్ద ఉన్న లక్ష రూపాయల నగదు, చరవాణి, ద్విచక్ర వాహనం లాక్కున్నాడని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

రాయితీ కోసం దరఖాస్తు

రాజుపాలెం(కొమరోలు గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రభుత్వం విడుదల చేసిన పెట్టుబడి రాయితీ అందని రైతులు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయాధికారిణి జక్కం మెర్సీ సూచించారు. మంగళవారం రౌతుపల్లె, ద్వారకచెర్ల గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వర్షాధార పంటలకు సమయం మించిపోవడంతో కొర్ర, సజ్జ, కంది పంటల సాగు చేపట్టవచ్చునని తెలిపారు.


మాట్లాడుతున్న వ్యవసాయాధికారిణి కృష్ణవేణి

నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడి

ఖాజీపురం, పాతమల్లాపురం(బేస్తవారపేట), న్యూస్‌టుడే: నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడి సాధించవచ్చని వ్యవసాయాధికారిణి కృష్ణవేణి పేర్కొన్నారు. మండలంలోని ఖాజీపురం, పాతమల్లాపురం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మిరప పంటలో ముడత తెగుళ్ల నివారణకు పసుపు రంగు అట్ట ముక్కలు అమర్చుకోవాలని సూచించారు. పూత, పిందె రాలకుండా బోరాన్ ఎకరాకు కిలో చొప్పున పిచికారీ చేయాలన్నారు. కార్యక్రమంలో ఒంగోలు రైతు శిక్షణ కేంద్రం వ్యవసాయాధికారి డి.భాస్కర్, ఆత్మ బీటీఎం సురేఖ, వ్యవసాయ విస్తరణాధికారులు సరస్వతి, ఆదిగణేష్, ఎంపీటీసీలు, రైతులు పాల్గొన్నారు.

బీఎస్పీ కార్యదర్శిగా భాస్కరరావు

బేస్తవారపేట, న్యూస్‌టుడే: బీఎస్పీ నియోజకవర్గ కార్యదర్శిగా బేస్తవారపేటకు చెందిన ఇమ్మడి భాస్కరరావును నియమించారు. ఒంగోలులో సోమవారం జరిగిన పార్టీ కార్యవర్గ సమావేశంలో ప్రకటించినట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు భూదాల ఆనంద్, కన్వీనర్ పానుగంటి సతీష్, నియోజకవర్గ అధ్యక్షుడు వి.రాజు తదితరులు పాల్గొన్నారు.

24న ప్రైవేటు విద్యాసంస్థల బంద్

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: ఇటీవల కర్నూలు జిల్లాలో ప్రైవేటు విద్యాసంస్థల అధ్యక్షుడిపై ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ విద్యా సంఘాలు చేసిన దాడిని నిరసిస్తూ ఈ నెల 24వ తేదీన బంద్‌కు పిలుపునిచ్చినట్లు జిల్లా ప్రైవేటు పాఠశాలల సంఘం అధ్యక్షుడు పేర్ల పరమేశ్వరరెడ్డి అన్నారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలపై దాడిని ఖండిస్తూ కలెక్టరేటును ముట్టడిస్తామని చెప్పారు.

మద్యం తాగి వాహనాలు నడపరాదు

అర్ధవీడు, న్యూస్‌టుడే: మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై కోటయ్య హెచ్చరించారు. మంగళవారం అర్ధవీడు పోలీసు స్టేషన్ ఆవరణలో మండల పరిధిలోని ఆటోల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని, మద్యం తాగినా, వాహనాల్లో మద్యం తరలించినా డ్రంక్ అండ్ డ్రైవ్‌లో భాగంగా కేసులు నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఉన్నారు.


అవగాహన కల్పిస్తున్న ఎస్సై కోటయ్య

కరుణించని వరుణుడు..

ఎండుతున్న పంటలు

బేస్తవారపేట, న్యూస్‌టుడే: వరుణుడు కరుణించక.. కాలం కలిసిరాక.. రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా నియోజకవర్గంలో సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయి. బేస్తవారపేట, కంభం, గిద్దలూరు, రాచర్ల, కొమరోలు, అర్ధవీడు మండలాల్లో సరైన వర్షాలు లేక జూన్, జులై నెలల్లో సాగు చేసిన సజ్జ, పెసర, మినుము, నువ్వు, కొర్ర తదితర పంటలు ఎండిపోయాయి. అధికంగా సాగు చేసిన కంది, పత్తి పంటలు ఎండుదశకు చేరాయి. ఇప్పటి వరకు దుక్కులు, విత్తనాలు, ఎరువులు, కలుపులు, కూలీలు తదితర వాటికి అన్నదాతలు ఎకరాకు రూ. 8 వేలకు పైగా పెట్టుబడి పెట్టారు. బేస్తవారపేట మండలంలో ఖరీఫ్‌లో 8,857 హెక్టార్లలో పంటలు వేయాల్సి ఉండగా 3,189 హెక్టార్లలోనే సాగు చేశారు.

రూ. 40 కోట్ల నష్టం..

గిద్దలూరు సబ్‌డివిజన్ పరిధిలోని బేస్తవారపేట, గిద్దలూరు, రాచర్ల, కొమరోలు మండలాల్లో సాధారణ సాగు 31,013 హెక్టార్లు కాగా ఈ ఏడాది ఖరీఫ్‌లో కేవలం 21,081 హెక్టార్లలో పంటలు వేశారు. అత్యధికంగా 6,867 హెక్టార్లలో కంది సాగు చేశారు. సజ్జ 3,052, మినుము 1,138, పత్తి 2,693, నువ్వులు 1,684, పెసర 702, కూరగాయలు 1,855, పసుపు 535, కొర్ర 416, రాగి 443 హెక్టార్లలో సాగు చేశారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా నాలుగు మండలాల్లో రైతులు సుమారు రూ. 40 కోట్ల మేర పెట్టుబడులు కోల్పోయే పరిస్థితులు నెలకొన్నాయి.


దెబ్బతిన్న కొర్ర పైరు

తగ్గిన వర్షపాతం..

జూన్‌లో పంటలు సాగు చేసేందుకు వీలుగా సాధారణ వర్షం కురిసింది. నాలుగు మండలాల్లో సగటు 59.2 మిల్లీ మీటర్లు కురిసింది. జులైలో 102.5 మిల్లీ మీటర్లు కురవాల్సి ఉండగా 51.95, ఆగస్టులో 94.08కి 27.1 మిల్లీమీటర్లు మాత్రమే కురిసింది. బోర్లలోనూ నీరు అడుగంటింది. సుమారు ఎనిమిది వందల అడుగులు తవ్వినా నీరు పడని పరిస్థితులు నెలకొన్నాయి.

ఉన్నతాధికారులకు నివేదికలు పంపిస్తాం


వర్షాలు లేక పంటలు ఎండిపోతున్న విషయాన్ని ఉన్నతాధికారులకు నివేదిస్తాం. ఈ నెలలో వానలు కురవకపోతే పూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉంది. వ్యవసాయాధికారుల నుంచి తాజా రిపోర్టు తీసుకుని ఈ వారంలో మళ్లీ నివేదిస్తాం. ఒంగోలులో జరిగే సమావేశంలోనూ అధికారులకు పరిస్థితిని వివరిస్తాం.

\- నాగార్జునసాగర్, ఏడీఏ, గిద్దలూరు

ఆందోళనలో రైతులు ఎకరాకు రూ. 8 వేలకు పైగా నష్టం


ఎండిపోయిన జొన్న పంట

నాలుగు ఎకరాల్లో ఎండిపోయాయి..



మూడెకరాల్లో కంది, ఒక ఎకరంలో సజ్జ పంట సాగు చేశాను. ఇప్పటి వరకు రూ. 28 వేలు పెట్టుబడి పెట్టాను. వానలు లేక పైర్లు ఎండిపోతున్నాయి. గతేడాది రూ. 40 వేలు నష్టపోయాను. అందుకే ఈ సంవత్సరం సాగు విస్తీర్ణం తగ్గించాను

\- జడబోయిన కోటయ్య, రైతు, పాతమల్లాపురం

ప్రభుత్వ పాఠశాలల్లోనే చదవాలి

గుడిమెట్ట (రాచర్ల) న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలల్లోనే చదవాలని గుడిమెట్ట గ్రామానికి చెందిన విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు చెందిన వాహనాలను అడ్డుకున్నారు. గ్రామంలో ఒకటి నుంచి ఏడో తరగతి చదువుతున్న విద్యార్థులు గిద్దలూరుతో పాటు ఇతర పాఠశాలలకు వెళ్లడంతో గ్రామంలోని పాఠశాలల ఉపాధ్యాయులను బదిలీ చేస్తున్నారు. గ్రామ సర్పంచి చంద్రశేఖరరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పెద్దల మద్దతుతో వాహనాలను అడ్డుకుని ప్రభుత్వ పాఠశాలల్లోనే అందరూ చదువుకోవాలని కోరారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

కంచిపల్లె (గిద్దలూరు పట్టణం), న్యూస్‌టుడే: రైతులకు ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని గిద్దలూరు మండల వ్యవసాయ శాఖాధికారి ఎస్.రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం గిద్దలూరు మండలం కంచిపల్లె, అంబవరం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. పంటలు సాగు చేసిన రైతు పంటలను ఈ-క్రాప్ నమోదు చేసుకోవాలని తెలియజేశారు. అనంతరం రైతులు సాగు చేసిన పత్తి, ఆముదం పంటను పరిశీలించి తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు.

నిరుపయోగంగా కంప్యూటర్లు

విద్యార్థుల అవస్థలు

అర్ధవీడు, న్యూస్‌టుడే: మొహిద్దీన్‌పురంలోని పాత ప్రాథమికోన్నత పాఠశాలను నూతన భవనంలోకి మార్చారు. పాత భవనంలో ఉన్న కంప్యూటర్లు, వాటికి ఉపయోగించే కుర్చీలను మాత్రం అక్కడే వదిలేయడంతో నిరుపయోగంగా ఉండిపోయాయి. పాఠశాల యాజమాన్యం పాత తరగతి గదుల్లో ఉన్న సామగ్రిని నూతన భవనంలోకి తీసుకెళ్లి చిన్నారులకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.


తరగతి గదుల్లో వదిలేసిన కంప్యూటర్లు, చిత్రపటాలు

నాణ్యత లేకుంటే బిల్లులు ఇవ్వం

కంభం, న్యూస్‌టుడే: స్థానిక అర్బన్ కాలనీలో వేసిన సిమెంటు రహదారుల నాణ్యత లోపభూయిష్ఠంగా ఉందని, వాటిపై క్వాలిటీ కంట్రోల్‌తో తనిఖీ చేయిస్తామని జడ్పీటీసీ సభ్యుడు సయ్యద్ జాకీర్ హుస్సేన్ అన్నారు. స్థానిక మండల పరిషత్తు సమావేశపు మందిరంలో మంగళవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. మురుగు కాలువలు లేకుండా సీసీ రోడ్లు నిర్మిస్తే ఇబ్బంది ఎదురవుతుందన్నారు. స్పందించిన సర్పంచి స్టార్ భాష పనులు తానే చేస్తున్నాని, నాణ్యతలో లోపాలుంటే బిల్లులు వదులుకుంటానని చెప్పారు. ప్రైవేటు పాఠశాలల బస్సుల్లో స్థాయికి మించి విద్యార్థులను ఎక్కించి ఇబ్బందికరంగా ప్రయాణం చేయిస్తున్నారని, ఆయా పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని జంగంగుంట్ల ఎంపీటీసీ సభ్యురాలు కొప్పుల విజయలక్ష్మి ఎంఈవో మాధవ కృష్ణారావును కోరారు.


ఎంపీడీవో నేతాజీని సత్కరిస్తున్న మండల ప్రజా ప్రతినిధులు

వేటపాలెం ఎంపీడీవోకు సత్కారం

కంభం మండల ఈవోపీఆర్డీగా పనిచేసి వేటపాలెం ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన నేతాజీని సత్కరించారు. ముండ్లమూరు సూపరింటెండెంట్‌గా బాధ్యతలు చేపట్టిన కంభం మండల సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖరరావు, ఉత్తమ కంప్యూటర్ ఆపరేటర్‌గా అవార్డు అందుకున్న కృష్ణమోహన్‌ను ఈ సందర్భంగా ప్రత్యేకంగా సత్కరించారు.

అవసరార్థులకు చేయూత

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: గిద్దలూరు- రాచర్ల రహదారిలోని స్ఫూర్తి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మానసిక వికలాంగుల పాఠశాలకు గడ్డం వెంకటరామిరెడ్డి, రమాదేవిల జ్ఞాపకార్థం వారి కుమారులు జి.కె.మోహన్‌రెడ్డి, జి.సుదర్శన్‌రెడ్డి మంగళవారం ఉదయం పండ్లు, నిత్యావసర వస్తువులు అందజేశారు. విద్యార్థులకు సహాయం చేసిన వారిని పాఠశాల నిర్వాహకులు జి.గోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

గిద్దలూరు

తెరపై ఈనాడు

గిద్దలూరు పట్టణం: వెంకటేశ్వర– లై, నటరాజ్– జయ జానకి నాయక, కృష్ణ– నేనే రాజు నేనే మంత్రి, శ్రీనివాస– ఫిదా **బేస్తవారపేట:** కళ్యాణి - జయ జానకి నాయక, ఊర్వశి - నేనే రాజు నేనే మంత్రి **కంభం:** వెంకటేశ్వర: నేనే రాజు నేనే మంత్రి, స్టార్: లై, విక్టరీ: జయ జానకి నాయక

స్నేహభావంతోనే పండుగ



మాట్లాడుతున్న మార్కాపురం డీఎస్పీ రామాంజనేయులు

కంభం, న్యూస్‌టుడే: వినాయక చవితి పండుగను హిందూ, ముస్లిం సోదరులం స్నేహ భావంతో కలిసి జరుపు కుంటామని వివిధ సామాజిక వర్గాల పెద్దలు తెలిపారు. జామియా మసీదు వద్ద ఏటా జరిగే చిన్నపాటి వివాదాలు ఈ సంవత్సరం జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. కంభం చెరువులో నీరు లేకపోవడంతో విగ్రహాల నిమజ్జనా నికి రామన్న కతువల వద్ద ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మార్కాపురం డీఎస్పీ రామాంజనేయులు మాట్లాడుతూ బందోబస్తు విషయంలో రాజీపడేది లేద న్నారు. కంభం చెరువుపై కూడా బందోబస్తును ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం ఆర్య వైశ్యులు, ముస్లిం సోదరులు డీఎస్పీ రామాంజనేయులు, ఎస్సై రామానాయక్‌ని సత్కరిం చారు. కార్యక్రమంలో ఉపతహసీల్దారు జితేంద్ర, అగ్నిమాపక అధికారి చెన్నయ్య, ప్రజా ప్రతినిధులు, ఉత్సవ కమిటీ నాయ కులు, వివిధ సామాజిక వర్గాల పెద్దలు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలనే వాడాలి

చిన్నకంభం(కంభం), న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్ష ణకు ప్రజలు మట్టితో చేసిన విగ్రహాలను మాత్రమే వాడా లని ఏపీ కాలుష్య నియంత్రణ మండలి కళాజాత బృందం తెలిపింది. మంగళవారం చిన్నకంభం గ్రామంలోని పాఠశా లలో మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలనే వాడా లని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాజాత సభ్యులు ఎం.రామాంజనేయులు, వై.బ్రహ్మయ్య, ఎంకశి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.



శాంతి సంఘ సమావేశానికి హాజరైన పట్టణ ప్రముఖులు, యువత

పర్యావరణ రక్షణ

రాచర్ల, న్యూస్‌టుడే: పర్యావరణానికి మేలు చేసే మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసి పర్యావరణాన్ని కాపాడాలని ఏపీ కాలుష్య నియంత్రణ మండలి కళాజాత బృందం సభ్యులు తెలిపారు. వీరి ఆధ్వ ర్యంలో మంగళవారం రాచర్లలో ఆటలు, పాటలు, మిమిక్రీలతో పాఠశాలలో, గ్రామంలో ప్రదర్శన ఏర్పాటు చేశారు.

చెక్‌డ్యామ్‌లకు నీరు

జెల్లివారిపుల్లలచెరువు (రాచర్ల), న్యూస్‌టుడే: మండ లంలోని జెల్లివారిపుల్లలచెరువు గ్రామంలో లోతువాగులో ఉన్న చెక్‌డ్యామ్‌లకు నీరు చేరింది. గ్రామంలోని లోతువా గులో తంగెళ్ల పొలం సమీపంలో రూ.9.75 లక్షలతో ఒక చెక్‌డ్యామ్ నిర్మాణం పూర్తి చేశారు. చాకిరేవు వద్ద రూ. 9.75 లక్షలతో మరో చెక్‌డ్యామ్ నిర్మాణంలో ఉంది. సోమ వారం రాత్రి ఆకవీడు ప్రాంతంలో 24.8 మి.మీ. వర్షపాతం నమోదు కావడంతో చెక్‌డ్యామ్‌లకు నీరు చేరింది.

నేటి నుంచి ముఖాముఖిలు

రాచర్ల, న్యూస్‌టుడే: రాచర్ల మండలంలో 2017-18 ఆర్థిక సంవత్సరంలో ఇంటిగ్రేటెడ్ యాక్షన్ ప్లాన్ కింద సబ్సిడీ రుణాల కోసం లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు మండల పరిషత్తు కార్యాలయంలో బుధవారం నుంచి 28వ తేదీ వరకు ముఖాముఖి నిర్వహిస్తున్నట్లు ఎంపీ డీవో అరుణాదేవి తెలిపారు. 23న ఎస్సీ, మైనారిటీ కార్పొరేషన్ల వారికి, 24న బీసీ, కాపు కార్పొరేషన్లు, 28న ఎస్టీ కార్పొరేషన్ వారికి ముఖాముఖి నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.

గిద్దలూరు పట్టణం: నగర పంచాయతీ పరిధిలో మైనారిటీ, ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసు కున్న వారికి బుధవారం ముఖాముఖి నిర్వహిస్తున్నట్లు నగర పంచాయతీ కమిషనర్ పి.కృష్ణమూర్తి తెలిపారు. మైనారిటీలకు ఉదయం 11 గంటలకు, ఎస్సీలకు మధ్యాహ్నం 3 గంటలకు ముఖాముఖి నిర్వహిస్తామని చెప్పారు.

నీటి సమస్యను పరిష్కరించండి

గిద్దలూరు పట్టణం: నగర పంచాయతీ పోలీసు క్వార్టర్స్ ఎదు రుగా నివసిస్తున్న వారికి వారానికి ఒకసారి కూడా నీరు అందడం లేదని స్థానిక మహిళలు నగర పంచాయతీ కమిషనర్ పి.కృష్ణమూ ర్తికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ప్రైవేటు ట్యాంకర్ల ద్వారా కూడా నీరు అందక అవస్థలు పడుతున్నామని తెలియజే శారు. కనీసం మూడు రోజులకు ఒకసారైనా ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని కోరారు. వెంటనే నీటి సమస్యను పరిష్కరిం చేలా చర్యలు చేపడతానని కమిషనర్ మహిళలకు హామీ ఇచ్చారు.

నేటి నుంచి యోగాపై శిక్షణ

రాచర్ల, న్యూస్‌టుడే: రాచర్లలోని స్పందన ఉన్నత పాఠశాలలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో ఈ నెల 23 నుంచి 28వ తేదీ వరకు ఆనందమయ యోగాపై శిక్షణ ఇవ్వనున్నట్లు యోగా గురువు బి. ఎస్.నారాయణరెడ్డి మంగళవారం తెలిపారు. ప్రతి రోజూ సాయంత్రం 6 నుంచి 9 గంటల వరకు సుదర్శన క్రియ, సులభ యోగా క్రియలు, ప్రాణాయామం, ఇతర అంశాలపై శిక్షణ ఇవ్వను న్నట్లు చెప్పారు. మరిన్ని వివరాలకు చరవాణి సంఖ్య 9441932390కు సంప్రదించాలన్నారు.

ఆక్రమణదారులపై చర్యలు

రాచర్ల: గుడిమెట్ట శంకరుని చెరువు ఆక్రమణలు పరిశీలి స్తామని నీటిపారుదల డీఈఈ వెంకటేశ్వర్లు తెలిపారు. గత రెండు రోజులుగా చెరువులో యంత్రాలు పెట్టి పనులు నిర్వ హిస్తున్నారని తమకు ఫిర్యాదులు అందాయని ఆయన చెప్పారు. చెరువుకు హద్దులు నిర్ణయించామని, బుధవారం చెరువును పరిశీలిస్తామని ఆయన తెలిపారు.

బస్సులు లేక విద్యార్థుల ఇక్కట్లు

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: రాచర్ల మండలం జె.పి. చెరువు గ్రామానికి మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు గిద్దలూరు నుంచి వెళ్లేందుకు బస్సు సౌకర్యం లేకపోవ డంతో ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు మంగళవారం డీఎం విజ యకుమార్‌కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. మధ్యాహ్నం కళాశాల వదిలిన తరువాత బస్సు లేకపోవడంతో 3 గంటల వరకు వేచి ఉండాల్సి వస్తోందన్నారు. కళా శాల విడిచిపెట్టే సమయంలో తమ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించా లని విద్యార్థులు కోరారు.

పరిహారం చెల్లిస్తేనే పనులు ముందుకు

గౌతవరం (రాచర్ల), న్యూస్‌టుడే: మండలంలోని గౌతవరం గ్రామంలో పరి హారం చెల్లించకుండా పైపు లైను పనులు నిర్వహించ డాన్ని రైతులు మంగళ వారం అడ్డుకున్నారు. గ్రామానికి చెందిన 93 మంది రైతులకు చెందిన 12 ఎకరాల భూమిలో వెలు గొండ పశ్చిమ కాలువ పైపు లైను వెళుతుంది. సోమవారం ఒక ప్రాంతంలో గుత్తేదారులు పనులు ప్రారం భించగా రైతులు అడ్డుకున్న విషయం తెలి సిందే. మంగళవారం మరో ప్రాంతంలో పనులు ప్రారంభించడంతో తమకు ప్రభుత్వం నుంచి పూర్తి పరిహారం అందేంత వరకు పనులు చేపట్టరాదని వారు గుత్తేదారులకు తెలిపారు. దీంతో వారు పనులు నిలిపివేసి వెళ్లారు.



పనులను అడ్డుకుంటున్న రైతులు

కేసులు రాజీమార్గాన పరిష్కరించుకోవాలి

పీఆర్‌కాలనీ (గిద్దలూరు పట్టణం), న్యూస్‌టుడే: గ్రామాల్లో చిన్న చిన్న కేసులు రాజీమార్గాన పరిష్కరిం చుకోవాలని గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి వెంకటేశ్వర్లు నాయక్ అన్నారు. మంగళవారం ఉదయం గిద్దలూరు నగర పంచాయతీ పీఆర్‌కాలనీలోని కోర్టు భవనాల సముదాయంలో నిర్వ హించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన పాల్గొ న్నారు. చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్ర మంలో అదనపు కోర్టు న్యాయమూర్తి శంకరరావు, ఏపీపీ టి.రామ్మోహనరావు, లోక్ అదాలత్ సభ్యులు ఐజాక్, పి.జె.ప్రభుదాస్, న్యాయవాదులు పాల్గొన్నారు.

వ్యాధుల నివారణపై అవగాహన

రాచర్ల, న్యూస్‌టుడే: పత్తిలో గులాబీరంగు పురుగును నివారించేందుకు చర్యలు తీసుకోవాలని వ్యవసాయాధికారి మహబూబ్ బాషా తెలిపారు. మంగళవారం మండలంలోని రాచర్ల, జేపీచెరువు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్ర మాన్ని నిర్వహించారు. కాయ దశలో గులాబీరంగు పురుగు సోకకుండా నివారణ చర్యలు పాటించాలని తెలిపారు. కార్య క్రమంలో ఏఈవో రంగకృష్ణ, ఎంపీఈవోలు మధుశంకర్, రైతులు పాల్గొన్నారు.

ఎల్‌కోట(కంభం), న్యూస్‌టుడే: అన్నదాతలు సాగు చేసిన పత్తి పంటలో తెల్లదోమ, పచ్చదోమ తెగులు నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయాధికారి మీరయ్య తెలిపారు. మంగళవారం మండలంలోని ఎల్‌కోట, లింగోజి పల్లి గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహిం చారు. కౌలు రైతులకు కౌలు కార్డులను అందించడంతో పాటు వాటి ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో ఏఈవో రామకృష్ణ, ఎంపీఈవో కవిత, భారతి పాల్గొన్నారు.

ఉద్యోగుల సమ్మెతో రైతుల అవస్థలు

అర్ధవీడు, న్యూస్‌టుడే: తపాలా శాఖ ఉద్యోగులు గత ఎనిమిది రోజులుగా చేపట్టిన సమ్మెతో గ్రామాల్లోని ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మంగళవారం నాగుల వరంలో సుమారు 20 మంది ఖాతాదారులు శుభకార్యా లకు నగదు కావాలని కార్యాలయం వద్ద పడిగాపులు కాసినా ఫలితం లేదని వాపోయారు. మారుమూల ప్రాంతాల్లో కార్యాలయాలు పని చేసేలా చర్యలు తీసుకో వాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.

మద్యం దుకాణాలతో ఇక్కట్లు

కంభం, న్యూస్‌టుడే: స్థానిక కంభం, కందులాపురం పంచాయతీల పరిధిలో ఏర్పాటు చేసిన మద్యం దుకాణాలతో ఆ ప్రాంత ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవు తున్నారు. స్థానిక జీఆర్‌ఆర్ అండ్ టీపీఆ ర్ డిగ్రీ కళాశాలకు సమీపంలో ఏర్పాటు చేసిన రెండు మద్యం దుకాణాలతో ఆ ప్రాంత విద్యార్థులు, మహిళలు తీవ్ర అసౌ కర్యానికి గురవుతున్నారని గౌతమి కళాశా లల కరస్పాండెంట్ భూపాల్‌రెడ్డి తెలి పారు. ఎక్సైజ్ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

స్టేట్ బ్యాంకు ఉద్యోగుల సమ్మె

కంభం, న్యూస్‌టుడే: దేశ వ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగులు చేపట్టిన సమ్మెను కంభం, అర్ధ వీడు, బేస్తవారపేట మండలాల బ్యాంకు ఉద్యోగులు కూడా చేప ట్టారు. మంగళవారం స్థానిక స్టేట్ బ్యాంకు వద్ద ఉద్యోగులు ఏఐబీయీఏసీ జిల్లా కార్యదర్శి ఇబ్రహీం ఆధ్వర్యంలో సమ్మె చేపట్టారు. కార్య క్రమంలో యూనియన్ నాయకులు రాజేష్, రవి, కృష్ణ, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

కొమరోలు, న్యూస్‌టుడే: సమస్యల పరి ష్కారం కోసం దేశ వ్యాప్తంగా వివిధ బ్యాంకు ఉద్యోగుల సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు కొమరోలులోని స్టేట్ బ్యాంకు, ఆంధ్రాబ్యాంకు ఉద్యోగులు మంగళవారం సమ్మెలో పాల్గొ న్నారు. దీంతో మంగళవారం బ్యాంకు కార్య కలాపాలకు అంతరాయం ఏర్పడింది.



బ్యాంకు వద్ద సమ్మె చేస్తున్న బ్యాంకు ఉద్యోగులు

గ్యాస్ సమాచారం

గిద్దలూరు: విష్ణునారాయణ గ్యాస్ ఏజెన్సీలో ఆగస్టు 22న నమోదు చేసుకున్న వినియోగదారులకు సిలిండర్లు సర ఫరా చేస్తారు. శ్రీరామభారత్ గ్యాస్ ఏజెన్సీలో ఆగస్టు 22న నమోదు చేసుకున్న వినియోగదారులకు సిలిండర్లు సరఫరా చేస్తారు. **అర్ధవీడు:** జగదీష్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఈ నెల 22 వరకు నమోదు చేసుకున్న వినియో గదారులకు సిలిండర్లు సరఫరా చేస్తామని నిర్వాహకుడు రఘురామ్‌రెడ్డి తెలిపారు. **బేస్తవారపేట:** అనిత ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఈ నెల 18 వరకు నమోదు చేసు కున్న వినియోగదారులకు బుధవారం సిలిండర్లు పంపిణీ చేయనున్నట్లు నిర్వాహకురాలు దేవదానమ్మ తెలిపారు. **కంభం:** స్థానిక రంగా ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఈ నెల 20వ తేదీ వరకు నమోదు చేసుకున్న వినియోగదారు లకు సిలిండర్లు సరఫరా చేయనున్నట్లు నిర్వాహకురాలు కనకదుర్గాదేవి తెలిపారు.

యువతీయువకులకు మంచి అవకాశాలు

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: మైనారిటీలకు ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవా లని రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టరు షేక్ కపి లబాషా అన్నారు. మంగళవారం ఉదయం గిద్దలూరు నగర పంచాయతీలో మైనారిటీ యువతీయువకులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. విదే శాల్లో ఉన్నత విద్య చదవాలనుకునే వారికి రూ.10 లక్షలు, మహిళలకు కుట్టు శిక్షణతో పాటు కుట్టు మిషన్లు ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా 846 మంది మైనారిటీలకు రుణాలు అందిం చేందుకు లక్ష్యాలు కేటాయించారని చెప్పారు. యువతీ యువ కులకు ఉపాధి కల్పించేందుకు టూల్ డిజైన్, డ్రైవింగ్, డీజిల్ మెకానిక్ శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మైనారిటీ కార్పొరేషన్ ఈడీ సయ్యద్ సిరాజుల్లా, ముస్లిం మైనారిటీ అభివృద్ధి సంక్షేమ సంఘం అధ్యక్షుడు మహబూబ్ బాషా, పి.జప్రుల్లాఖాన్, పి.ఖాదర్‌ఖాన్, పి.పెద్ద సయ్యద్ మియా, షేక్ చాంద్‌బాషా, ఎన్‌జీవో సంఘం మాజీ అధ్య క్షుడు మౌలాలి తదితరులు పాల్గొన్నారు.




ప్రసంగిస్తున్న మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టరు షేక్ కపిల్‌బాషా

మార్కెట్ ధరలు

టమోటా-50, పచ్చిమిర్చి-45, దొండకాయలు-25, బంగా ళదుంపలు-30, బెండ-30, బీట్‌రూట్-50, కాకర-70, క్యాబేజీ-30

దూరం.. రాయితీ లబ్ధికి భారం...

నియోజకవర్గ కేంద్రాల్లోనే గోదాములు
సిమెంట్ తెచ్చుకోవడానికి అధిక వ్యయం
ఇబ్బంది పడుతున్న గృహ లబ్ధిదారులు
మండల కేంద్రాల్లో నిర్మిస్తే ఎంతో మేలు



నిర్మాణంలో ఉన్న ఓ పక్కా గృహం

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: ప్రభుత్వం సొంత ఇల్లు లేని పేదలకు సొంతింటిని కల్పించాలనే లక్ష్యంతో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద అర్హులైన పేదలకు పక్కా గృహాలను మంజూరు చేసింది. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత సంవత్సరం నుంచి లబ్ధిదారులకు పక్కా గృహాలను మంజూరు చేసింది. ఒక్కో పక్కా గృహ నిర్మాణానికి రూ.1.50 లక్షల నిధులను అందజేస్తోంది. మంజూరైన ఇళ్లను లబ్ధిదారులు నిర్మించుకుంటున్నారు. అయితే ఈ క్రమంలో కొన్ని ఇబ్బందులు.. మరి కొంత భారం వారిపై పడుతోంది. మండల కేంద్రాల్లో సిమెంట్ గోదాములు లేకపోయాయి. నియోజకవర్గ కేంద్రాల్లో వీటిని ఏర్పాటు చేశారు. దీంతో ఇక్కడి నుంచి ప్రభుత్వం అందజేసే సిమెంట్‌ను తెచ్చుకోవడం అనేది లబ్ధిదారులకు అధిక భారంగా మారింది.

దూరం తగ్గితే రూ. 8 వేల వరకు లబ్ధి...

లబ్ధిదారులకు ఒక్కో పక్కా గృహానికి గాను 80 బస్తాల సిమెంట్‌ను బయట మార్కెట్‌లో కంటే తక్కువ ధరకు ప్రభుత్వం అందజేస్తుంది. బయటి మార్కెట్‌లో నాణ్యత కలిగిన సిమెంట్ బస్తా సుమారు రూ.350కి విక్రయిస్తున్నారు. అదే ప్రభుత్వం పక్కాగృహాల లబ్ధిదారులకు రూ.250కే సిమెంట్ బస్తాను అందిస్తోంది. ఈ విధంగా ప్రభుత్వం అందజేసే 80 బస్తాలకు గాను బహిరంగ మార్కెట్‌లో కంటే ప్రభుత్వం ఇచ్చే సిమెంట్‌ను పొందగలిగితే ఒక్కొక్కరికి రూ.8 వేల వరకు కలిసి వస్తుంది.
అయితే ప్రస్తుతం జిల్లాలోని నియోజవర్గానికి ఒకటి చొప్పున మాత్రమే సిమెంట్ నిల్వ గోదాములను గృహ నిర్మాణ సంస్థ అధికారులు ఏర్పాటుచేశారు. ప్రస్తుతం పక్కా గృహాలను నిర్మించుకునే లబ్ధిదారులు నియోజకవర్గంలో ఉన్న గోదాము వద్దకు వెళ్లి తక్కువ ధరకు ఇచ్చే సిమెంట్‌ను తెచ్చుకోవాల్సి ఉంది. కొన్ని మండలాలు నియోజకవర్గ కేంద్రానికి సుమారు 40 కిలో మీటర్లకు పైగా దూరంలో ఉన్నాయి. ఇక మండలంలోని సుదూర గ్రామాలకు చెందిన లబ్ధిదారులు నియోజకవర్గ కేంద్రానికి వచ్చి సిమెంట్‌ను తెచ్చుకోవాలంటే 70 కిలో మీటర్లు పైగా దూరం ఉంటుంది. అంతదూరం వచ్చి ప్రభుత్వం తక్కువ ధరకు ఇచ్చే సిమెంట్‌ను తెచ్చుకునేందుకు రవాణా ఛార్జీలు అధికం అవుతున్నాయి. దీంతో చాలా మంది లబ్ధిదారులు సిమెంట్ వైపు కాకుండా బయటి మార్కెట్‌లో అధిక ధరలకు కొనుగోలు చేస్తున్నారు. దీనివల్ల 80 బస్తాలకు గాను రూ. 8 వేలను లబ్ధిదారులు నష్టపోతున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో సిమెంట్ గోదాములను ఏర్పాటుచేస్తే లబ్ధిదారులు సిమెంట్‌ను తీసుకెళ్లేందుకు మొగ్గు చూపుతారు. ఈ దిశగా చర్యలు చేపట్టాలని పక్కా గృహ లబ్ధిదారులు కోరుతున్నారు.

జిల్లాలో ఎన్టీఆర్ గృహాల మంజూరు ఇలా...

సంవత్సరం	మంజూరైన ఇళ్లు
2016-17 ఆర్థిక సంవత్సరం	14,368 పక్కా గృహాలు
2017-18 సంవత్సరానికి	12,550 గృహాలు
2018-19 సంవత్సరానికి	12,550 గృహాలు

ఎన్టీఆర్ గ్రామీణ గృహ నిర్మాణ పథకం, పీఎంజీవై కింద 2016-17 సంవత్సరానికి 4,102 పక్కా గృహాలు మంజూరయ్యాయి. జిల్లాలో మొత్తం 43,570 పక్కా గృహాలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద కింద ఒక్కో పక్కా గృహ నిర్మాణానికి రూ.1.50 లక్షలు, ఎన్టీఆర్ గ్రామీణ గృహ నిర్మాణ పథకం(పీఎంజీవై) కింద ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.2 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం(బీఎల్‌సీ) కింద ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.3.50 లక్షలు చొప్పున లబ్ధిదారులకు నగదును అందజేస్తోంది.

దూరంతో సిమెంట్ తెచ్చుకోలేదు...



ప్రభుత్వం నాకు పక్కా గృహం మంజూరైంది. స్లాబు వరకు పూర్తైంది. కనిగిరి నుంచి సిమెంట్ తెచ్చుకోవాలని అధికారులు చెప్పారు. అయితే సి.ఎస్.పురం నుంచి కనిగిరి దూరం కావడంతో తెచ్చుకోలేకపోయాను. బయటి మార్కెట్‌లో కొనుగోలు చేశాను. దగ్గరిలో గోదాము ఉంటే తెచ్చుకునేవాళ్లం. – మన్నేపల్లి పార్వతి, సి.ఎస్.పురం

గోదాము ఏర్పాటుచేయాలి...



మండల కేంద్రమైన సి.ఎస్.పురం గ్రామంలో సిమెంట్ గోదామును ఏర్పాటుచేయాలి. ఇక్కడ ఏర్పాటుచేస్తే పరిసర గ్రామాల వారికి ఎంతో ఉపయోగంగా ఉంటుంది. అప్పుడు ప్రభుత్వం తక్కువ ధరకు అందజేసే 80 బస్తాల సిమెంట్‌ను తీసుకునేందుకు మొగ్గు చూపుతారు.
– తాటి దుర్గ, సీఎస్‌పురం

మండల కేంద్రాల్లో ఏర్పాటుకు చర్యలు...

ప్రస్తుతం జిల్లాలో ఒక్కో నియోజకవర్గంలో ఒక సిమెంట్ గోదాము ఉంది. నియోజకవర్గ కేంద్రం నుంచి లబ్ధిదారులు సిమెంట్ తీసుకెళ్లాలంటే దూరం అనేది నిజమే. మండల కేంద్రాల్లో సిమెంట్ అద్దె గోదాములను ఏర్పాటు చేయించేలా త్వరలో చర్యలు తీసుకుంటున్నాం. – ఎం.శ్రీనివాసరావు, గృహ నిర్మాణ సంస్థ పీడీ

రెవెన్యూ శాఖలో 39 మంది జూనియర్ అసిస్టెంట్లకు ఉద్యోగోన్నతి
నేడు పోస్టింగుల కౌన్సెలింగ్

ఒంగోలు క్రీడా విభాగం, న్యూస్‌టుడే: జిల్లా రెవెన్యూ శాఖలో పని చేస్తున్న 39 మంది జూనియర్ అసిస్టెంట్లకు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లుగా ఉద్యోగోన్నతి కల్పిస్తూ కలెక్టర్ వాడ్రేవు వినయ్‌చంద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. వీరికి బుధవారం ఉదయం 10.30 గంటలకు కలెక్టరేట్‌లోని డీఆర్వో కార్యాలయంలో పోస్టింగుల కౌన్సెలింగ్ జరగనుంది. ఉద్యోగోన్నతి పొందిన వారంతా సకాలంలో కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని డీఆర్వో సూచించారు. రెవెన్యూ ఉద్యోగులకు ఉద్యోగోన్నతి ఉత్తర్వులు ఇచ్చిన కలెక్టర్‌కు- ఏపీఆర్ఎస్ఏ అధ్యక్షుడు కె.ఎల్.నరసింహారావు, కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షుడు ఊతకోలు శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యాయత్నం

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్య సమస్యల నేపథ్యంలో మద్యంలో పురుగుమందు కలుపుకొని తాగి వ్యక్తి ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన ఒంగోలు కోర్టు సెంటరులోని మద్యం దుకాణం వద్ద మంగళవారం జరిగింది. అద్దంకి మండలం కలవకూరుకు చెందిన యు.హనుమంతరావు గత కొంత కాలంగా ఆర్థిక, అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. ఆ నేపథ్యంలోనే జీవితంపై విరక్తి చెంది మంగళవారం మధ్యాహ్నం మద్యంలో పురుగుమందు కలుపుకొని తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. స్థానికులు అతడిని గమనించి రిమ్స్‌కు తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి ఆందోళనకరంగా ఉంది.

చిట్టీల డబ్బు చెల్లించలేక..

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: చిట్టీల డబ్బును సకాలంలో చెల్లించలేకపోతున్నాననే ఆందోళనతో ఎలుకల మందు తిని వ్యక్తి ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన స్థానిక కొత్తపట్నం రోడ్డులో మంగళవారం జరిగింది. స్థానిక వినాయక అపార్టుమెంట్స్‌లో కాపలాదారుగా పనిచేస్తున్న వీరయ్య చిట్టీలు వేశాడు. అల్పాదాయం కారణంగా నెలనెలా సకాలంలో చెల్లింపులు చేయలేకపోతున్నాడు. దీంతో ఆందోళన చెంది ఎలుకల మందు తిని ఆత్మహత్యాయత్నం చేశాడు. విషయాన్ని గుర్తించిన కుటుంబీకులు ఆయన్ను హుటాహుటిన రిమ్స్‌కు తరలించారు. ప్రస్తుతం ఆయన రిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు.

అనుమానం భర్త వేధింపులతో...

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: అనుమానం భర్త వేధింపులతో ఒక మహిళ చేతికి అద్దం గుచ్చుకుని తీవ్ర గాయమైంది. అధిక రక్తస్రావం కావడంతో బాధితురాలు రిమ్స్‌లో చికిత్స పొందుతూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్థానిక కర్నూలు రోడ్డు శ్రీరామ్ కాలనీకి చెందిన బి.శ్రీను అనే వ్యక్తి తన భార్యను నిత్యం అనుమానించి వేధిస్తుండేవాడు. ఆ క్రమంలో మంగళవారం మధ్యాహ్నం దేవుడి పటాలపై ప్రమాణం చేయాలని భార్యను ఆదేశించాడు. ఆమె ప్రమాణం చేస్తున్న సమయంలో చేతిని బలంగా లాగడంతో పటంపై ఉన్న అద్దం పగిలి చేతికి గుచ్చుకుంది. దీంతో తీవ్ర రక్తస్రావమైంది. చికిత్స నిమిత్తం రిమ్స్‌లో చేరిన బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

మహిళలను వేధిస్తున్న విశ్రాంత ఇంజినీరుపై కేసు

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: తమ ఇంటి ముందు నుంచి వెళ్లే మహిళలను పదే పదే అసభ్య పదజాలంతో దుర్భాషలాడుతున్న విశ్రాంత ఇంజినీరుపై ఒంగోలు తాలూకా పోలీసు స్టేషన్‌లో మంగళవారం కేసు నమోదైంది. పోలీసుల కథనం మేరకు. . స్థానిక పేర్నమిట్ట శాంతినగర్‌లో నివాసం ఉండే విశ్రాంత ఇంజినీరు పెరికెల సుబ్బారావు తన ఇంటి ముందు నుంచి వెళ్లే మహిళలను నిత్యం అసభ్య పదజాలంతో దూషిస్తుంటారు. దాంతో కొందరు మహిళలకు, ఆయనకు మధ్య వాగ్వాదం జరిగి ఘర్షణకు దారి తీసింది. బాధిత మహిళలు తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్.ఐ పి.సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కొందరు మహిళలు తనపై దాడి చేయడంతో తాను గాయపడినట్లు వైద్యశాలలో చికిత్స పొందుతున్న సుబ్బారావు తాలూకా పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

మాలకొండ హుండీ ఆదాయం రూ.30,26,985

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే: మండలంలోని పుణ్యక్షేత్రమైన మాలకొండ ఆలయం హుండీల ఆదాయాన్ని మంగళవారం లెక్కించారు. దేవాదాయ శాఖ కందుకూరు డివిజన్ ఇన్‌స్పెక్టర్ సైలేంద్రకుమార్ సమక్షంలో హుండీలను తెరిచారు. భక్తులు సమర్పించిన కానుకలను అధికారులు, సిబ్బంది లెక్కించారు. 6 శనివారాలు లక్ష్మీనృసింహస్వామిని దర్శించుకుని ఆలయంలోని 18 హుండీల్లో కానుకలను భక్తులు సమర్పించారు. నగదు రూ.30,26,985లు, బంగారం 222 గ్రాములు, వెండి 1.180 గ్రాములు వచ్చినట్టు వివరించారు. చెల్లని నోట్లు మొత్తం రూ.26,500లు వచ్చినట్టు ఆలయ సహాయ కమిషనర్ ఈమని చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి ఛైర్మన్ చెరువుపల్లి మాల్యాద్రి, మండల ఉపాధ్యక్షుడు వడ్లమూడి వెంకటేశ్వర్లు, పాలకమండలి సభ్యుడు దేవకి సుబ్రహ్మణ్యం, ఆలయ సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు రవీంద్రనాథ్, శ్రీనివాసరావు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



దేవాదాయ ఇన్‌స్పెక్టర్ సైలేంద్రకుమార్ ఆధ్వర్యంలో కానుకలను లెక్కిస్తున్న సిబ్బంది



హుండీలో భక్తులు వేసిన రద్దు అయిన పాత నోట్లు

పల్లెల్లో వైద్య శిబిరాలు

పి.వి.పురం, పిటికాయగుళ్ల (బేస్తవారపేట), న్యూస్‌టుడే: మండలంలోని కోనపల్లిలోయ గ్రామాల ప్రజలు విషజ్వరాలతో బాధపడుతున్న విషయం మంగళవారం ఈనాడులో 'వణుకుతున్న లోయ పల్లెలు' శీర్షికతో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో పద్మావతి, డీఎంవో నాగేంద్రయ్య పరిస్థితిని పరిశీలించారు. గలిజేరుగుళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పి.వి.పురంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి 93 మందికి వైద్య పరీక్షలు చేశారు. గ్రామస్థులు తాగుతున్న మంచి నీటిని పరీక్షల కోసం సేకరించారు. హెచ్‌ఈవో నాగేశ్వరరావు, సబ్‌యూనిట్ అధికారి గఫార్‌ఖాన్, ఏఎన్ఎం, ఆశ పాల్గొన్నారు.



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ఈనాడు కథనానికి స్పందన

పిటికాయగుళ్లలో..

మండలంలోని పిటికాయగుళ్లలోనూ వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. స్థానిక ఆసుపత్రి వైద్యులు కె.వి.కోటేశ్వరరావు సుమారు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. సర్పంచి నర్రా సత్యనారాయణరెడ్డి రూ. 5 వేల విలువైన మందులను అందజేశారు. కార్యక్రమాల్లో హెల్త్ అసిస్టెంట్ సుబ్బారెడ్డి, ఏఎన్ఎంలు వెంటమ్మ, సుబ్బలక్ష్మి, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్‌ఎస్‌ఏ సీఎంవో కొండారెడ్డి

'బడి రుణం తీర్చుకుందాం'కు రూ.5 కోట్ల విరాళాలు

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: 'బడి రుణం తీర్చుకుందాం' కార్యక్రమం ద్వారా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఎన్నారైలు, దాతలు ఇప్పటి వరకు రూ.5.5 కోట్ల విరాళాలు అందజేశారని సర్వశిక్ష అభిమాన్ సీఎంవో రాజాల కొండారెడ్డి తెలిపారు. సీఎస్ పురం మండల విద్యా వనరుల కేంద్రంలో ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు రెండో రోజైన మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ శిక్షణ తరగతును ఎస్‌ఎస్‌ఏ అధికారులు పరిశీలించారు. పక్క జిల్లాల కంటే వెనుకబడిన ప్రకాశం జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు అధికంగా విరాళాలను అందించినట్లు చెప్పారు. పాఠశాలల అభివృద్ధికి, విద్యావ్యాప్తికి దాతలు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు సహాయ సహకారాలు అందజేసి చొరవ చూపుతుండటం అభినందనీయమన్నారు. త్వరలో 1 నుంచి 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు రెండు జతల ఏకరూప దుస్తులను పంపిణీ చేస్తామని తెలిపారు. సెప్టెంబరు 1నుంచి 15వ తేదీ వరకు ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు స్వచ్ఛ విద్యాలయ కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. జాతీయ స్థాయిలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 3, 5, 8 తరగతులు విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు నవంబరు 13న నాస్ పరీక్ష ఉంటుందని చెప్పారు. ఈ పరీక్షల్లో విద్యార్థుల సామర్థ్యాలను ప్రభుత్వం తెలుసుకుంటుందని వివరించారు. ఈ పరీక్షల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జాతీయ స్థాయిలో మొదటి అయిదు స్థానాల్లో ఒకటిగా నిలిచేలా ఉండాలనేది లక్ష్యమని తెలిపారు. అందుకు అనుగుణంగా ఉపాధ్యాయులు బోధనలో మెలకువలను పాటించి విద్యార్థులకు సులభరీతిలో అర్థమయ్యేలా పాఠ్యాంశాను బోధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యామ్నాయ పాఠశాలల జిల్లా సమన్వయకర్త ఎం.ఏసోబు, సహిత విద్య సహాయ సమన్వయకర్త ఆర్.జగన్నాథరావు, ఎంఈవో జె.ప్రసాదరావు, మండలంలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

RAJIV GANDHI INSTITUTE OF MEDICAL SCIENCES : GENERAL HOSPITAL: ONGOLE: PRAKASAM DISTRICT

Rc. No: Tenders/S1/2017 Dated: 21.08.2017

RE-TENDER NOTIFICATION

Sealed cum Auction tenders are invited for maintenance and installation liquid oxygen plant and supply of liquid oxygen, details of terms and conditions are stipulated in the tender schedule. To purchase the tender schedule, an amount of Rs. 3,000/- (Rupees Three Thousand Only) is to be paid by way of Banker's Cheque/Demand Draft drawn in favour of **"DIRECTOR AND CONVENOR, HOSPITAL DEVELOPMENT SOCIETY, RIMS GENERAL HOSPITAL, ONGOLE"** and submit the same in the office in all working days from 23-08-2017 to 31-08-2017 from 10.30 A.M to 5.00 P.M.

1. Sale of Tender Schedules : From 23-08-2017 to 31-08-2017.
2. Last Date for submission of Tenders : 31-08-2017 afternoon 3.00 P.M.
3. Opening of Tenders : 01-09-2017 at 10.30 A.M. At the Joint Collector-1 Chamber.

Sd/- DIRECTOR, RIMS GENERAL HOSPITAL, ONGOLE

NAGARA PANCHAYAT, ADDANKI

E-Procurement Tender Notice

S.No	Tender Notice No	Name of the work	Estimate Amount (Rs.in Lakhs)
1.	30/NIT/17-18 to 46/NIT/17-18	Addanki Nagara Panchayat - Providing CC Roads, Drains and Pipe lines in various wards 14th FC Grants 16-17	171.13

Download Start Date & Time : 23/08/2017 11.00 AM
Download End Date & Time : 06/09/2017 5.00 PM
Receipts of Bids end Date & Time : 07/09/2017 5.00 PM
Price Bid Opening Time : 08/09/2017 11.00 AM

for Further details visit **"www.eprocurement.gov.in"**

Contact phone No: **8008559293 & 7331143658**

Sd/- **Commissioner, Nagara Panchayat, Addanki.**

CLASSIFIEDS

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

Wanted Dealers for "SMILE" Speed Governor For Transport Vehicles Approved by ICAT, CONTACT ✆ 9395158104

BUSINESS OFFER

శ్రీమారుతి క్యాండిల్స్: మైనపుఒత్తులు మీ ద్వారా తయారు చేయించి Byback తీసుకోబడును. రోజుకి 2,700/- సంపాదించుకునే అవకాశం. సంప్ర: 73580 90036, 73973 21499.

శ్రీవాసవి క్యాండిల్స్ మార్కాపురం కొవ్వొత్తుల తయారీ ద్వారా రోజుకు 700/- సంపాదన. అచ్చు మైనము అమ్ముతాము. తయారైన క్యాండిల్స్ కొంటాము. ✆ 8367554858.

థర్మాకోల్ & పేపర్‌ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు పైగా ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్. సై ఇంజినీరింగ్ కం॥, విజయవాడ. ✆ 88972 67259.

శ్రీ గాయిత్రి కుటీర పరిశ్రమ. ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హేండ్‌మేడ్ హైడ్రాలిక్ మెషిన్స్ అగ్రిమెంట్‌పై కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి కొంటాం. సాయికృష్ణా థియేటర్ వద్ద, రాజమండ్రి. 98498 22423. (నో ఛార్జెస్)

COMPUTER EDUCATION

Free Coaching Tally, DTP, Photoshop, Internet, Basics, Ms Office & c, c++, Java, Auto cad class Starts. Cell: 7337302571.

Advertisement Enquiry
9701112824
8008709902
9652666030
8008709971

HEALTH CARE

8900 పైగా మల్టీస్పెషాలిటీ హాస్పటల్స్‌లో మీరు, మీ కుటుంబ సభ్యులందరికి వైద్య ఖర్చులకు "క్యాష్‌లెస్" వైద్యము చేయబడును. వివరాలకు: ✆ 70937 26488.

WEIGHT LOSS CENTERS

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తోడలు, పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. Ph: 9652980056

PEOPLE CARE

OLD AGE HOME

బాలాజీ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులు, బెడ్‌పేషంట్లకు 24 గం॥ మీ ఇంటి వద్దకు అన్నిరకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 95051 41177, 99126 01177.

REAL ESTATE

HOUSE FOR SALE

ఒంగోలు M.M డొంక మర్రిచెట్టు దగ్గర అక్షర అపార్ట్‌మెంట్ ప్రక్కన కార్ పార్కింగ్, 100% వాస్తు, (G+1) ఇండిపెండెంట్ డీలక్స్ హౌసెస్ అమ్మబడును. రెడీ టు ఆక్యుపై Con: SSS హోమ్స్, Cell: 9703998899.

LAND FOR SALE

పొలం అమ్మబడును. ప్రకాశం జిల్లా అద్దంకి (మండలం) నుండి శింగరకొండ పోయే రోడ్డు నందు ఆంజనేయస్వామి గుడి (గోపాలపురం)కి దగ్గరలో, చెన్నై-నార్కెట్‌పల్లి హైవే, ప్రముఖ విద్యాలయాల ప్రక్కన, ఇండియన్ పెట్రోల్ బంక్‌కు దగ్గరలో రోడ్డుకు ఆనుకొని 1.17 సెంట్లు పొలం మరియు ఎదురుగా 1.26 సెంట్లు, 60 సెంట్లల పొలం విడివిడిగా అమ్మబడును. కమర్షియల్ మరియు ఇంటి నిర్మాణానికి, అపార్ట్‌మెంట్స్, హాస్పిటల్స్‌కు అనువుగా యున్నది. సంప్ర. పసుపులేటి సుబ్బారావు. ✆ 98480 05889, 81878 08384, 93948 33394.

TO-LET

COMMERCIAL

ఒంగోలు కర్నూలురోడ్, భారత్ పెట్రోలు బంకు ప్రక్కన 2 వేలు చ॥అ॥ల షెడ్డు అద్దెకు ఇవ్వబడును. సెల్: 8500332378, ఫోన్: 08592- 231303.

JOBS

c, c++, Java, Hardware & Net working, Web designing, net, Autocad, Python, 3ds max, Revit, Minm Exp 1 to 2 years. Cell: 7337302571.

NMR రిసార్ట్ & డెవలపర్స్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ స్టాఫ్ Male/Female Qul: 8th ఆపైన జీతం: 7-22 వేలు. ✆ :89773 34757, 96400 15088.

ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు చదువుతో నిమిత్తం లేకుండా Male/Female మార్కెటింగ్ స్టాఫ్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + కమీషన్ ✆ 94907 89174, 91332 95777.

యువరాజు ఎంటర్ ప్రైజెస్ నందు జాబ్ చేయుటకు జిల్లాలోని అన్ని మండలాల నుండి యువతీ,యువకులు కావలెను. జీతం+TA+DA. Cont:8977312667.

Hydలో 5 Star Hotelsలో, ఫిలిం యాక్టర్స్ & VIP పార్టీకి క్యాటరింగ్ బాయ్స్ & హెల్పర్స్ కావలెను. జీ: 12,000-14,500/- వ: 18-30, రూం+మీల్స్ ఫ్రీ. ✆ 8187842675, 7702136673.

ఫైనాన్స్ కంపెనీలలో పనిచేయుటకు సీనియర్, జూనియర్ అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, డేటా ఎంట్రీ, కలెక్షన్ బాయ్స్, సూపర్‌వైజర్స్, కావలెను. జీతం: 13 వేలు- 18 వేలు, రూం+మీల్స్ ఫ్రీ.Q: 10th to Any P.G., బైక్ సౌకర్యం కలదు. M/F కావలెను. 7097123016, 7097723016

డాటా ఎంట్రీ వర్క్స్. కంప్యూటర్ ఉన్నవారికి పార్ట్/ ఫుల్ టైం పేజ్ టైపింగ్ వర్క్స్ కలవు. నెలకు 8K-16K సంపాదించే అవకాశం. పేజ్‌కు రూ॥ 80/-. సంప్ర॥ 8523087027.

మీ జిల్లాలోని, ప్రముఖ కంపెనీలకు సూపర్ వైజర్స్, ఇన్‌చార్జీలు, హెల్పర్స్, ప్యాకర్స్ కావలెను. జీతం: 17000/- + O.T లు, భోజనం+రూమ్ Q. 5th-Degree ✆ 8142900853/ 8297786201

ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ నందు ప్లేస్‌మెంట్ కోఆర్డినేటర్ కావలెను. అర్హత డిగ్రీ to P.G, శాలరీ 8 వేలు to 12 వేలు. సంప్ర: 9866683216.

మెకానిక్స్, ఐటిఐ చదివినవారు సైకిల్స్ మరియు ఫిట్‌నెస్ ఎక్విప్‌మెంట్ ఫిట్టింగ్ చేయుటకు కావలెను. స్మార్ట్‌లైఫ్ షోరూమ్ (బి.ఎస్.ఎ.హెర్క్యులెస్) మంగమూరు రోడ్డు, ఒంగోలు. సంప్ర. ✆ 79972 33311.

ఎటువంటి పెట్టుబడి లేకుండా నెలకు లక్ష వరకు సంపాదించుకునే గొప్ప అవకాశం. MLM నెట్ వర్కింగ్ లీడర్స్, LIC, మార్కెటింగ్ ఎవరైనాసరే సంప్ర: 99517 73344.

ఉచిత సెక్యూరిటీ మేనేజ్‌మెంట్ 2 నెలల కోర్సులు, జాబ్స్ కల్పించబడును. ఉచిత భోజనవసతి. అర్హత: 10th ఆపైన వయస్సు: 18-30 సం॥. సంప్ర: 98853 98774.

ఒంగోలు డెయిరీనందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Age: 20-50 సం॥ లోపు. ఎత్తు: 5.5. Qua: 10th. ESI, PF సౌకర్యం కలదు. ✆ 85009 22059, 99597 76975.

FACULTY / TEACHERS

నర్సరీ to 10th వరకు EMలో అన్ని Subjectలు బోధించుటకు టీచర్లు, ఇంఛార్జిలు, లిటిల్ ఛాంప్స్, ప్రిన్సిపాల్స్ కావలెను. ఆసక్తి, అర్హత కలిగిన వారు సంప్రదించగలరు. ✆ 9246465512.

CUSTOMER SERVICE

ఒంగోలులోని గుంటూరురోడ్‌లోని A1 కళ్యాణ మండపం నందు పనిచేయుటకు అనుభవముగల లేడీ సూపర్‌వైజర్లు కావలెను. కాంటాక్ట్: 9849449012.

TOURS & TRAVELS


Singapore & Malaysia @ 49,999/- Dubai & Abudhabi @ 49,999/- Bangkok, Pattaya & Phuket @ 39,999/- Kakani Holidays P.Ltd. ✆ 97016 95555.

శ్రీలంక రామాయణ యాత్ర & శాంకరీదేవితో @ 33,999/- శోభన, ద్వారక, ఉజ్జయిని & ఓంకాళేశ్వరితో @ 14,999/- కాకాని హాలిడేస్ ప్రై॥ లిమిటెడ్. ✆ 91779 42424.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.





నవ్వు జీవితానికి సంతృప్తిని, భవిష్యత్తుపై ఆశను, ఆత్మవిశ్వాసాన్ని తెలియజేస్తుంది **మంచి మాటలు** సంతోషం అద్భుతమైన విషయం. ఇతరులకు మీరు ఎంత ఇవ్వగలిగితే అంతకు అంత మీరు పొందగలుగుతారు

కళాపిపాసి... సేవానిరతి

సేవారంగంలో అటవీ అధికారి విశేష కృషి కళాకారులను తయారుచేస్తూ నాటకరంగాభివృద్ధి


అటవీశాఖ బీట్ అధికారి నాగశ్రీ


దశరథుడు ఏకపాత్రాభినయంలో

సమాజానికి ఎంతో కొంత మంచి చేయాలనేది ఆయన అభిలాష. కాని సాధారణంగా మంచి చెబితే ఎవరు వింటారు... అదే సినిమాలోనో, నాటకంలోనో ఒక పాత్ర చెప్పే మాటలు ఎంతో ప్రభావాన్ని చూపిస్తాయి. అందుకే సమాజంలో ఉన్న రుగ్మతలను రూపుమాపడానికి ఆయన నాటకరంగాన్ని ఎంచుకున్నారు శ్రీకంఠం నాగరాజ రావు(నాగశ్రీ). వృత్తిపరంగా అటవీశాఖలో ఉద్యోగం అయినప్పటికీ కళారంగంపై ఉన్న ఆసక్తితో రెండింటికీ సమన్యాయం చేస్తూ వృత్తిలో ఉన్నతి సాధిస్తూనే నాటకరంగంలో వివిధ పాత్రలు పోషిస్తూ ప్రశంసలు పొందుతున్నారు. వీటికి తోడు శక్తిమేరకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజ శ్రేయస్సుకు తన వంతు కృషి చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, యర్రగొండపాలెం పట్టణం

పామూరు మండలం కొత్తపల్లె నాగశ్రీ సొంత గ్రామం. కనిగిరిలో పదోతరగతి చదువుకుని విశాఖపట్నం ఆంధ్రా విశ్వవిద్యాలయంలో డిగ్రీ పూర్తిచేశారు. తల్లిదండ్రులు శ్రీకంఠం వెంకటసుబ్బయ్య, వెంటసుబ్బమ్మలకు ఈయన మూడో సంతానం. నాటకాలపై ఆసక్తి ఉన్న తండ్రి అభీష్టాలను తన ఇష్టాలుగా మార్చుకొని రంగస్థల నటుడిగా మారారు. గురువులైన ఎస్కే. బడేసాహెబ్, దండోరా దాస్‌ల సహకారంతో వందల నాటకాల్లో భిన్న పాత్రలు పోషించారు.

చైతన్య కళాస్రవంతి ద్వారా...

రంగస్థలంపై ఆసక్తి తగ్గి, సినిమాపై మోజు పెరుగుతున్న రోజుల్లో నాటకరంగాన్ని బతికించాలన్న సదుద్దేశంతో 1984లో గుడ్లూరులో చైతన్య కళాస్రవంతి సంస్థను స్థాపించారు. ఆనాటి నుంచి సంస్థ తరపున రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నాటకాలు, సంగీత కచేరీలు, పాటల పోటీలు నిర్వహిస్తూ అనేక మందిని కళాకారులుగా తీర్చిదిద్దారు. సంగీత మంటే మక్కువ ఉన్న ఆయన ఘంటసాల పాటలు పాడటంతో ఆరితేరారు. సంస్థ తరపున కనిగిరి, నెల్లూరు, విజయవాడ, హైదరాబాద్, వై.పాలెం, దోర్నాల, శ్రీశైలం, ఒంగోలు, కందుకూరు తదితర పట్టణాల్లో ఎన్నో పాటల పోటీలు, నాటిక పోటీలు నిర్వహిస్తున్నారు. తెలుగు భాషా దినోత్సవాలు, ప్రపంచ నాటకరంగ దినోత్సవాలు తదితర ప్రత్యేక సందర్భాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు.

బుల్లితెరలోనూ రాణిస్తూ...

టీవీల్లో సీరియల్స్ ప్రారంభమైన సమయంలో నాటకాల ప్రాభవం తగ్గడంతో ఆయన బుల్లితెర పైనా తన ప్రతిభ చూపారు. రాముడు-భీముడు, ఆకుపచ్చ చందమామ, అడవి వెన్నెల, దేవుడు నిద్రలేచాడు తదితర నాటికల్లో నటించారు. 'నల్ల పూసలు' సినిమాలో పూజారిగా వేషం ధరించారు. ఆకాశవాణి మార్కాపురం కేంద్రంలో ఉపన్యాసాలు, కవితలతో పాటు రాగబంధం లాంటి అనేక నాటకాల్లో పాత్రలు పోషించారు. 2002లో విజయవాడ కళాక్షేత్రంలో ప్రముఖ చలనచిత్ర దర్శకుడు హరనాథ్‌రావుతో కలిసి 'మీ పేరేంటి' అనే నాటకంలో కలిసి నటించారు.

వృత్తిలోనూ ప్రశంసలు...

అటవీశాఖలో పనిచేస్తున్న నాగశ్రీ విధి నిర్వహణలోనూ ఉన్నతాధికారుల మన్ననలు పొందుతున్నారు. 1990లో అక్రమ టేకు కర్రను పట్టుకున్నందుకు డివిజన్ ఫారెస్టు అధికారి అవార్డు ప్రదానం చేశారు. 2016లో అటవీ సంరక్షణలో ప్రతిభ చూపినందుకు మార్కాపురం డీఎఫ్‌వో జయచంద్రారెడ్డిచేత ఉత్తమ అధికారిగా జ్ఞాపిక అందుకున్నారు. 2017లో వన్యప్రాణ సంరక్షణంలో శ్రీశైలం ఛీఫ్‌కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్టు, అటవీశాఖ ఫీల్డు డైరెక్టర్ శరవణన్ చేతుల మీదుగా ప్రతిభా పురస్కారం అందుకున్నారు. ఉత్తమ అధికారిగా నాలుగు సార్లు అవార్డులు స్వీకరించారు.


సినీ గాయని ఎస్.జానకి ఆమె కుమారుడు రాముతో నాగశ్రీ

సేవా కార్యక్రమాలు

సాంక్రమిక వ్యాధులు ప్రబలిన సమయంలో సంస్థ తరపున విరివిగా సేవా కార్యక్రమాలు చేయిస్తుంటారు. ఇటీవల మెదడువాపు వ్యాధి ప్రబలుతోందన్న విషయంలో ఆయన హోమియో మందులను గ్రామాల్లో ఉచితంగా పంపిణీ చేయించారు. అంతేకాకుండా పేద విద్యార్థులకు దుస్తుల పంపిణీ, చదువుకు ఆర్థికసాయం, చలివేంద్రాల ఏర్పాటు, పాటల పోటీలు నిర్వహించడం తదితర కార్యక్రమాలు తరచూ చేపడుతుంటారు.

పాత్ర ఏదైనా ఒదిగిపోతూ...

నాగశ్రీ ధరించని వేషం లేదు. ఎన్నిపాత్రలు వేసినప్పటికీ సత్యహరిశ్చంద్రలో విశ్వామిత్రుడు, సత్యకీర్తి, బాలనాగమ్మలో పులిరాజు, మాయలపకీర్ మెప్పించి ప్రముఖుల ప్రశంసలు అందుకున్నారు. అంతేకాకుండా సమాజంలోని సమస్యలను ఎత్తిచూపుతూ రచించిన 'దేవుళ్లు వస్తున్నారు' నాటకంలో రిక్షావాడిగా, 'నవయుగం'లో శాస్త్రిగా, 'ఊబి' నాటకంలో సాబ్‌జాన్‌గా, 'అవధాని'లో అప్పన్నగా, 'నారీమేథం'లో వరదయ్యగా, 'దండోరా'లో కోటిగాడిగా, 'రాముడు-రంగడు'లో కామేశంగా నటించి ప్రజలను ఆలోచింపజేశారు. 33 ఏళ్లుగా నాటకరంగంలో అనేక ప్రశంసలు, అవార్డులు అందుకున్నారు. 2014లో మార్కాపురంలో ఘంటసాల జయంతి సందర్భంగా చాణక్యుడి ఏకపాత్ర అభినయానికి మెచ్చిన న్యాయమూర్తి ప్రభాకర్, ఆర్డీవో రాఘవరావు ఆయనకు సన్మానం చేశారు. ప్రముఖ కవి దేవులపల్లి విశ్వనాథం చేతుల మీదుగా సన్మానం పొందారు.

కళామతల్లి సేవకే అంకితం...

నాకు నాటకరంగం అంటే అమితమైన ఇష్టం. ఒక మంచి విషయాన్ని చెప్పడానికి ఇది చక్కటి వేదిక. అందుకే ఎన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ ఉద్యోగం ద్వారా సంపాదించిన సొమ్ముతో సంస్థను కొనసాగిస్తున్నాను. కనీసం మా నాటక ప్రదర్శనలు చూపి కొందరైనా తమ ఇళ్లలో సమస్యలను పరిష్కరించుకోగలిగితే అంతే చాలు. ఆసక్తి ఉన్న ఎవరైనా నాటకరంగలో రాణించేందుకు నా వంతు సహకారం అందిస్తాను. – నాగశ్రీ


ఆకాశవాణి కేంద్రంలో నిర్వహించిన రాగబంధం నాటకంలో భుజంగరావుగా నాగశ్రీ



ఘంటసాల పాటల పోటీల్లో పాట పాడుతూ...

ఆకలి తీరుస్తున్న అమృతమూర్తి

అనుకోని సంఘటనలు ఆమె జీవితాన్ని నిర్జీవం చేశాయి... రూ.కోట్ల ఆస్తి ఉన్నా సంతృప్తి లేకపోవడంతో పేదలకు సేవ చేయడమే పరమావధిగా తన జీవితాన్ని మార్చుకున్నారు. 'ఆకలి' అన్న మాట వినిపిస్తే వారి కడుపునింపే వరకు ఆమె నెమ్మదించరు. ఈ క్రమంలో నిత్యం వందలమందికి అన్నదానం చేస్తూ... స్థానికంగా ఆకలి తీర్చే అన్నపూర్ణగా పేరు గడించారు మక్కెన పద్మ. అకాల మరణం చెందిన తన భర్త పేరిట విరివిగా సేవా కార్యక్రమాలు చేస్తూ మానవసేవే... మాధవసేవగా జీవితాన్ని కొనసాగిస్తున్నారు. వీటితో పాటు ఖరీదైన వైద్యసేవలు, పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి సాయం, వృద్ధులకు ఆసరాగా నిలుస్తూ ఆపన్నులకు నేనున్నానంటూ చేయూతనందిస్తున్నారు.

– న్యూస్‌టుడే, టంగుటూరు

ఆపన్నులకు నిత్యాన్నదానం
ఏడాదికి ఒకసారి ఉచిత కార్పొరేట్ వైద్య పరీక్షలు
మక్కెన వెంకట కృష్ణారావు ఛారిటబుల్ ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు

అనుకోని దుర్ఘటన...

ఎంతో అన్యోన్యంగా ఉండే మక్కెన కృష్ణారావు, పద్మ దంపతుల జీవితంలో అదో అనుకోని కుదుపు. కృష్ణారావు అనారోగ్యం కారణంగా 2012 సెప్టెంబరులో అకాల మరణం పొందారు. దీంతో పద్మ తీవ్ర నైరాశ్యంలోకి వెళ్లిపోయారు. భర్తలేని జీవితాన్ని ఊహించుకోలేకపోయారు. రూ.కోట్ల ఆస్తున్నా ఆయన్ను కాపాడుకోలేకపోయామన్న బాధ నుంచి ఆమె బయట పడటానికి సేవా కార్యక్రమాల వైపు దృష్టి సారించారు.



ఉచితంగా శుద్ధజలం అందజేస్తున్న దృశ్యం

ట్రస్టు ఏర్పాటు...

భర్త మరణానంతరం 2013లో మక్కెన వెంకట కృష్ణారావు ఛారిటబుల్ ట్రస్టును ఏర్పాటు చేశారు పద్మ. ట్రస్టు ద్వారా నిత్యం వందల మంది అనాథలు, వృద్ధుల ఆకలి తీరుస్తున్నారు. వీటితో పాటు తరచూ వైద్యశిబిరాలు, విద్యార్థులకు సాయం తదితర సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

ఆకలిదప్పులు తీరుస్తూ...

నవమాసాలు పెంచిన తల్లికి, కష్టపడి పెంచి ప్రయోజకులను చేసిన తండ్రికి పిడికెడు అన్నం కూడా పెట్టకుండా భారంగా భావించి ఇంట్లో నుంచి తరిమివేస్తున్న నేటి సమాజంలో తన ఇంటి తలుపు తట్టిన ఆపన్నులందరికీ నిత్యం రెండు పూటల అన్నదానం చేస్తూ వారి ఆకలిని తీరుస్తున్నారు మక్కెన పద్మ. ట్రస్టు ద్వారా ప్రతి రోజు 50 నుంచి 70 మందికి ఉచితంగా భోజనం పెడుతున్నారు. అంతేకాకుండా చలికాలంలో రగ్గులు... వేసవిలో చెప్పులూ ఉచితంగా అందజేస్తున్నారు.

ఉచితంగా కార్పొరేట్ వైద్యం...

ఆగస్టు 1న తన భర్త వెంకట కృష్ణారావు జయంతి సందర్భంగా ప్రతి ఏడాది ఆ రోజు విజయవాడ ఆంధ్రా ఆసుపత్రి సౌజన్యంతో పేదలకు ఉచితంగా కార్పొరేట్ వైద్యసేవలు అందజేస్తున్నారు. ఎంతో ఖరీదైన క్యాన్సర్, గుండె, ఊపిరితిత్తుల పరీక్షలను ఉచితంగా చేయిస్తూ వారి ప్రాణాలను కాపాడుతున్నారు. ఇలా ఇప్పటి వరకు 8,300 మందికి ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించారు.

దాహార్తి తీరుస్తూ...

టంగుటూరు ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ట్రస్టు ద్వారా కుండలు ఏర్పాటు చేసి నిరంతరం శుద్ధజలం అందజేస్తున్నారు. బస్టాండ్‌కు జరుగుమల్లి, టంగుటూరు, కొండపి మండలాల్లోని పలు గ్రామాల నుంచి ప్రజలు, ప్రయాణికులు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. ఈ నేపథ్యంలో వారికి నిత్యం శుద్ధజలాన్ని అందుబాటులో ఉంచుతున్నారు. అదే విధంగా టంగుటూరు పంచాయతీలో నీటి సమస్య ఏర్పడిన ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా శుద్ధజలాన్ని ఉచితంగా అందజేస్తున్నారు. పంచాయతీ కార్యాలయ ఆవరణలో ట్రస్టు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ సుజల స్రవంతి ఏర్పాటు చేసి రూ.2కే 20 లీటర్ల శుద్ధజలాన్ని పంపిణీ చేస్తున్నారు.


ఇటీవల నిర్వహించిన వైద్యశిబిరంలో పాల్గొన్న ఎస్పీ ఏసుబాబు, కలెక్టర్ వినయ్‌చంద్

మరిన్ని కార్యక్రమాలివే...

బుడబుక్కలపాలెంలో 60 మందికి ఇళ్ల స్థలాలు పంపిణీ చేశారు. నవ్యాంధ్ర నిర్మాణంలో భాగంగా రూ.లక్ష విరాళాన్ని అందజేశారు. ఒంగోలు సమీపంలో నిర్మించిన కాకతీయ వృద్ధాశ్రమానికి రూ.మూడు లక్షలు సాయమందించారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా చెత్త సేకరణకు టంగుటూరు పంచాయతీకి అయిదు రిక్షాలను అందజేశారు. కొండపి రోడ్డులో డివైడర్ల మధ్యలో చెట్లు నాటించి వాటి సంరక్షణకు రూ.రెండు లక్షలు వ్యయంతో ఇరువైపులా గ్రిల్స్‌ను ఏర్పాటు చేశారు. అదేవిధంగా రూ.లక్షతో ట్రీగార్డ్స్ కూడా ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇలా సేవా కార్యక్రమమేదనా ట్రస్టు ద్వారా తమ వంతు సహకారం అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.


విద్యార్థినులకు దుస్తులు పంపిణీ చేస్తున్న మక్కెన పద్మ

విద్యార్థులకు ప్రోత్సాహకాలు

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల దాహార్తి తీర్చడం కోసం ఫ్రిజ్‌ను అందజేశారు. అదే విధంగా పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు, సైన్సు, గణితంలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఏటా రూ.అయిదు వేలు చొప్పున ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్నారు. అంతేకాకుండా పాఠశాల ఆవరణలో రూ.మూడు లక్షలతో సైకిల్‌షెడ్డు నిర్మించారు. విద్యార్థులకు కావాల్సిన క్రీడా సామగ్రినీ అందజేస్తున్నారు. టంగుటూరు పంచాయతీ ఆవరణలో ప్రతి నెల 1 నుంచి 5వ తేదీ వరకు ఫించన్‌దారుల తాకిడి అధికంగా ఉంటుంది. ఆ సమయంలో వారు తాగునీరు అందక నానా పాట్లు పడుతుంటారు. ఈ విషయం తెలిసి ట్రస్టు ద్వారా రూ.40 వేలు వెచ్చించి మంచినీటి ఫ్రిజ్ ఏర్పాటు చేశారు.

తెగుళ్ల గుట్టు రట్టు

అన్నదాతకు అందుబాటులో 'ప్లాంటిక్స్' యాప్
దేశంలో మొదటిసారిగా తెలుగులో సమాచారం
అండగా నిలుస్తున్న ఇక్రిశాట్

మారుతున్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో పంటలకు తెగుళ్ల బెడద ఎక్కువగా ఉంటోంది. పంటకు రైతు వెచ్చించే ఖర్చులో పురుగుమందులదే సింహభాగం. పంటలో తెగులు కనిపిస్తే చాలు ఏ మందులు పిచికారీ చేయాలో అర్థంకాక అన్నదాతలు ఆందోళన చెందుతుంటారు. దీంతో పంటలు పరిశీలించకుండానే వ్యాపారులు చెప్పిందే వేదంగా పురుగుమందులు వాడేస్తున్నారు. వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు వచ్చి పంటను పరిశీలించేలోపే జరగాల్సిన నష్టం జరిగిపోతోంది. ఇలాంటి దీర్ఘకాలికంగా ఉన్న ఇబ్బందులు తీర్చేందుకు ప్రత్యేకంగా తెగుళ్ల నివారణలు సూచించేందుకు మొబైల్ యాప్ ఇటీవల అందుబాటులోకి వచ్చింది. అదే ప్లాంటిక్స్(పీఎల్ఏఎన్‌టిఐఎక్స్) యాప్. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులకు ఎంతగానో ఉపయోగపడే ఈ యాప్ గురించి సమగ్ర కథనం...

– న్యూస్‌టుడే, యర్రగొండపాలెం



మారుతున్న ఆధునిక ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానం కొత్తపుంతలు తొక్కుతోంది. ప్రతివారి దగ్గర ఆండ్రాయిడ్ ఫోన్లు అందుబాటులోకి వచ్చేశాయి. ఓ ప్రైవేటు మొబైల్ కంపెనీ సర్వే ప్రకారం ప్రస్తుతం 10 శాతం రైతుల వద్ద స్మార్ట్‌ఫోన్లు ఉన్నాయి. ఇలాంటి వారికి ఈ యాప్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఇప్పటికే లక్ష మందికిపైగా దీన్ని డౌన్‌లోడ్ చేసుకున్నారు.

జర్మనీ శాస్త్రవేత్తల కృషితో...

ఈ యాప్‌ను జర్మన్ శాస్త్రవేత్తలు ఆవిష్కరించి అక్కడ మంచి ఫలితాలు సాధించారు. దీంతో మనదేశంలోనూ అందుబాటులోకి తెచ్చేందుకు ఇక్రిశాట్ అధికారులు వారితో ఒప్పందం చేసుకున్నారు. మొదటగా హిందీ భాషలో అందుబాటులోకి రాగా రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయశాఖ చొరవతో ఈ ఏడాది జూన్ నుంచి తెలుగు భాషలో లభ్యమవుతోంది. ప్రపంచం మొత్తం మీద డచ్, ఇంగ్లీష్, ఫ్రెంచ్, పోర్చుగీచు, హిందీ, తెలుగు భాషల్లో మాత్రమే ఈ యాప్ అందుబాటులో ఉండడం గమనార్హం.

నిముషాల్లో సమాచారం...

ఆండ్రాయిడ్ వర్షన్‌లోని ఈ యాప్‌ను గూగుల్ ప్లేస్టోర్ నుంచి ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మొబైల్ నంబర్‌తో రిజిస్టర్ చేసుకుని లాగిన్ అవ్వాలి. తర్వాత పంటల వారీగా ఆప్షన్లు కనిపిస్తాయి. ఏ పంటపై తెగుళ్ల సమాచారం కావాలో ఆ పంట ఐకాన్‌పై క్లిక్ చేస్తే కెమెరా తెరచుకుంటుంది. చెట్టుకు తెగులు ఉన్న చోట ఫోటో తీసి అప్‌లోడ్ చేస్తే కొద్దిసేపటికే ఆ తెగులుకు సంబంధించిన వివరాలు, లక్షణాలు, పిచికారీ చేయాల్సిన మందుల వివరాలతో శాస్త్రవేత్తలు గానీ, అనుభజ్ఞులైన రైతుల నుంచి కానీ సమాచారం వస్తుంది. సూచించిన మందులు తెచ్చుకుని పిచికారీ చేసుకుంటే సరిపోతుంది. ఎంత మోతాదులో వాడాలో కూడా వివరాల్లో ఉంటుంది. దీనికి అంతర్జాల సదుపాయం తప్పనిసరిగా ఉండాలి. ప్రస్తుతం అరటి, కంది, గోధుమ, చిక్కుడు, టమాట, దానిమ్మ, పత్తి, బంగాళాదుంప, బొప్పాయి, మామిడి, పెసలు, మినుములు, మిర్చి, మొక్కజొన్న, వంకాయ, వరి, సెనగ, సోయాబీన్ వంటి 18 రకాల పంటలకు సంబంధించి ఐకాన్‌లు అందుబాటులో ఉన్నాయి. 'ఇతర పంటలు' అనే ఐకాన్‌ను ఎంచుకుంటే మిగతా పంటలకు సంబంధించిన సమాచారం తెలుసుకోవచ్చు.

తెగుళ్ల గ్రంథాలయం...

ఈ యాప్‌లో ప్రత్యేకంగా తెగుళ్లకు సంబంధించిన గ్రంథాలయం ఉంది. వందల రకాల తెగుళ్లు, వాటి లక్షణాలు, నివారణ చర్యలు, తీసుకోవాల్సి జాగ్రత్తలు చిత్రాలతో సహా అందుబాటులో ఉన్నాయి. ఒకవేళ అంతర్జాలం లేకపోయినా ఈ సమాచారం చూసుకునేందుకు వీలుంది. తెగుళ్లకు సంబంధించి మనం తీసిన చిత్రాలు, మన అనుభవాలు, సమాధానాలు మన ఖాతాలో నిక్షిప్తం అవుతాయి.



తెగుళ్ల సమాచారంతో అందుబాటులో ఉన్న గ్రంథాలయం

జీపీఎస్ సహకారంతో వాతావరణ సూచనలు

వాతావరణ పరిస్థితులు, గాలిలో తేమ, వర్షపాతం, ఉష్ణోగ్రత, గాలి వేగం తదితర విషయాలు తెసుకునేందుకు ఆప్షన్లు పెట్టారు. మొబైల్‌లో జీపీఎస్ ఆప్షన్ ఆన్ చేస్తే ఆ ప్రాంతానికి సంబంధించిన వాతావరణ సమాచారం తెలుస్తుంది. ఇప్పటికే కొన్ని జిల్లాలో ఎంపీఈవోలు, ఏఈవోలకు యాప్ వినియోగం, రైతులకు దరిచేర్చడంపై శిక్షణ తరగతులు కూడా ఇచ్చింది. తెలుగుభాషలోనే ఉండటంతో అరకొరగా చదువుకున్న అన్నదాతలకు సైతం సులభంగా అర్థమయ్యేలా సమాచారం లభిస్తోంది.

తెలుగులో ఉండటం అత్యంత ఉపయోగకరం

వ్యవసాయానికి సంబంధించి అనేక యాప్‌లు అందుబాటులో ఉన్నాయి. కాని తెలుగులో సమాచారమున్న యాప్ ఇదొక్కటే కావడం రైతులకు ఉపయోగపడే అంశం. అన్ని రకాల తెగుళ్లకు సంబంధించి సమాచారం ఉంది. రైతు తన పొలంలో తెగులు సోకిన పంటలో ఫోటో తీసి అప్‌లోడ్ చేస్తే దానికి సంబంధించిన నివారణ చర్యలు సూచిస్తూ సమాచారం వస్తుంది. స్మార్ట్‌ఫోన్లున్న రైతులు, వారి పిల్లలు ఈ యాప్ ద్వారా సొంతంగా నివారణ చర్యలు చేపట్టవచ్చు.

– యు.వసంతరావు, వ్యవసాయాధికారి


తెగుళ్లను యాప్‌ద్వారా ఇలా ఫోటోతీయాలి



సూర్యాస్తమయం స్వర్ణకాంతులమయం

ఆకాశం... స్వర్ణకాంతులు విరజిమ్మింది. యుద్ధం జరిగిన అనంతరం రణరంగం ఎర్రటి వర్ణంగా మారిన మాదిరి మంగళవారం గగనతలం భిన్నరంగుల్లో దర్శనమిచ్చింది. మంగళవారం సాయంత్రం 6.30 గంటల సమయంలో త్రిపురాంతకంలోని పడమటి కొండల్లో ఈ చిత్రం ఆవిష్కృతమైంది. - న్యూస్‌టుడే, త్రిపురాంతకం

హాయ్! బుజ్జీ!!



2034లో మీ దగ్గరా చూడొచ్చు!

హాయ్... సూర్యుడు గారూ! నాపేరు కిట్టూ! హాయ్‌బుజ్జీ తరఫున మిమ్మల్ని సరదాగా పలకరిద్దామని వచ్చా. 'నా గురించి తెలియనిదేముందబ్బా?' అనుకుంటున్నారేమో కానీ మరేమీ లేదు.. రెండు మూడు రోజులుగా అంతా మీ సంగతులే మాట్లాడుతున్నారు... అమెరికాలో, ప్రసార మాధ్యమాల్లో సంపూర్ణ సూర్యగ్రహణం అంటూ హల్‌చల్ నడిచింది. అవునుగానీ ఇంతకీ మీరు మా దగ్గర ఇలా ఎప్పుడు కనిపిస్తారేంటి?

నన్ను కలవడానికి వచ్చినందుకు చాలా సంతోషం కిట్టూ. మీ దగ్గర నా సంపూర్ణ సూర్యగ్రహణం చూడాలంటే 2034 వరకు ఆగాల్సిందే. లేదంటే 2019లో దక్షిణ అమెరికా దేశాల దగ్గర కనిపిస్తానిలా. అప్పటిలోగా నా గ్రహణం గురించి మీ శాస్త్రవేత్తలేమైనా కొత్త విషయాలు తెలుసుకుంటారేమో చూద్దాం.

అవును నాకూ ఉత్సాహంగానే ఉంది. అది సరే... మరి ఇప్పటి సూర్యగ్రహణం సంగతులు ఏంటి?

ఆ విషయానికే వస్తున్నా. కానీ ఇంకాస్త దూరంగా నిలబడు! లేదంటే నా వేడిని తట్టుకోలేవు. భూమికీ, నాకూ మధ్య చంద్రుడు వచ్చినప్పుడు, మీ భూమిపై కొంత భాగంలో నేను కనిపించను. దాన్నే సూర్యగ్రహణం అంటారని వినే ఉంటావుగా. అత్యంత ప్రకాశవంతంగా వెలిగే నేను చంద్రుడి ఛాయ వల్ల ఒక సన్నటి అంచులా కనిపిస్తా. అప్పుడు ఆ ప్రదేశంలో మాత్రం సూర్యగ్రహణం కనిపిస్తుంది. ఇప్పుడు అమెరికాలో జరిగింది అచ్చంగా ఇదేనన్నమాట.

అయితే ఈసారి వచ్చిన సంపూర్ణ గ్రహణం దాదాపు 99 ఏళ్ల తర్వాత ఏర్పడిందటగా. పసిఫిక్ తీర ప్రాంతం నుంచి అట్లాంటిక్ తీరం వరకు మీ గ్రహణం వల్ల చీకటి పడటం చాలా అరుదైన విషయమంటూ మా శాస్త్రవేత్తలూ చెబుతున్నారు. ఎప్పుడో 1918లో ఇలాంటి గ్రహణం కనిపించిందట. మళ్లీ ఇన్నాళ్లకు ఇలా. అందుకే దీనికి 'గ్రేట్ అమెరికన్ ఎక్లిప్స్' అంటూ పేరూ పెట్టేశారు.

అవును కిట్టూ. అమెరికా ఒరెగాన్ నుంచి దక్షిణ కరోలినా వరకు 14 రాష్ట్రాల మీదుగా 98 కిలోమీటర్ల నుంచి 113 కిలోమీటర్ల మేర నాకు చంద్రుడు అడ్డొచ్చాడు. ఈ తతంగమంతా 2 గంటల 40 నిమిషాల పాటు జరిగింది. అందుకే ఆ ప్రాంతమంతా పట్టపగలే రెండు మూడు నిమిషాలు చీకటయ్యింది. అప్పుడు నా గ్రహణాన్ని చూడ్డానికి భారీ ఏర్పాట్లే జరిగాయనుకుంటా!

అవునవును. సోమవారం అమెరికాలో అన్ని చోట్లా ఒకటే సందడి. అమెరికాలో కొన్ని చోట్ల పాక్షికంగా కనిపిస్తే కొన్ని రాష్ట్రాల్లో మాత్రం సంపూర్ణంగా గ్రహణం కనిపించింది. నేను నేరుగా చూడలేదు కానీ నాసా వాళ్లు అందించిన ప్రత్యేక ప్రసారాల్లో చూశా. విద్యార్థులకు అంతరిక్షం విషయాలు పుస్తకాల్లోనే తప్ప నిజంగా చూపించడానికి కుదరదు కదా. కానీ ఈ సందర్భంగా ఆరిజోనా స్టేట్ యూనివర్సిటీ, నేషనల్ ఇన్‌ఫార్మల్ స్టెమ్ ఎడ్యుకేషన్ నెట్‌వర్క్ లాంటివి పిల్లల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. కళ్లకు హాని జరగకుండా ఉండేందుకు కళ్లజోళ్లు ఇచ్చి నేరుగా సూర్యగ్రహణాన్ని దగ్గరుండి చూపించాయి. కొన్ని మ్యూజియాల్లో వారి కోసం గ్రహణంపై తరగతులు నిర్వహించాయి. టెలిస్కోపులిచ్చి, దాంట్లోంచి గ్రహణాన్ని చూపిస్తూ వివరాలు చెప్పుకొచ్చాయి. ఇదంతా భలేగా సాగిపోయింది.

శాస్త్రవేత్తలు కూడా చాలా ఆసక్తి చూపినట్టున్నారే!

అవును మరి. అమెరికా అంతరిక్ష పరిశోధనా కేంద్రం నాసా వారైతే మరీనూ. ఏదో రాకెట్ ప్రయోగానికి కౌంట్‌డౌన్ పెట్టినట్లు మీ గ్రహణానికీ పెట్టి ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఇక చాలామంది శాస్త్రవేత్తలైతే ఆ సమయంలో మిమ్మల్నీ, చంద్రుడినీ టెలిస్కోపుల ద్వారా ఎంతో పరీక్షగా చూశారు. దాన్నుంచి వాళ్లు నేర్చుకునే విషయాలు మీపై చేసే పరిశోధనల్లో ఎంతో ఉపయోగపడతాయని చెబుతున్నారు వాళ్లు.

మరో విషయం చెప్పడం మరిచా. మీ గ్రహణాన్ని నేల మీద నుంచే కాదు. విమానాల్లోంచి, సముద్రంలో ఓడల మీద నుంచి కూడా చూశారు కొంత మంది. ఇక వస్తా సూర్యుడు గారూ! ఈ కబుర్లన్నీ మా వాళ్లకీ చెప్పాలి కదా!

సరే కిట్టూ. బైబై మరి!

అందం చూసే కళ్లలో ఉండదు, సాయం చేసే చేతుల్లో ఉంటుంది

- అబ్దుల్ కలాం

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

Protection = రక్షణ

మనోజ్ఞం = అందం

నవ్వుల జల్లులు!

టీచర్: కళ్లు, ముక్కు, చెవులు ఎందుకు ఉపయోగపడతాయి?

బిట్టు: కళ్లద్దాలు పెట్టుకోవడానికి టీచర్!

- జి. వెంకట రమణ, తూర్పునాయుడుపాలెం

టీచర్: రాముా! పిల్లుల జాతికి చెందిన జంతువుల పేర్లు చెప్పు?

రాము: తల్లి పిల్లి, తండ్రి పిల్లి, పిల్లి పిల్లలు టీచర్!

- పి. నారాయణ, అనంతపురం

ప్రశ్నలోనే సమాధానం!

ఇక్కడున్న ఆంగ్ల పదాల్లోనే దాని పక్కనున్న తెలుగు పదాల సమానార్థకాలు ఉన్నాయి. అవేంటో కనిపెట్టండి.

1. Boxలో ఎద్దు
2. Beateలో తిను
3. Teamలో తేనీరు
4. Stageలో వయసు
5. Priceలో మంచు
6. Parteలో కళ
7. Phoneలో ఒకటి
8. Earthలో చెవి

- ఎస్. మణెమ్మ, కాజీపేట

పట్టికలో పదాలు

P	F	I	E	S	P	D	T	B	N	L	P
C	E	T	U	J	T	H	R	I	I	N	Q
J	K	N	A	R	D	H	A	E	B	H	J
H	E	F	M	S	A	T	U	R	N	B	I
V	I	M	M	L	F	N	E	M	A	U	I
Y	G	F	E	N	O	T	U	H	N	Z	K
U	I	I	R	E	I	W	T	S	P	M	G
M	S	Q	C	P	H	C	R	W	M	E	F
A	P	L	U	T	O	A	M	S	E	L	A
S	O	J	R	U	M	M	D	E	A	R	M
D	I	A	Y	N	R	X	H	G	M	D	X
R	E	E	P	E	O	F	B	N	H	O	O

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

MERCURY, VENUS, EARTH, MARS, JUPITER, SATURN, URANUS, NEPTUNE

చుక్కలు కలపండి



చిలిపి ప్రశ్న

నూతిలో ఉన్న పది కప్పల్లో తొమ్మిది చచ్చిపోతే ఇంక ఎన్ని ఉంటాయి?

- జి. రమేష్, పెనుబర్తి

జవాబులు: బొమ్మలో ఉన్నవే: Xantus, Xerus, Xray, Xiphias, X ray fish చిలిపి ప్రశ్న: పది అలాగే ఉంటాయి! ప్రశ్నలోనే సమాధానం: 1. Ox 2. Eat 3. Tea 4. Age 5. Ice 6. Art 7. One 8. Ear

---



బొమ్మలో ఉన్నవే

బొమ్మలో X ఆంగ్ల అక్షరంతో మొదలయ్యే అంశాలున్నాయి. అవేంటో పట్టుకుని గదుల్లో రాయగలరా?

X

మౌనమేల నాయకా!

(మొదటిపేజీ తరువాయి)

నడిపిస్తూ, విచారణను తప్పుదోవ పట్టిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటి వరకు మూడుసార్లు విచారణ జరిగింది. చివరిసారి మాత్రమే సర్పంచి, తహసీల్దారు రమణారావు హాజరయ్యారు. దీనికి ముందే వారు తగిన ఆధారాలు సిద్ధం చేసుకుని వచ్చారు. చెక్కులు అందించిన వ్యక్తి మాత్రం ఇప్పటికీ విచారణకు హాజరు కాలేదు. దీని కంటే ప్రభుత్వ భూములను ఎకరం రూ. లక్ష చొప్పున అమ్ముకానికి పాల్పడిన అక్రమాలు తీవ్రమైనవి. ఇది దాదాపు 500 ఎకరాల మేర జరిగి ఉంటుందని అనధికారిక సమాచారం. ఈ వ్యవహారాల విచారణల్లో అధికారులకు చిక్కులు తప్పడం లేదు. రికార్డులు అందుబాటులో లేకపోవడం, వెబ్‌ల్యాండ్‌లో కూడా మార్పులు భారీగా జరగడంతో విచారణ ఆలస్యమవుతోంది. దాదాపు 160 సర్వే సంఖ్యలకు చెందిన రికార్డులు మాయమయ్యాయి. ఇవి ఉంటే, వీటి ఆధారంగా వెబ్‌ల్యాండ్‌లో వెతికితేనే అసలు విషయం బయటకు వచ్చేది. మరోవైపు ఈ అక్రమాల వ్యవహారంపై ఉన్నత స్థాయిలో విచారణ జరగాలంటూ కొందరు పిటిషన్ దాఖలు చేసేందుకు సిద్ధమవుతున్నారు. నాగులుప్పలపాడు ప్రాంతానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఈ అక్రమాలపై ప్రాథమికంగా ఆధారాలు సేకరించినట్లు తెలుస్తోంది. వాటి ఆధారంగా కోర్టును ఆశ్రయించి, ఉన్నతస్థాయి విచారణ చేయాల్సిందిగా కోరేందుకు సిద్ధమవుతున్నారు.

ప్రభుత్వ భూములు పట్టడం లేదు...!

జిల్లాలో 11 లక్షల ఎకరాలకు పైగా ప్రభుత్వ భూములు ఉన్నాయి. పశ్చిమ ప్రకాశంలో నీటి వసతి లేని, బీడువారిన భూములే దాదాపు 8 లక్షల ఎకరాలు ఉంటాయని అంచనా. ఒంగోలు, కొత్తపట్నం, నాగులుప్పలపాడు, చినగంజాం ప్రాంతాల్లోని తీరప్రాంత భూములే కాస్త ఉపయోగపడతాయి. పారిశ్రామికంగానూ ఈ భూములే ఆధారంగా మారనున్నాయి. అటువంటి చోట వందలాది ఎకరాల భూమి అన్యాక్రాంతమవుతుంటే పాలకులు తమకు పట్టనట్లు వ్యవహరించడంపై విమర్శలు వస్తున్నాయి. ఈ భూముల వ్యవహారంలో మూడు నెలల కిందట ఓ నియోజకవర్గస్థాయి నాయకుడి వద్ద పలు పంచాయతీలు జరిగాయి. మరో ఇద్దరు కీలక నాయకుల వద్ద చర్చలు జరిపారు. స్థానిక ప్రజాప్రతినిధి మధ్యవర్తిగా రెవెన్యూ అధికారితో కలిసి కీలకమైన నేతలతో సంప్రదింపులు జరిపారు. తద్వారా కీలకమైన నేతల భరోసాతోనే ఈ అక్రమాలకు పాల్పడ్డారు. కానీ స్థానికులే కొందరు తిరుగుబాటు చేయడం, ఒక్కొక్కటిగా అక్రమాలు బయటకు రావడంతో ఇప్పుడు కీలక నేతలు ఎటూ తేల్చుకోలేని స్థితిలో ఉన్నారు. గడచిన నెల రోజులుగా తీవ్రమైన చర్చ జరుగుతున్నా ఆ నాయకులు నోరు మెదపడం లేదు.

పోరాటాలకు సిద్ధం

నాగులుప్పలపాడు మండలంలో జరిగిన భూ అక్రమాలపై పోరాటాలకు సిద్ధమవుతున్నాం. కనపర్తిలో అక్రమాలపై మా బృందం ఇప్పటికే అధ్యయనం చేసింది. అక్కడ అధికారుల తప్పులను కప్పిపుచ్చేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారు. వేల ఎకరాల్లో కుంభకోణం జరిగింది. రూ. కోట్లలో నగదు చేతులు మారింది. ప్రభుత్వం దృష్టి పెట్టి విచారణ జరపాలి.

– పి.ఆంజనేయులు, సీపీఎం జిల్లా కార్యదర్శి

ఎంతవరకైనా వెళతాను

కనపర్తిలో జరిగిన భూ అక్రమాలపై సమగ్ర విచారణ జరపాల్సి ఉంది. నేను దీనిపై ఇప్పటికే జేసీని, కలెక్టరును కలిసి మాట్లాడాను. విచారణ దశలో ఉందని చెప్పారు. విచారణలో ఏమైనా తేడాలు జరిగితే ఎంత వరకైనా ఈ విషయాన్ని తీసుకువెళతాను. విశాఖ భూ కుంభకోణాన్ని మించి జిల్లాలో జరుగుతున్నాయి. ప్రత్యేక బృందంతో దర్యాప్తు చేయిస్తే ఎవరెవరు ఉన్నారో బయటకు వస్తుంది. విచారణ నివేదిక చూసుకుని దీనిపై పోరాటం మొదలుపెడతాను.

– ఆదిమూలపు సురేష్, ఎమ్మెల్యే, వైకాపా

విచారణ సమగ్రంగా జరగాల్సిందే

జిల్లాలోని ఇతర ప్రదేశాల కంటే కనపర్తిలో ప్రత్యేకమైన భూములు ఉన్నాయి. వాటిని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అధికారులు లోతుగా విచారణ జరపాలి. ముఖ్యంగా గడచిన మూడేళ్లలో జరిగిన లావాదేవీలపై నిశిత పరిశీలన చేయాల్సి ఉంది. పేదలకు అన్యాయం జరగకూడదు. ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాలి. అందుకు ప్రభుత్వపరంగా లోతైన విచారణ అవసరం.

– విజయ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే, తెదేపా

థలసేమియా బాధితులకు ఊరట

(మొదటిపేజీ తరువాయి)

కూడా ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. జిల్లాలో థలసేమియా బాటు సికెల్‌సెల్ ఎనీమియా, హీమోఫీలియా వ్యాధిగ్రస్తులకు కూడా ఇక్కడ ఉచితంగా సేవలందిస్తామన్నారు. దీని కోసం 24 గంటలూ అందుబాటులో ఉండే వైద్యులు, సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. ప్రతి రోగికి గుర్తింపుకార్డునిచ్చి వారికి నిర్ణయించిన తేదీల్లో రక్తం ఎక్కిస్తామన్నారు. రోగి పరిస్థితిని బట్టి వారంలో వారానికి ఒకసారి రక్తం ఎక్కించాల్సి ఉంటుందన్నారు. ఈ రోగులకు రక్తం గడ్డకట్టే స్వభావం ఉంటుందని, దానివల్ల ప్రాణహాని కలుగుతుందన్నారు. సకాలంలో కొత్త రక్తం ఎక్కించడం ద్వారా జీవితాన్ని కాపాడవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ సూపరింటెండెంట్ రాజేశ్వరరావు, ఆర్ఎంఓ కేసీటీ నాయక్, చిన్నపిల్లల విభాగం హెచ్ఓడీ రవీంద్రనాథ్ రెడ్డి, ఎన్టీఆర్ వైద్యసేవ మేనేజర్ నవీన్‌లు పాల్గొన్నారు.

పెద్దచెరువు పరిరక్షణకు చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

హైకోర్టును ఆశ్రయించారు. పిటిషనర్ తరఫు న్యాయవాది శ్రీధర్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. చెరువు భూములను ఆక్రమించుకొని సాగు చేస్తున్నవారిని ఖాళీ చేయించాలని గ్రామపంచాయతీ తీర్మానం చేసిందన్నారు. ఆ చెరువుకు హద్దులు నిర్ణయిస్తూ అధికారులు ఇటీవల కట్టలను ఏర్పాటు చేశారన్నారు. వాటిని చదును చేసి చెరువు భూముల్ని మళ్లీ ఆక్రమించేందుకు కొందరు యత్నం చేస్తున్నారని కోర్టు దృష్టికి తెచ్చారు. ఆ వివరాల్ని పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం.. చెరువు భూముల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.

సీనరేజీ నిధులపై వివాదం

(మొదటిపేజీ తరువాయి)

గ్రామాల సర్పంచులు, స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

మూడు గ్రామాల్లో కుంటుపడిన అభివృద్ధి...

మండలంలో గ్రానైట్ క్వారీల నుంచి వచ్చే నగదు ఆగిపోవడంతో మల్లాయపాలెం, నక్కబొక్కలపాడు, కె.రాజుపాలెం గ్రామాల్లో అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయింది. తరచూ వచ్చే నిధులతో గ్రామంలో కార్యకలాపాలు, పలు పనులకు ఆమోదం తెలిపారు. తాజాగా ఈ నిధులు నిలిచిపోవడంతో పనులు సాగడంలేదు. ఇతరత్రా ఆదాయ మార్గాలు లేకపోవడంతో ఈ మూడు గ్రామాలకూ సీనరేజి నిధులే ఆసరాగా ఉండేవి. ఈ నిధులు రాకపోవడం, మరోవైపు చెల్లించాల్సిన బిల్లులు బకాయి పడడంతో ఈ గ్రామాల్లో ఆందోళన మొదలై వివాదం పెద్దల వద్దకు చేరింది. పదేళ్లలో సక్రమంగా జరిగిన నిధుల పంపిణీని అసలు ఎందుకు మార్చాల్సి వచ్చిందంటూ సర్పంచులు ప్రశ్నిస్తున్నారు.

గనుల శాఖ నివేదిక ఆధారంగానే...

క్వారీల నిధులు ఇన్నాళ్లు నాలుగు గ్రామాలు పంచుకునేవి. ఇటీవల కొణిదెన గ్రామ సర్పంచి ఈ నిధుల వ్యవహారంలో రాతపూర్వకంగా తమ రెవెన్యూ పరిధిలో క్వారీల ఆదాయం తమకు చెందాలంటూ ఫిర్యాదు చేశారు. దీనిపై గనుల శాఖ ఏడీ విచారణ జరిపి మాకు నివేదిక అందించారు. తద్వారా నిధులు ఆ పంచాయతీ ఖాతాకు చెల్లించాం. బల్లికురవ మండలంలో ఉన్న గ్రానైట్ క్వారీల నుంచి వచ్చే ఆదాయాన్ని గత పదేళ్ల నుంచీ నాలుగు గ్రామపంచాయితీలకు మళ్లిస్తున్నాం.

–డీపీవో, ఎన్.వి.వి.ఎస్.ప్రసాద్

సర్కారీ భూమిలో సాగు బాగోతం



రాళ్లగుట్టలో ఆక్రమణదారుడు వేసిన పైపులైన్లు

(మొదటిపేజీ తరువాయి)

గ్రామ సమీపంలో ఉంది. గడికోటలో ఓ ప్రయివేటు విద్యాసంస్థ నడుపుతున్న వ్యక్తి మేతబీడు ప్రభుత్వ స్థలంలో ఉన్న చెట్లను యంత్రాలతో తొలగించి సుమారు 50 ఎకరాలకు పైగా చదును చేశారు. అంతటితో ఆగకుండా జామాయిల్ మొక్కలు తెప్పించి ఆ భూమిలో నాటారు. విద్యాసంస్థ నడుపుతున్న వ్యక్తిని ముందుకు పెట్టి ఆ ప్రాంత అధికార పార్టీ నాయకులే కథ నడిపిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. గడికోట గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఇటీవల స్వయంగా తహసీల్దారును కలిసి, ఈ ఆక్రమణపై ఫిర్యాదు చేసినా చర్యలు లేవు. గడికోట రెవెన్యూ పరిధిలోని దేవనగరం గ్రామంలోని స్వామిచెరువు పైన ఉన్న సర్వే నెంబరు 713లో 44.41 ఎకరాల రాళ్లగుట్ట ఉంది. సుమారు రెండు నెలల క్రితం గ్రామానికి చెందిన ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులు ఇందులోని కంపచెట్లను తొలగించారు. యంత్రంతో చదును చేయించి డీప్‌బోరు కూడా వేశారు. అందులో బత్తాయి మొక్కలు నాటి డ్రిప్‌పైపులు వేసి ఇప్పటికీ నీటి తడులు అందజేస్తున్నారు. దీనిపై గ్రామానికి చెందిన ఎస్సీలు స్వయంగా తహసీల్దారుకు ఫిర్యాదు చేశారు. ఆ ప్రాంతాన్ని పరిశీలించిన రెవెన్యూ అధికారులు పైపులైన్‌ను తొలగించేందుకు సిద్ధమై... రాజకీయ నాయకుల ఒత్తిడితో మిన్నకుండిపోయారు. గడికోట రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబరు 377/1లో 103.36 ఎకరాలు, సర్వే నెంబరు 713లో 44.41 ఎకరాలు మేతబీడు పోర్టల్‌లో, రెవెన్యూ రికార్డుల్లో ప్రభుత్వ భూములుగా నమోదై ఉన్నాయి.

అధికారుల మౌనముద్ర



రాళ్లగుట్టను ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులు ఆక్రమించారని నేను తహసీల్దారుకు ఫిర్యాదు చేశాను. స్వయంగా రాళ్లగుట్టను పరిశీలించిన తహసీల్దార్ జి.విజయలక్ష్మి అక్కడ వేసిన డ్రిప్ పైపులను తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. సిబ్బంది పైపులైను తొలగించి కార్యాలయానికి తరలించే సమయంలో ఫోన్ రావడంతో చర్యలు తీసుకోకుండా వెళ్లిపోయారు. గిద్దలూరులో గత నెల 21వ తేదీన ఆర్డీవో అధ్యక్షతన జరిగిన రైతుల సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమంలో ఫిర్యాదు చేసినా, అక్రమార్కులపై చర్యలు తీసుకోలేదు.

–గుర్రాల చంద్రశేఖర్, దేవనగరం

మా దృష్టికి రాలేదు

గిద్దలూరు మండలం గడికోట రెవెన్యూ పరిధిలోని మేతబీడును ఆక్రమించి జామాయిల్ సాగు చేస్తున్నట్లు గ్రామానికి చెందిన వ్యక్తి చేసిన ఫిర్యాదుపై ఏ చర్యలు తీసుకున్నారని తహసీల్దారు జి.విజయలక్ష్మిని 'న్యూస్‌టుడే' వివరణ కోరగా తనకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఆమె చెప్పడం గమనార్హం. తనకు వీఆర్వోల వద్ద నుంచి ఎటువంటి ఫిర్యాదు అందలేదని, మేతబీడు ఆక్రమణలకు గురైతే చర్యలు చేపడతామని తెలిపారు. సర్వే నెంబరు 713లో 44.41 ఎకరాల రాళ్లగుట్టను ఆక్రమించి బత్తాయి మొక్కలు నాటడంపై వివరణ కోరగా ఆక్రమణలకు గురైతే చర్యలు తీసుకుంటామంటూ ముక్తుబడిగా సమాధానమిచ్చారు.

–జి.విజయలక్ష్మి, తహసీల్దారు, గిద్దలూరు

కొనుగోళ్లలో అక్రమాలను అరికట్టండి



గుంటూరులో మార్కెటింగ్‌శాఖ కమిషనర్‌కు సమస్యలు వివరిస్తున్న రైతు నాయకులు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: సుబాబుల్, జామాయిల్ కర్ర కొనుగోలులో అక్రమాలు అరికట్టాలని కోరుతూ మంగళవారం జిల్లాకు చెందిన రైతు సంఘాల ప్రతినిధులు మార్కెటింగ్‌శాఖ కమిషనర్ శ్యామ్యూల్ ఆనంద్ కుమార్‌ను గుంటూరులో కలిసి వినతిపత్రం సమర్పించారు. జిల్లాలో 143 జీవో ఆధారంగా ధరలు నిర్ణయించారేగానీ, రైతు సంఘాలతో ఒక్క సమీక్షా సమావేశం కూడా నిర్వహించలేదని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. వ్యాపారుల మాయాజాలం వల్ల రైతులు దోపిడీకి గురవుతున్నారని, కొనుగోళ్లపై పర్యవేక్షణ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రైవేటు వ్యాపారులను కూడా కొనుగోలుకు అనుమతించి.. మొత్తం కొనుగోళ్లపై మార్కెటింగ్‌శాఖ పర్యవేక్షణ ఉండాలని కోరారు. ఏ జిల్లాలో కూడా లేని నిబంధనను ప్రకాశం జిల్లాలో అమలు చేస్తున్నారని, యూకలిప్టస్ కర్రకు తాట తీసి తీసుకురావాలని నిబంధన పెట్టడం సరికాదని అన్నారు. కమిషనర్‌ను కలిసిన వారిలో చుండూరి రంగారావు, చుంచు శేషయ్య, ఎం.సుబ్బారెడ్డి, హనుమారెడ్డి తదితరులు ఉన్నారు.

దేవరంపాడు గ్రామస్థుల నిరసన

వేడుకలు బహిష్కరించాలని నిర్ణయం



స్వాతంత్ర్య సమరయోధుడు సాగి విజయరామరాజు విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న గ్రామస్థులు

దేవరంపాడు(ఒంగోలు గ్రామీణం), న్యూస్‌టుడే: ఉప్పు సత్యాగ్రహ విజయ స్థూపం ప్రాంత అభివృద్ధిని పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదంటూ మంగళవారం ఉదయం దేవరంపాడు గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. యంత్రాంగం, పాలకుల తీరును నిరసిస్తూ స్వాతంత్ర్య సమరయోధుడు సాగి విజయరామరాజు విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచి దశరథరామయ్య మాట్లాడుతూ ఉప్పు సత్యాగ్రహ విజయ స్థూపం ప్రాంత అభివృద్ధికి గత మూడేళ్లుగా హామీలు ఇవ్వడం తప్ప ఆచరణలో అమలు చేయడం లేదన్నారు. అందుకు నిరసనగా బుధవారం నిర్వహించనున్న టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి కార్యక్రమాలను గ్రామస్థులంతా బహిష్కరించాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు.

ప్రమాదంలో రెండో మృతుడి గుర్తింపు

జాగర్లమూడివారిపాలెం(పంగులూరు): మండలంలోని జాతీయ రహదారిపై జాగర్లమూడివారిపాలెం వంతెన సమీపంలో సోమవారం అర్ధరాత్రి తర్వాత జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన విషయం పాఠకులకు విదితమే. ఈ ప్రమాదంలో చనిపోయిన వారిలో గుంటూరు జిల్లా ప్రత్తిపాడుకు చెందిన సాంబశివరావు ఒకరు కాగా, మరోవ్యక్తిని రేణంగివరం పోలీసులు మంగళవారం గుర్తించారు. మృతులలో రెండో వ్యక్తి గుంటూరు జిల్లా శారదా కాలనీకి చెందిన ఇంటిబత్తిని చెన్నయ్య(40)గా గుర్తించామని రేణంగివరం ఎస్.ఐ వై.నాగరాజు తెలిపారు. కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వివరించారు. సోమవారం సాయంత్రం ముప్పవరంలో ఉరివేసుకుని మృతిచెందిన ముచ్చు మంగమ్మ మృతిపై కేసునమోదు చేసినట్లు వివరించారు.

పదోతరగతి

సాంఘికశాస్త్రం

భారతదేశం - భౌగోళిక స్వరూపాలు

ఒక మార్కు ప్రశ్నలు

★ కింది పటాన్ని గమనించి ఇచ్చిన ప్రశ్నకు జవాబివ్వండి.



ప్ర: దక్కన్ పీఠభూమి సరిహద్దులను రాయండి.

జ. ఉత్తరాన: సాత్పురా పర్వతాలు, దక్షిణాన: నీలగిరి పర్వతాలు, తూర్పున: తూర్పు కనుమలు; పశ్చిమాన: పశ్చిమ కనుమలు దక్కన్ పీఠభూమికి సరిహద్దులుగా ఉన్నాయి.

★ కింది పటాన్ని గమనించి ఇచ్చిన ప్రశ్నకు జవాబివ్వండి.

హిమాలయాలు - సమాంతర శ్రేణులు

	హిమాద్రి శ్రేణి	నిమ్న హిమాలయాలు	శివాలిక్ శ్రేణి
ఎత్తు	6100 మీ.	3700–4500 మీ.	900 – 1100 మీ.
ఉనికి	హిమాలయాల్లో అన్నిటి కంటే ఉత్తరాన ఉంది.	హిమాద్రి, శివాలిక్ శ్రేణుల మధ్యలో ఉంది.	అన్నింటి కంటే దక్షిణాన ఉన్న శ్రేణి

ప్ర: హిమాలయాల్లో ఎత్తయిన పర్వత శ్రేణి ఏది? దానికి ఉన్న మరో పేరేమిటి?

జ. 'హిమాద్రి శ్రేణి' హిమాలయాల్లో ఎత్తయిన పర్వత శ్రేణి. దీనికి మరోపేరు 'ఉన్నత హిమాలయాలు.'

★ పాఠ్యపుస్తకంలో అభ్యాసాల్లో ఇచ్చిన ప్రశ్నలను ఉన్నవి ఉన్నట్లుగా పబ్లిక్ పరీక్షల్లో ఇవ్వరు. వాటిలో చాలా తక్కువ శాతం ప్రశ్నలు మాత్రమే రావచ్చు. కాబట్టి ఇచ్చిన ప్రశ్నల స్వభావం తెలుసుకుని, జవాబులు రాయాలి.

★ ఒకే ప్రశ్నను వివిధ రూపాల్లో అడిగే అవకాశం ఉంది. జవాబు చదివే సమయంలోనే దానిపై రకరకాల ప్రశ్నలను తయారు చేసి పెట్టుకుంటే ఉపయుక్తంగా ఉంటుంది.

★ ఏ ప్రశ్నకు ఏ జవాబు రాయాలో, ఎలా రాయాలో తెలుసుకుని వాటిపై పట్టు సాధిస్తే పరీక్షలో ఎలాంటి ప్రశ్నకైనా తేలికగా జవాబు రాయగలుగుతారు.

ప్రతిభ

దేశంలో అత్యంత పొడవైన కాలువ..?



రచయిత
బొమ్మిడి నారాయణరావు
విషయ నిపుణులు

ప్ర: దేశంలో అత్యంత పొడవైన కాలువ ఏది? ఇది ఏ రాష్ట్రానికి నీరు అందిస్తుంది?

జ. దేశంలో అత్యంత పొడవైన కాలువ ఇందిరా గాంధీ కాలువ. ఇది ముఖ్యంగా రాజస్థాన్‌కు నీరు అందిస్తుంది.

ప్ర: శివాలిక్ పర్వతాలకు వివిధ ప్రాంతాల్లో ఉన్న పేర్లను తెలపండి.

జ. జమ్మూ ప్రాంతంలో జమ్మూ కొండలనీ, అరుణాచల్ ప్రదేశ్‌లో మిష్మి కొండలనీ, అసోంలో కచార్ అనీ పిలుస్తారు.

ప్ర: డూన్ అంటే ఏమిటి? ఉదాహరణ ఇవ్వండి.

జ. నిమ్న హిమాలయాలు, శివాలిక్ శ్రేణుల మధ్య ఉండే లోయలను స్థానికంగా 'డూన్'లు అంటారు

ఉదా: డెహ్రాడూన్.

ప్ర: 'భారతదేశం ద్వీపకల్పం' అనే పదాన్ని తరచూ ఎందుకు ఉపయోగిస్తారు?

జ. భారతదేశానికి మూడువైపులా నీరు ఉన్న కారణంగా, దక్షిణ భారతదేశాన్ని ఉద్దేశించి 'ద్వీపకల్పం' అనే పదాన్ని తరచూ ఉపయోగిస్తారు.

ప్ర: అండమాన్ నికోబార్ దీవుల్లో అగ్ని పర్వతాల వల్ల ఏర్పడిన దీవులేవి?

జ. నార్కొండం, బారెన్ దీవులు అగ్ని పర్వతాల వల్ల ఏర్పడ్డాయి.

ప్ర: ప్రపంచ పటంలో భారతదేశాన్ని గుర్తించాలంటే ఏయే అక్షాంశ, రేఖాంశాలు మనకు తెలియాలి?

జ. $8^\circ4' - 37^\circ6'$ ఉత్తర అక్షాంశాలు, $68^\circ7' - 97^\circ25'$ తూర్పు రేఖాంశాలు మనకు తెలిస్తే, ప్రపంచ పటంలో భారతదేశాన్ని సులభంగా గుర్తించవచ్చు.

ప్ర: రెండు నదుల మధ్య ప్రాంతాన్ని ఏమని అంటారు?

జ. రెండు నదుల మధ్య ప్రాంతాన్ని 'అంతర్వేది' అని అంటారు.

ప్ర: గోవా వెళితే మనకు తారసపడే తీర ప్రాంతమేది?


జ. గోవా వెళితే మనకు కొంకణ తీరం తారసపడుతుంది.

ప్ర: పూర్వాంచల్ పర్వతాలు అని వేటిని పిలుస్తారు?

జ. భారతదేశానికి తూర్పు సరిహద్దుగా ఉన్న హిమాలయాలను పూర్వాంచల్ పర్వతాలు అంటారు.

ప్ర: కింది చిత్రంలో పేర్కొన్న పగటి సమయాలను పరిశీలించి, వాటికి సంబంధించిన నగరాలను (ఢిల్లీ, లండన్) గడుల్లో రాయండి.

జ.



నాలుగు మార్కుల ప్రశ్న

ప్ర: 'భారతదేశంలోని మైదాన ప్రాంతాలు వ్యవసాయానికి దోహదపడినంతగా పీఠభూమి ప్రాంతాలు తోడ్పడవు' - ఈ వాక్యాన్ని ఎలా సమర్థిస్తారు?

జ. హిమాలయ నదులైన గంగా, సింధూ, బ్రహ్మపుత్ర వాటి ఉప నదుల వల్ల విశాల ఉత్తర మైదానం ఏర్పడింది. హిమాలయాల నుంచి వచ్చే ఈ నదులు తెచ్చిన రకరకాల ఒండ్రుమట్టి వల్ల ఇది క్రమేపీ పూడుకుంటూ వచ్చింది. అందువల్ల ఇక్కడి నేలలు అధిక భూసారంతో ఉండి, ఎక్కువ దిగుబడిని ఇస్తాయి.

- పీఠభూమి ప్రాంతాలు అగ్నిపర్వత శిలలతో ఏర్పడ్డాయి. ఇవి ఉత్తర మైదాన ప్రాంతాలంత సారవంతమైనవి కావు.
- ఉత్తర మైదాన ప్రాంతంలో ప్రవహించే నదులు జీవ నదులు. ఇవి ఎప్పుడూ నీటితో ఉంటాయి.
- దక్కన్ పీఠభూమి ప్రాంతంలో ప్రవహించే నదులు జీవ నదులు కావు. ఇక్కడ రెండో పంటకు సాగు నీటి కోసం చెరువులు, బోరు బావులపై ఆధారపడవలసి వస్తుంది.
- మైదాన ప్రాంతాల్లో ఉన్న సౌకర్యాలు పీఠభూమి ప్రాంతాల్లో ఉండవు. అందువల్ల 'భారతదేశంలోని ఉత్తర మైదాన ప్రాంతాలు వ్యవసాయానికి దోహదపడినంతగా పీఠభూమి ప్రాంతాలు తోడ్పడవు' అనే వాక్యాన్ని నేను సమర్థిస్తాను.

ముఖ్యమైన ప్రశ్నలు

1) తూర్పు, పశ్చిమ తీర మైదాన ప్రాంతాల మధ్య పోలికలు, తేడాలను రాయండి.
2) హిమాలయాలు భారతదేశానికి ఏ విధంగా ఉపయోగపడుతున్నాయి?
3) భాబర్, టెరాయిల మధ్య తేడాలను రాయండి.

BANK EXAMS

General Awareness

Sovereign Gold Bonds issued by..



Writer:
A. Veeraswami
Subject Expert

1. Sovereign Gold Bond 2017 – 2018 Series II issued as per the announcement of RBI on 6 July 2017. These bonds issued by RBI on behalf of ....
1) SBI 2) World Bank
3) Muthoot Finance
4) Government of India 5) SEBI

2. The SGB (Sovereign Gold Bond) issued to the buyers on ....
1) 23 July 2) 31 July 3) 1 August
4) 13 July 5) 28 July

3. The RBI sold the SGB to buyers through .....
1) banks 2) designated Post Offices
3) recognized Stock Exchanges
4) Stock Holding Corporation of India Limited (SHCIL) 5) All of above

4. The person / entity eligible to buy SGB Bonds is / are ....
1) Individuals 2) HUFs 3) Trusts
4) Universities and Charitable Institutions
5) All of above

5. SGB will be denominated in multiples of gram(s) of gold with a basic unit of ....
1) 3 grams 2) 8 grams 3) 10 grams
4) 1 gram 5) 12 grams

6. Under the Sovereign Gold Bond 2017 - 18 Series II, instead of buying physical gold, Indian residents can buy the Gold Bonds. These Bonds would be issued for the term of 8 years with exit option from ....
1) 5th year 2) 1st year 3) 4th year
4) 2nd year 5) 3rd year

7. Maximum amount of gold that can be subscribed by person / HUF per fiscal year under SGB scheme as announced on 26 July 2017 is ....
1) 100 gms 2) 1000 gms 3) 4000 gms
4) 2000 gms 5) 250 gms

8. Maximum amount of gold that can subscribe by trust and similar entities in SGB scheme as per the notification given by the government is ....
1) 50 kgs 2) 80 kgs 3) 20 kgs
4) 40 kgs 5) 30 kgs

9. Wrong statement regarding SGB (Sovereign Gold Bond) scheme is ....
1) Bonds are eligible for conversion into DEMAT form
2) Bonds will be tradable on stock exchanges
3) the interest accrued on Gold Bonds shall not be taxable under Income Tax Act,1961
4) Capital gains tax arising on redemption of SGB to an individual has been exempted
5) KYC (Know Your Customer) compulsory to buy

10. Under the Sovereign Gold Bonds 2017-18 Series Scheme, investors earn interest rate up to .... payable semi-annually on the initial value of investment.
1) 2.50 % per annum 2) 1.50 % per annum
3) 8.50 % per annum 4) 4.50 % per annum
5) 7.50 % per annum

11. SGB can be used as collateral for loans and for this purpose LTV ratio is to be set equal to ordinary gold loan mandated by the RBI from time to time. In this context, LTV stands for ....
1) LIBOR-to-value 2) linked-to-value
3) liability-to-value 4) loan-to-value
5) locker rent-to-value

12. On 6 July 2017, RBI released Compendium of Guidelines for Small Finance Banks - Financial Inclusion and Development. As per it, Small Finance Banks required to open at least .... of its branches in unbanked rural centers
1) 5% 2) 40% 3) 50% 4) 15% 5) 25%

13. Small Finance Banks required to extend 75% of its ANBC to priority sector. In this context, ANBC stands for ....
1)Average Net Bank Credit
2)Adjusted Net Batch Credit
3) Adjusted Nil Bank Credit
4) Adjusted Net Bank Credit
5) Allotment Net Bank Credit

14. Total Agricultural advances must be .... of ANBC given by Small Finance Banks
1) 24% 2) 60% 3) 15% 4) 32% 5) 18%

15. Within the 18 percent target for Agriculture, a target of .... of ANBC is prescribed for Small and Marginal Farmers by Small Banks.
1) 4% 2) 6% 3) 8% 4) 2% 5) 1%

16. Advances to weaker sections is the part of Priority Sector holding. What percentage of ANBC must be given to weaker section people by the Small Finance Banks (SFB)?
1)10% 2) 20% 3) 25% 4) 15% 5) 12%

17. A target of .... percent of ANBC must be given to micro enterprises as part of Priority Sector Lending by SFBs.
1) 7.5% 2) 10.5%
3) 6.8% 4) 8.2% 5)10.5%

18. Operating Guidelines for Small Finance banks issued by RBI on 6 October 2016. The guidelines for Licensing of Small Finance Banks earlier passed by RBI on...
1) 1 June 2016 2) 26 February 2016
3) 1 February 2014 4) 21 December 2015
5) 27 November 2014

19. Minimum Capital Requirement for Small Finance Banks is .... as per the guide lines issued on 6 October 2016.
1) 9% 2) 10% 3) 15% 4) 21% 5) 11.5%

20. Tier 1 common capital ratio is a measurement of a bank's core equity capital compared with its total risk-weighted assets that signifies a bank's financial strength. As per operating guidelines, for Small Finance Banks, the Common Equity Tier 1 is .... ?
1) 7% 2) 8.5% 3) 10% 4) 9.8% 5) 6%

21. The Minimum paid-up equity capital for small finance banks shall be.....?
1) Rs.1,000 crore
2) Rs.5,000 crore 3) Rs.500 crore
4) Rs.10 crore 5) Rs.100 crore

Key

1-4	6-1	11-4	16-1	21-5.
2-5	7-3	12-5	17-1	
3-5	8-3	13-4	18-5	
4-5	9-3	14-5	19-3	
5-4	10-1	15-3	20-5	

ఉద్యోగాలు



భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్

బెంగళూరులోని భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ టెక్నికల్ అప్రెంటిసెస్ (డిప్లొమా హోల్డర్లు) పోస్టుల భర్తీకి వాక్- ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించనుంది.

- ✦ ఖాళీలు: టెక్నీషియన్ అప్రెంటిసెస్ - 310.
- ✦ వ్యవధి: ఏడాది.
- ✦ విభాగాలు: ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్/ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్/ మెకానికల్ ఇంజినీరింగ్/ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్/ సివిల్ ఇంజినీరింగ్/ మెకానికల్ ఇంజినీరింగ్.
- ✦ అర్హత: సంబంధిత విభాగంలో (2015 తర్వాత) డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
- ✦ వయసు: 1 ఆగస్టు 2017 నాటికి 18 నుంచి 27 సంవత్సరాల మధ్య ఉండాలి. ఓబీసీ అభ్యర్థులకు మూడేళ్లు, ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు అయిదేళ్లు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.
- ✦ స్టయిపెండ్: నెలకు రూ.4000 చెల్లిస్తారు.
- ✦ ఎంపిక: 21 ఆగస్టు నుంచి 31 ఆగస్టు వరకు నిర్వహించే ఇంటర్వ్యూల ఆధారంగా.
- ✦ ఇంటర్వ్యూ వేదిక: భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్, ఎలక్ట్రానిక్స్ డివిజన్, మైసూరు రోడ్, బెంగళూరు - 560026.
- ✦ అర్హులైన అభ్యర్థులు పూర్తి వివరాలతో ఇంటర్వ్యూకి హాజరుకావొచ్చు

చివరి తేది: **31 ఆగస్టు**

వెబ్‌సైట్: **www.bheledn.com**

ఇస్రోలో ఖాళీలు

మహేంద్రగిరి (తమిళనాడు)లో ఇస్రోకి చెందిన ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్ ట్రేడ్ అండ్ టెక్నీషియన్ అప్రెంటిస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✦ మొత్తం ఖాళీలు: 139 (ట్రేడ్ అప్రెంటిస్ - 80, టెక్నీషియన్ అప్రెంటిస్ - 59)
- ✦ అర్హత: పదోతరగతితోపాటు సంబంధిత ట్రేడ్/ బ్రాంచ్‌లో ఐటీఐ/ ఇంజినీరింగ్ డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
- ✦ వయసు: 35 ఏళ్లకు మించకూడదు.
- ✦ ఎంపిక: అకడెమిక్ మెరిట్ ఆధారంగా.
- ✦ దరఖాస్తు: వెబ్‌సైట్‌లో సూచించిన నమూనాలో పూర్తి వివరాలు జత చేసి పంపాలి.
- ✦ చిరునామా: ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్ (ఐపీఆర్‌సీ), మహేంద్రగిరి, తిరునల్వేలి జిల్లా, తమిళనాడు

✦ చివరి తేది: **2 సెప్టెంబరు**

✦ వెబ్‌సైట్: **www.iprc.gov.in**

ఐఐటీ, మద్రాస్

మద్రాస్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వివిధ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✦ మొత్తం ఖాళీలు: 32.
- ✦ రిజిస్ట్రార్ - 1.
- ✦ సిస్టమ్స్ ఇంజినీర్ - 1.
- ✦ సెక్యూరిటీ ఆఫీసర్ - 1.
- ✦ జూనియర్ ఇంజినీర్ - 3.
- ✦ స్టాఫ్ నర్స్ - 4
- ✦ జూనియర్ టెక్నీషియన్ - 12.
- ✦ జూనియర్ అసిస్టెంట్ - 10.
- ✦ దరఖాస్తు: ఆన్‌లైన్ దరఖాస్తులు 8 సెప్టెంబరు వరకు అందుబాటులో ఉంటాయి.
- ✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేది: 15 సెప్టెంబరు

వెబ్‌సైట్: **www.iitm.ac.in**

మరింత విద్యా ఉద్యోగ సమాచారం కోసం చూడండి..

www.eenadupratibha.net

ముఖ్యమైన తేదీలు

- ★ హార్టిసెట్ - 2017కు దరఖాస్తు చేయడానికి: *31 ఆగస్టు*
- ★ ఇస్రోలో అప్రెంటిస్ ఖాళీలకు దరఖాస్తు చేయడానికి: *2 సెప్టెంబరు*
- ★ దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డులోని ఖాళీలకు: *15 సెప్టెంబరు*
- ★ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు దరఖాస్తు చేయడానికి: *4 సెప్టెంబరు*

ప్రతిభ

ఇస్రోలో అప్రెంటీస్‌లు...

దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డు

దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డు పలు విభాగాల్లో ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✦ మొత్తం ఖాళీలు: 15116
- ✦ జూనియర్ ఇంజినీర్ (సివిల్ - 70, మెకానికల్ - 15)
- ✦ పట్వారీ - 140
- ✦ లీగల్ అసిస్టెంట్ - 13
- ✦ స్పెషల్ ఎడ్యుకేటర్ - 1540
- ✦ ప్రైమరీ టీచర్ - 4366
- ✦ స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ - 496
- ✦ అసిస్టెంట్ టీచర్ (నర్సరీ - 320, ప్రైమరీ - 1394)
- ✦ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ - 919
- ✦ డ్రాయింగ్ టీచర్ - 295
- ✦ డొమెస్టిక్ సైన్స్ టీచర్ - 199
- ✦ పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్స్ (పీజీటీ): హోమ్‌సైన్స్ - 114, ఫిజికల్ ఎడ్యుకేషన్ - 160, ఫైన్ ఆర్ట్ - 30, మ్యూజిక్ - 1, బయాలజీ - 15, కెమిస్ట్రీ - 21, కామర్స్ - 28, ఎకనామిక్స్ - 32, ఇంగ్లిష్ - 156, హిందీ - 179, హిస్టరీ - 205, పొలిటికల్ సైన్స్ - 203, సంస్కృతం - 48, జాగ్రఫీ - 69, మ్యాథ్స్ - 20, ఫిజిక్స్ - 18, పంజాబీ - 3, ఉర్దూ - 2, అగ్రికల్చర్ - 1, సోషియాలజీ - 83.
- ✦ ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్ (టీజీటీ): ఇంగ్లిష్ - 678, మ్యాథ్స్ - 610, నేచురల్ సైన్స్ - 416, సోషల్ సైన్సెస్ - 603, బెంగాలీ - 1, హిందీ - 422, పంజాబీ - 214, సంస్కృతం - 254, ఉర్దూ - 213.
- ✦ ఎడ్యుకేషనల్ అండ్ ఒకేషనల్ గైడెన్స్ కౌన్సెలర్ - 432
- ✦ మ్యూజిక్ టీచర్ - 46
- ✦ దరఖాస్తు: 25 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.
- ✦ ఎంపిక: రాతపరీక్ష (టైర్ - 1, టైర్ - 2) ఆధారంగా.

✦ చివరి తేది: **15 సెప్టెంబరు**

వెబ్‌సైట్: **dsssonline.nic.in**

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✦ ఖాళీలు: రిస్క్ మేనేజ్‌మెంట్ ఆఫీసర్స్ - 7 (క్రెడిట్ రిస్క్ - 3, ఆపరేషనల్ రిస్క్ - 2, మార్కెట్ రిస్క్ - 2)
- ✦ అర్హత: ఏదైనా డిగ్రీతోపాటు ఎంబీఏ/ సీఏ/ ఐసీడబ్ల్యూఏ
- ✦ వయసు: 30 నుంచి 45 సంవత్సరాల మధ్య ఉండాలి.
- ✦ **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర కింది పోస్టులను కూడా భర్తీ చేయనుంది.**
- ✦ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ (సీఎఫ్‌వో) - 1. సీఏ ఉత్తీర్ణతతోపాటు 15 ఏళ్ల అనుభవం అవసరం.
- ✦ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ (సీటీవో) - 1. ఇంజినీరింగ్ డిగ్రీ లేదా ఎంసీఏ ఉత్తీర్ణులైనవారు అర్హులు. అనుభవం ఉండాలి.
- ✦ ప్రిన్సిపల్ - స్టాఫ్ ట్రెయినింగ్ కాలేజ్ - 1. ఎకనామిక్స్/ కామర్స్‌లో పీజీ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఎంబీఏ (ఫైనాన్స్)/ పీహెచ్‌డీ ఉన్నవారికి ప్రాధాన్యం లభిస్తుంది.
- ✦ దరఖాస్తు: ఆన్‌లైన్ దరఖాస్తులు 2 సెప్టెంబరు వరకు అందుబాటులో ఉంటాయి.
- ✦ ఎంపిక: రాతపరీక్ష/ పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.
- ✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేది: 12 సెప్టెంబరు
- ✦ చిరునామా: ది అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (ఐఆర్ అండ్ హెచ్ఆర్‌డీ), బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర లోక్‌మంగల్, 1501, శివాజీ నగర్, పుణె - 411 005

✦ వెబ్‌సైట్: **www.bankofmaharashtra.in**

టీచింగ్ పోస్టులు

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (టిస్) టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✦ మొత్తం ఖాళీలు: 16
- ✦ టీచింగ్ - 9. ప్రొఫెసర్ - 1, అసోసియేట్ ప్రొఫెసర్ - 3, అసిస్టెంట్ ప్రొఫెసర్ - 5

అర్హత: 55 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో పీజీతోపాటు పీహెచ్‌డీ, బోధన/ రిసెర్చ్‌లో అనుభవం అవసరం.

నాన్ టీచింగ్ పోస్టులు: 7

- ✦ సైకియాట్రిక్ సోషల్ వర్కర్ - 1, డేటా ఎంట్రీ ఆపరేటర్ - 1, స్టెనోగ్రాఫర్ - 5.
- ✦ ఎంపిక: రాతపరీక్ష/ ఇంటర్వ్యూ ఆధారంగా.
- ✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

✦ చివరి తేది: **31 ఆగస్టు**

వెబ్‌సైట్: **www.tiss.edu**

మేనేజ్‌మెంట్ ట్రెయినీలు

నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ మేనేజ్‌మెంట్ ట్రెయినీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✦ ఖాళీలు: 36
- ✦ మేనేజ్‌మెంట్ ట్రెయినీ (హెచ్ఆర్) - 12. అర్హత: 60 శాతం మార్కులతో ఎంబీఏ/ పీజీ డిగ్రీ లేదా పర్సనల్ మేనేజ్‌మెంట్ అండ్ ఇండస్ట్రియల్ రిలేషన్స్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్/ హెచ్ఆర్ లో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
- ✦ మేనేజ్‌మెంట్ ట్రెయినీ (మార్కెటింగ్) - 24. అర్హత: 60 శాతం మార్కులతో ఎంఎస్సీ (అగ్రికల్చర్) లేదా తత్సమాన అర్హత అవసరం. లేదా మార్కెటింగ్/ అగ్రి బిజినెస్ మార్కెటింగ్/ ఇంటర్నేషనల్ మార్కెటింగ్/ రూరల్ మేనేజ్‌మెంట్‌లో ఎంబీఏ/ పీడీజీబీఎం ఉత్తీర్ణులై ఉండాలి.
- ✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.
- ✦ ఎంపిక: ఆన్‌లైన్ రాతపరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.

✦ చివరి తేది: **6 సెప్టెంబరు**

వెబ్‌సైట్: **www.nationalfertilizers.com**

అసిస్టెంట్ ప్రొఫెసర్లు

హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం 224 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✦ అగ్రికల్చర్ - 186 (6 లైబ్రరీ సైన్స్ పోస్టులతో కలిపి).

అర్హత: అగ్రికల్చరల్ ఎకనామిక్స్/ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్/ అగ్రికల్చరల్ మైక్రోబయాలజీ/ ఆగ్రోనమీ/ క్రాప్ ఫిజియాలజీ/ ఎంటమాలజీ/ జెనెటిక్స్ అండ్ ప్లాంట్ బ్రీడింగ్/ హార్టికల్చర్/ ప్లాంట్ పాథాలజీ/ ప్లాంట్ మాలిక్యులర్ బయాలజీ అండ్ బయోటెక్నాలజీ/ సీడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ/ సాయిల్ సైన్స్ అండ్ అగ్రికల్చరల్ కెమిస్ట్రీ/ స్టాటిస్టిక్స్ అండ్ మ్యాథమెటిక్స్‌లో నాలుగేళ్ల బ్యాచిలర్స్ డిగ్రీ, కనీసం 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నెట్)లో అర్హత సాధించి ఉండాలి.

లైబ్రరీ సైన్స్ పోస్టులకు లైబ్రరీ సైన్స్/ ఇన్ఫర్మేషన్ సైన్స్/ డాక్యుమెంటేషన్ సైన్స్‌లో 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత లేదా తత్సమాన అర్హత అవసరం.

- ✦ అగ్రికల్చరల్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ - 22, హోమ్‌సైన్స్ - 16.
- ✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో 20 సెప్టెంబరు వరకు.

✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేది: **29 సెప్టెంబరు**

- ✦ **హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ బ్యాక్‌లాగ్ (ఎస్సీ, ఎస్టీ) పోస్టులను కూడా భర్తీ చేయనుంది.**
- ✦ ఖాళీలు: అగ్రికల్చర్ - 10, అగ్రికల్చర్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ - 5, హోమ్ సైన్స్ - 3
- ✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో 12 సెప్టెంబరు వరకు.



✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేది: **29 సెప్టెంబరు**

వెబ్‌సైట్: **www.pjtsau.ac.in**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✦ ఖాళీలు: అసిస్టెంట్ ప్రొఫెసర్లు (బ్యాక్‌లాగ్ - 178, రెగ్యులర్ - 20)
- ✦ విభాగాలు: అనాటమీ, ఫిజియాలజీ, ఫార్మకాలజీ, మైక్రోబయాలజీ, ఎమర్జెన్సీ మెడిసిన్, ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్.
- ✦ అర్హత: సంబంధిత విభాగంలో ఎండీ, ఎంఎస్, ఎండీఎస్, డీఎం, ఎంసీహెచ్, డీఎన్‌బీ, పీహెచ్‌డీ లేదా తత్సమాన అర్హత అవసరం.
- ✦ వయోపరిమితి: 1 జులై 2017 నాటికి 40 సంవత్సరాలకు మించకూడదు.
- ✦ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు

✦ చివరి తేది: **4 సెప్టెంబరు**

వెబ్‌సైట్: **dme.ap.nic.in**

ప్రవేశాలు

హార్టిసెట్ - 2017

హైదరాబాద్‌లోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర హార్టికల్చరల్ యూనివర్శిటీ 2017 - 18 విద్యాసంవత్సరానికి బీఎస్సీ హార్టికల్చర్ డిగ్రీలో ప్రవేశానికి నిర్వహించే 'హార్టిసెట్ - 2017' కు నోటిఫికేషన్ విడుదల చేసింది.

- ✦ సీట్ల సంఖ్య: 23.
- ✦ అర్హత: హార్టికల్చర్ డిప్లొమా కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి.
- ✦ వయసు: 31 డిసెంబరు 2017 నాటికి 17 నుంచి 25 సంవత్సరాల మధ్య వయసున్నవారై ఉండాలి.
- ✦ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
- ✦ పూర్తి చేసిన దరఖాస్తుకు కంట్రోలర్, ఎస్‌కేఎల్‌టీఎస్‌హెచ్‌యూ, రాజేంద్రనగర్, హైదరాబాద్ పేరిట చెల్లేలా తీసిన రూ.750 డీడీ (ఎస్సీ/ ఎస్టీ/ పీహెచ్ అభ్యర్థులు రూ.350) జత చేసి పంపాలి.
- ✦ పరీక్ష తేది: 18 సెప్టెంబరు

✦ చివరి తేది: 31 ఆగస్టు

వెబ్‌సైట్: **www.skltshu.ac.in**

పీడీసీసీ బ్యాంకు రుణ లక్ష్యం రూ.880 కోట్లు

ఆధార్ సీడింగ్ చేస్తేనే రైతులకు రుణాలు

ఛైర్మన్ ఈదర మోహన్


సమావేశంలో మాట్లాడుతున్న ఈదర మోహన్‌బాబు, పాల్గొన్న పాలకవర్గ సభ్యులు, అధికారులు

ఒంగోలు క్రీడావిభాగం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఈ ఏడాది రూ. 880 కోట్ల రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు బ్యాంకు ఛైర్మన్ ఈదర మోహన్‌బాబు తెలిపారు. మంగళవారం స్థానిక బ్యాంకులో నిర్వహించిన పాలకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వల్పకాలిక రుణాల కింద రూ. 700 కోట్లు, దీర్ఘకాలిక రుణాల కింద రూ. 30 కోట్లతో పాటు కర్షక వికాస రుణాల కింద రూ. 150 కోట్ల రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు వివరించారు. అన్ని రకాల రుణాలు పొందేందుకు ఆధార్ లింకేజీ తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, కౌలు రైతులు ఆధార్ లింకేజీ చేస్తేనే తక్కువ వడ్డీతో అప్పులు ఇవ్వడం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. బ్యాంకు రుణ విధానానికి పాలకవర్గం ఆమోదం తెలిపింది. బ్యాంకులో పని చేస్తున్న మెసెంజర్ల ఉద్యోగ విరమణ వయస్సును 60 నుంచి 62 ఏళ్లకు పెంచినట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది జూన్ నుంచి ఇది అమల్లోకి వచ్చినట్లు తెలిపారు. జిల్లాలోని చేనేత/సిల్క్ సహకార సొసైటీలకు క్యాష్ క్రెడిట్ పరిమితుల మంజూరు, రెన్యువల్‌కు జౌళిశాఖ ఏడీ కార్యాలయం నుంచి సిఫారసు చేసిన 32 సంఘాలకు రూ. 2.74 కోట్లపై చర్చించి మంజూరు చేశారు. 2017-18 ఆర్థిక సంవత్సరానికి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు మార్క్‌ఫెడ్ ద్వారా ఎరువుల సరఫరాకు గతంలో ఉన్న నిబంధనలతో పాటు జీఎస్టీలో నమోదైన సంఘాలకు మాత్రమే బ్యాంకు గ్యారెంటీ ఇస్తామని మోహన్‌బాబు స్పష్టం చేశారు. నాబార్డు ఏజీఎం జ్యోతి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి రైతుకు ఆధార్ సీడింగ్ ఉంటేనే వడ్డీ, ఎరువులు, విత్తనాలపై రాయితీ పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. సొంత పొలం కలిగిన రైతు అప్పు తీసుకున్నా, కౌలు రైతు తీసుకున్నా ఒక సర్వే నంబరుకు ఒకరికే అప్పు ఇచ్చి, దాన్ని ఆధార్ సీడింగ్ చేస్తామని స్పష్టం చేశారు. కౌలు రైతులకు ఇచ్చే అప్పులకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద ప్రయోజనం కలిగించేలా చర్యలు తీసుకోవాలని బ్యాంకు పాలకవర్గానికి సూచించారు. సమావేశంలో బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణాధికారి కుంభా రాఘవయ్య, బ్యాంకు పాలకవర్గ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

'ప్రజల ఆరోగ్యంతో ప్రభుత్వం చెలగాటం'


సమావేశంలో పాల్గొన్న ఐఎంఏ ప్రతినిధులు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఆర్ఎంపీలు, పీఎంపీలకు గుర్తింపు ఇవ్వాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రావిపాటి జయశేఖర్, సెంట్రల్ వర్కింగ్ కమిటీ సభ్యులు నల్లూరి రాఘవరావు అన్నారు. మంగళవారం స్థానిక ఐఎంఏ హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వైద్యశాఖమంత్రి కామినేని శ్రీనివాసరావు చేసిన ప్రకటనపై స్పందించారు. ఆ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ త్వరలో రాష్ట్ర వ్యాప్త ఆందోళన చేపడతామన్నారు. ఏడేళ్లు కష్టపడి వైద్య విద్యను అభ్యసించిన వారికే అర్థంగాని జబ్బులు వస్తున్న తరుణంలో ఆరు నెలల శిక్షణతో ఆర్ఎంపీలతో ప్రభుత్వం వైద్యం చేయించాలని చూడటం అశాస్త్రీయమన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు ఆర్ఎంపీల వద్ద వైద్యం చేయించుకుంటారా అని ప్రశ్నించారు. ఓట్ల రాజకీయం కోసం ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారని, తక్షణం ప్రభుత్వం తన యోచనను విరమించుకోవాలన్నారు. వైద్య రంగానికి తగినంత బడ్జెట్ కేటాయించి పీహెచ్‌సీల్లో పని చేసే వైద్యులకు కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. మెడికల్ కౌన్సిల్‌లో వైద్యులను నియమించకుండా నామినేట్ సభ్యులను నియమించి ప్రభుత్వం అడ్డగోలు నిర్ణయాలు తీసుకుంటోందని దుయ్యబట్టారు. వైద్యశాఖలో సేవలందిస్తున్న ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రాథమిక వైద్యంపై శిక్షణ ఇచ్చి.. వారి ద్వారా ప్రజలకు వ్యాధులపై అవగాహన కల్పించాలని, అంతేతప్ప ఆర్ఎంపీలకు గుర్తింపు ఇచ్చి వైద్యవృత్తిని అభాసుపాలు చేయవద్దని కోరారు. సమావేశంలో ఐఎంఏ ప్రతినిధులు డాక్టర్ విద్యాశంకర్, ఎం.వి.కృష్ణారావు, గడ్డం జగదీష్, స్టేట్ వర్కింగ్ కమిటీ సభ్యులు ఫణిదర్ పాల్గొన్నారు.

ఫెన్సింగ్ సంఘం కేంద్ర కమిటీ సభ్యుడిగా నాగేశ్వరరావు

ఒంగోలు క్రీడావిభాగం, న్యూస్‌టుడే: భారత ఫెన్సింగ్ సంఘం (ఎఫ్ఏఐ) కేంద్ర కమిటీ సభ్యుడిగా జిల్లాకు చెందిన వి.నాగేశ్వరరావు ఎంపికయ్యారు. ఈ నెల 20వ తేదీన ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని రాయ్‌పూర్‌లో జరిగిన ఎఫ్ఏఐ సర్వసభ్య సమావేశం, కేంద్ర నూతన కమిటీ ఆ రాష్ట్ర హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి గణపతిరావు పర్యవేక్షణలో జరిగింది. ఎన్నికల్లో భాగంగా జిల్లాకు చెందిన నాగేశ్వరరావును ఎఫ్ఏఐ కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎన్నుకున్నారు. ఈయన ప్రస్తుతం ఏపీ ఫెన్సింగ్ సంఘం అధ్యక్షుడిగా, జిల్లా ఫెన్సింగ్ సంఘం కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. నాగేశ్వరరావు ఎన్నిక పట్ల పలు క్రీడా సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థుల ఢిష్యుం ఢిష్యుం

అద్దంకి, న్యూస్‌టుడే: పట్టణంలోని అభ్యుదయనగర్‌లో రెండు డిగ్రీ కళాశాలలకు చెందిన వి.కొప్పెరపాడు, జె.పంగులూరు, అద్దంకికి చెందిన విద్యార్థులు ఒకరిపై మరొకరు దాడులు చేసుకున్నారు. విషయం తెలుసుకున్న ఎస్సై ఎ.సుబ్బరాజు రంగ ప్రవేశం చేసి దాడులకు పాల్పడిన వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సంఘటన మంగళవారం సాయంత్రం అద్దంకిలో చోటు చేసుకుంది. అభ్యుదయనగర్‌లోని రెండు కళాశాలల విద్యార్థులు గత వారం రోజులుగా అమ్మాయిల విషయమై తరచుగా వాదులాడుకుంటున్నారు. ఇది చిలికి చిలికి గాలివానగా మారి మంగళ వారం సాయంత్రం ప్రయాణికులు, స్థానికులు చూస్తుండగానే తాము విద్యార్థులమనే విచక్షణ కోల్పోయి దాడులకు దిగారు. దీంతో ఒక్కసారిగా బస్టాండు ప్రాంతంలో ఉద్రిక్తత నెలకొంది. విషయం తెలుసుకున్న ఎస్సై సుబ్బరాజు రంగప్రవేశం చేసి గుంపును చెదరగొట్టారు. అనంతరం దాడులకు పాల్పడిన మగ్గురు విద్యార్థుల్ని అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఆమేరకు రెండు కళాశాలల ప్రధానాచార్యులతో ఎస్సై మాట్లాడారు. విద్యార్థుల తల్లిదండ్రులతో సహా బుధవారం పోలీస్‌స్టేషన్‌లో హాజరు కావాలని సూచించారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: వ్యాపారాభివృద్ధికి బుధవారం గణపతిని ఎలా పూజించాలి?, చిత్రపటాలు అదృష్టాన్నిస్తాయా?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: సామాన్యుడు (జగపతిబాబు, కామ్నజెత్మాలని).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': మసాలా వంటలు 'చికెన్ మంచూరియా', 'కీమాఫ్రై', కారం కారంగా 'క్రాబ్స్‌పెప్పర్‌ఫ్రై', చెఫ్స్ స్పెషల్ 'ప్రాన్స్‌పకోడీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్

01:00 మహాతల్లి రిపీట్

01:15 ఫ్రూట్స్ రిపీట్

01:30 పటాస్ రిపీట్

02:00 అల్లరే అల్లరి రిపీట్

02:30 సరదాగా కాసేపు రిపీట్

03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్

03:30 పోవే..పోరా రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం

05:00 జిల్ జిల్ జిగా

06:00 అమృతం రిపీట్

06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ

08:00 నా షో నా ఇష్టం

09:00 పటాస్

09:30 అల్లరే అల్లరి

10:00 సరదాగా కాసేపు

10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్

11:00 పటాస్ రిపీట్

11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)

డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)

యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 11:30)

గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)

అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)

హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)

ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, రా. 09:00)

జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, సా. 4:00)

బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ. 10:00)

విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)

హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

జీవనరేఖ చైల్డ్ కేర్ - (మ. 2:00, రా. 7:00)

బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (మ. 2:30, రా. 09:30).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: జీవనజ్యోతి (జయసుధ), 10-00: మార్నింగ్ షో: భార్యాభర్తల బంధం (బాలకృష్ణ, రజని), మధ్యాహ్నం: 1-00: మాటీనీ: ముద్దుగోపాలుడు (బాలకృష్ణ, విజయశాంతి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: జనం (సాయికుమార్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: పెద్దలు మారాలి (కృష్ణ, జమున), 10-00 సెకండ్ షో: అగస్టు 15 రాత్రి (అర్జున్, గౌతమి).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - చికెన్ మసాలా ఇడ్లీ శాండ్విచ్ & హార్స్‌గ్రామ్ ఫ్రైడ్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – స్పినాచ్ బేసిల్ క్రేప్స్ & సొరకాయ తెలగపిండి రైస్, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – వెన్న చెక్కలు & మొక్కజొన్న బూరెలు, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – టమోట కోకోనట్ సూప్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (వృద్ధ వయసు వారికోసం) – క్యాబేజి చట్నీ, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - వంకాయ పప్పు & వంకాయ రోటి పచ్చడి, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - పటిస్టప (బెంగాలీ క్యూసైన్), మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – ఆలూ పన్నీర్ బైట్స్, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - దొండకాయ చట్నీ అవకాడో చపాతీ రోల్, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - బట్టర్ గార్లిక్ పెప్పర్ ప్రాన్స్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (జపాన్ స్పెషల్)– జపనీస్ ఫిష్ సూప్ & ప్రాన్స్ అండ్ ఫిష్ క్యాబేజి, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - స్ప్రౌట్స్ గోకరకాయ కూర, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – చాక్లెట్ కప్ కేక్స్ & ఫిష్ ఫింగర్స్, మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్ – సెజ్వాన్ చిల్లీ నూడుల్స్, మ.2.30: చోటా షెఫ్ – చికెన్ విత్ ఎగ్ ఫ్రై, మ.3.00: పదండి విందుకు – ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.5.15: స్నాక్స్ - బ్రెడ్ దహీ వడ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: **శ్రీ పద్మనాభ స్వామి ఆలయం, పద్మనాభం, విశాఖపట్నం**, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ**, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30తీర్థయాత్ర: **శ్రీహరిహరక్షేత్రం, కర్మన్‌ఘాట్, హైదరాబాద్**, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీ భవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ**, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 23-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు-కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కళ్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 అష్టగణపతితత్వం, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + ప్రత్యేక వార్తలు + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 భక్తి చైతన్యం, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయదర్శనం - త్రివిక్రమాలయం, 09-30 దేవీసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

ఉదయం: 06-00 శ్రీవిష్ణు సహస్రం, 06-30 గోవింద నామాలు, 7-00 అర్చన, 7-30 శ్రీవేంకటేశ్వరస్తోత్రం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 వినాయక వైభవం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీవేంకటేశ్వరస్తోత్రం, 05-30 గోవిందనామాలు, 06-00 శ్రీవిష్ణుసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 08-30 రామాయణ తరంగిణి, 09-00 గణేశాయ నమః, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

ఉదయం: 07-30 గోపురం, 08-00 సినిమా: భీమవరం బుల్లోడు, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: జై చిరంజీవా.

ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: సీతారామరాజు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: పెళ్ళిసందడి, **సాయంత్రం:** 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

ఉదయం: 06-00 టెలిషాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: శీను, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: **గోలిమార్**, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: కరెంట్ తీగ.

ఉదయం: 06-16 ప్యాసింజర్ 57, 07-43 ఫైనల్ డెస్టినేషన్ 5, 09-25 ఫూల్స్ గోల్డ్, 11-28 స్టెప్ అప్, **మధ్యాహ్నం:** 01-21 ది తక్సెడో, 03-03 జాక్ ది జయింట్ స్లేయర్, **సాయంత్రం:** 05-11 ఘోస్ట్ రైడర్: స్పిరిట్ ఆఫ్ వెంగెన్స్, 06-55 10000 బీసీ, **రాత్రి:** 09-00 గెట్ స్మార్ట్, 11-03 ఘోస్ట్ షిప్.

పంతులు నేర్పిన పాఠాలివే...

పేదరికంపై అలుపెరగని పోరు

ప్రతికూలతలే సోపానాలుగా పయనం

ఆయన పోరాటం నేటి తరానికి స్ఫూర్తి

నేడు టంగుటూరి ప్రకాశం జయంతి

చరిత్ర మనకు పాఠాలు చెబుతుంది... గుణపాఠాలూ నేర్పుతుంది... స్ఫూర్తిదాయకంగా జీవించిన వారి గాథలే చరిత్రకెక్కుతాయి. అలాంటి ఉద్దండుల జీవనశైలి, దృక్పథం, ధీరోదాత్తత... ఏ తరానికైనా అనుసరణీయాలే. 145 ఏళ్ల కిందట ఈ గడ్డపై జన్మించి... తెలుగువారి కీర్తిని సుసంపన్నం చేసిన వారిలో టంగుటూరు ప్రకాశం పంతులు ప్రముఖుడు. టంగుటూరి జీవితం నుంచి నేర్చుకోదగిన విషయాలెన్నో మనకు అవగతమవుతాయి. ముఖ్యంగా నేటి యువత స్వీకరించదగిన అంశాలెన్నో ఆయన చరిత్రలో మనకు కనిపిస్తాయి. నేడు ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా అవేంటో ఒక్కసారి అవలోకిద్దామా...!

- న్యూస్‌టుడే, ఒంగోలు సాంస్కృతిక విభాగం, వినోదరాయునిపాలెం(నాగులుప్పలపాడు)



బడిలో ఉండగానే లాయర్ కోటు కుట్టించారు.



ప్రకాశం తనేం కావలనుకున్నారో చిన్ననాడే నిర్ణయించుకున్నారు. ఎన్నో కష్టాలకోర్చి... ఆయన తన లక్ష్యాన్ని ఎలా చేరారో తెలుసుకోవడం నేటి యువతకు ఉపయుక్తం. 1884లో తండ్రి గోపాలకృష్ణయ్య చనిపోయిన తర్వాత, తల్లి సుబ్బమ్మ ప్రకాశం విద్యాభ్యాసం కోసం నానా కష్టాలు పడాల్సి వచ్చింది. ఒకసారి మిడిల్ స్కూల్ దరఖాస్తుకు మూడు రూపాయల ఫీజు కట్టాల్సి వచ్చింది. వారి వద్ద డబ్బు లేదు. డబ్బు కోసం ప్రకాశం ఒంగోలు నుంచి 25 కి.మీ. దూరంలో ఉన్న అద్దంకిలోని తన బావగారింటికి నడిచి వెళ్లాడు. పాపం.. ఆయనా సాయం చేయలేకపోయాడు. చివరకు తల్లి సుబ్బమ్మ తన పట్టు చీర తాకట్టు పెట్టి డబ్బు సమకూర్చింది. ఈ ఉదంతం ఆయనను ఆలోచింపజేసింది. తన ఇంటి ఎదురుగా ఉండే లాంగ్ కోటు ప్లీడర్ల లాగా తానూ ప్లీడరై ధనం సంపాదించాలని ఆనాడే ప్రకాశం మనసులో దృఢంగా నిర్ణయించుకున్నారు. తనపై తనకున్న నమ్మకం, లక్ష్యాన్ని చేరుకోవాలన్న దృఢ సంకల్పంతో ఆయన మిడిల్ స్కూల్‌లో ఉండగానే లాంగ్ కోటు కుట్టించేసుకున్నారు.

పడి లేచిన కెరటం



ప్రకాశం 1886లో రాజమహేంద్రవరం చేరి... మెట్రిక్యులేషన్ పరీక్ష రాశారు. కానీ అప్పటికే యవ్వన స్నేహాల వల్ల విద్యాభ్యాసం కుంటుపడి... పరీక్షలో తప్పారు. అంత మాత్రానికే ఆయన బెంబేలు పడలేదు. తనలో లోపం ఎక్కడుందో తెలుసుకున్నారు. 1889లో ప్రైవేటుగా చదివి మెట్రిక్యులేషన్ ఉత్తీర్ణులయ్యారు. దీంతో ఆయనకు బంధువులు హనుమాయమ్మను ఇచ్చి పెళ్లి చేసేందుకు ధైర్యంగా ముందుకు వచ్చారు. ఒకప్పుడు అల్లరి చిల్లరి నాటకాల ప్రకాశం... కొంతకాలానికి విద్యావంతుడు. యువ రాజకీయవేత్తగా 1901 నాటికి రాజమండ్రి మున్సిపల్ ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఒకనాడు పరీక్ష తప్పిన ప్రకాశమే 1907 నాటికి ఇంగ్లండ్‌లో బారిస్టర్ విద్య పూర్తి చేసి, స్వదేశానికి తిరిగి వచ్చారు. అపజయం ఎదురైతే.. అధైర్య పడవద్దు... మరింత మనోస్థయిర్యంతో ఉండాలన్న ఆయన సిద్ధాంతాన్ని మనం కూడా ఆచరిస్తే.. ఎన్నో విజయాలు వరిస్తాయి.

లక్ష్యం మార్చిన లండన్

పెద్ద ప్లీడరై... ధనం సంపాదించాలనుకుని... బారిస్టర్ చదివేందుకు 1904లో లండన్ చేరిన ప్రకాశం జీవితంలో మలి ప్రస్థానం ఉన్నతస్థాయి జాతీయ భావాలకు ఊపిరులూదింది. లండన్ ఇండియన్ అసోసియేషన్ సభ్యుడైన ఆయనకు జాతీయ కాంగ్రెస్ స్థాపకుల్లో ముఖ్యులైన సర్, హెన్రీకాటన్, సర్ విలియం వెడర్‌బర్న్ కాంగ్రెస్ మొదటి అధ్యక్షుడైన డబ్ల్యూ.సి.బెనర్జీ లాంటి వారి సాన్నిహిత్యం లభించింది. దత్ రాసిన 'ఎకనమిక్ ఆఫ్ సర్వే ఇండియా' ఆంగ్లేయుల పాలనలో భారతీయులకు జరుగుతున్న అన్యాయాలను కళ్లకు గట్టింది. అది చదివిన ప్రకాశం పంతులులోని అసలు సిసలైన జాతీయవాది నిద్ర లేచాడు. యువతగా ఉండగా ఏర్పడిన దేశభక్తి భావాలే ఆయనను జీవితాంతం వెన్నంటి నడిపించాయి. స్వాతంత్ర్య పోరాట యోధుడిగా తీర్చిదిద్దాయి. నేటి యువత సైతం ఇదే బాటలో నడిస్తే మరెందరో 'ప్రకాశాలు' ఉదయిస్తారు.



దేవరంపాడు విజయస్తూపం

నిధులు రాకుండానే ఆనకట్ట నిర్మాణం



1953, అక్టోబరు 1న కర్నూలు రాజధానిగా ఏర్పడిన ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ప్రకాశం, విజయవాడ వద్ద కృష్ణా నది మీద బ్యారేజీ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపారు. కేంద్రం నుంచి నిధులు ఇంకా రాలేదు. వరదలకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దీంతో ప్రకాశం నిధులు వచ్చే వరకూ ఆగలేదు. ముందు ఆనకట్ట నిర్మాణాన్ని ప్రారంభించాలని ఆదేశాలిచ్చారు. తిరుపతి విశ్వవిద్యాలయం, గుంటూరులో హైకోర్టు మొదలైనవన్నీ ఆయనకు ప్రజల పట్ల ఉన్న అభిమానానికి నిదర్శనాలు. ప్రకాశం పంతులు స్ఫూర్తిని.. ఆయన దీప్తిని.. మన నాయకులు అందిపుచ్చుకుంటే... విమానాశ్రయం, శిల్పారామం, ఎర్రన విశ్వవిద్యాలయం, దొనకొండ పారిశ్రామిక నగరం, రామాయపట్నం ఓడరేవు.. ఇలా ఏళ్లుగా ఊరిస్తున్న ప్రాజెక్టులన్నీ కార్యరూపం దాల్చుతాయి.

అలాంటి తెగువ ఉండాల్సిందే...

ఈ రోజు మన శాసనసభలు, అధికార ప్రతిపక్షాల తీరుతెన్నులు ఎలా ఉంటున్నాయో చూస్తున్నాం. ఏ విషయంపైనా ఇరుపక్షాలకూ స్పష్టత ఉండదు. ఒకరు అవునంటే, మరొకరు కాదంటారు. ఇలా ఎన్నో అంశాలు.. చట్టాలు, శాసనాలు కాకుండానే కాలంలో కరిగిపోయాయి. కానీ, టంగుటూరి ప్రకాశం పంతులు పద్ధతి అలా కాదు.. ఆయన పట్టు ఉడుం పట్టే. ఆ రోజుల్లో జమీందారులంటే సాధారణ ప్రజలు హడలిపోయేవారు. వారికి వ్యతిరేకంగా మాట్లాడటానికి ప్రజాప్రతినిధులు సైతం జంకేవారు. జమీందారులను మచ్చిక చేసుకునేందుకు ఆంగ్లేయులు కూడా పాకులాడేవారు. అలాంటి పరిస్థితుల్లో 1937లో ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలోని రాజాజీ మంత్రివర్గంలో రెవెన్యూ మంత్రిగా ఉన్న ప్రకాశం- రైతులకు, శ్రామిక కూలీలకు మేలు చేకూర్చే జమీందారీ నివేదికను 18 సంపుటాలతో తయారు చేసి.. తర్వాత కాలంలో జమీందారీలను రద్దు చేస్తూ వచ్చిన చట్టానికి బాటలు వేశారు. ఈరోజు ఇసుక, మద్యం, గనుల వంటి బలమైన మాఫియాలకు మన నాయకులు ఎలా దాసోహమంటున్నారో చూస్తున్నాంగా.



స్వగ్రామంతో అనుబంధం

ప్రకాశం పంతులు ఎన్ని చదువులు చదివినా.. ఎంత సంపాదించినా.. ఎంత ఉన్నతికి ఎదిగినా తాను జన్మించిన ఊరును మాత్రం విస్మరించలేదు. దానిపై ఎనలేని మమకారాన్ని పెంచుకున్నారు. దాన్ని వెల్లడి చేసే సంఘటనలు ఎన్నో ఉన్నాయి. అది 1956, అక్టోబరు నెల.. 18వ తేదీ వృద్ధాప్యంలో ఉన్న ప్రకాశం ఒంగోలు నుంచి అమ్మనబ్రోలు రైల్వేస్టేషన్‌లో దిగి గుర్రపు బండి ద్వారా వినోదరాయునిపాలెం చేరారు. ఎవరూ పలకరించిన పాపాన పోలేదు. ఆ రోజు ఉదయం పది గంటల ప్రాంతంలో భైరపనేని సుబ్బారావు ప్రకాశాన్ని పలకరించి... తాతగారని సంబోధించి వరిఇగ బియ్యం, గోంగూర తెచ్చి ఇచ్చారు. నాడిపినేని చంద్రయ్య పంతులు నమస్కారం పెట్టగా, ఎవరి అబ్బాయివంటూ అడిగి 'రేయ్ బాబూ నాకు కొర్ర బియ్యం కావాలని అడిగారు. ఆయన తెచ్చి ఇచ్చారు. తర్వాత నాగయ్య అనే వ్యక్తి సాయంతో పడవ రేవుకు చేరి.. పడవపై దేవరంపాడు శిబిరానికి చేరారు. నాలుగు రోజులు ఆ శిబిరంలోనే బస చేసి.. మళ్లీ పడవల మీద తీసుకువచ్చి గుర్రపు బండిపై ప్రకాశాన్ని రైల్వే స్టేషన్‌కు చేర్చారు. ఆ సమయంలో గ్రామ ప్రజలను చూసి ఎంతో ఉద్వేగానికి గురైన ప్రకాశం 'ఇదే ఆఖరిసారి నేను వచ్చేది. ఇకపై నేను రాలేను. అందరికీ వందనాలు' అని చెప్పి వచ్చేశారు. 1957 మే 20 తేదీ హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రిలో కన్నుమూశారు.



ప్రకాశం స్వగృహం (ఆధునికీకరణ అనంతరం)

అన్నింటా ఆత్మస్థయిర్యం...

సైమన్ కమిషన్ బహిష్కరణ, ఉప్పు సత్యాగ్రహం, విదేశీ వస్తు, వస్త్ర బహిష్కరణ, జాతీయ విద్యాలయం ఏర్పాటు తదితరాల్లో ప్రకాశం చూపిన తెగువ మనందరికీ తెలిసిందే. ఆయనకు ఆంధ్రకేసరిగా గుర్తింపు వచ్చిందీ ఈ సమయంలోనే. స్వరాజ్య పత్రిక స్థాపన, నేలటూరు ఖద్దరు ఉద్యమం, ఒంగోలు బాంబు కేసు వాదన, దేవరంపాడు విజయస్తూపం మొదలైనవన్నీ ప్రకాశం పంతులు గరించి మనకు మననం చేస్తూనే ఉంటాయి.

ఉప్పుసత్యాగ్రహ శిబిరం విజయం సందర్భంగా బాబబూ రాజేంద్రప్రసాద్ ఆవిష్కరించిన శిలా ఫలకం



"ప్రకాశం పంతులు బాల్యం, యవ్వనం, వృత్తి పంథా, రాజకీయ మార్గం, పరిపాలనా కాలం, అన్నీ నేటి తరానికి జీవన పాఠ్యాంశాలే. ఆయన ప్రతి అడుగులోనూ ప్రత్యేకత స్పష్టంగా కనిపిస్తుంది. ప్రస్తుతం నాగులుప్పలపాడు మండలంలో ఉన్న వినోదరాయనిపాలెంలో 1872 ఆగస్టు 23న జన్మించిన ప్రకాశం జీవితమంతా ప్రజల కోసమే సాగింది. మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ వంటి దిగ్గజాల వద్ద కూడా తన అభిప్రాయాలను నిష్కర్షగా ప్రకటించిన మేరునగ ధీశాలి ఆయన. బాల్యం నుంచే జీవితం ఆయనకు పోరాట పంథా నేర్పింది.. చిల్లిగవ్వ లేని రోజు.. రూ.లక్షలాదిగా ధనం ఉన్ననాడు.. మళ్లీ అంతా త్యాగం చేసిన నాడు.. అన్ని వేళలా ఆయన ఒకే పంథాలో నడిచారు."



చేతులెత్తి సంఘీభావం తెలుపుతున్న బ్యాంకు ఉద్యోగులు, అధికారులు, అనుబంధ సంఘాల ప్రతినిదులు



హాజరైన బ్యాంకు ఉద్యోగులు

బ్యాంకు ఉద్యోగుల సమ్మె విజయవంతం

నిలిచిపోయిన సేవలు, కార్యకలాపాలు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: తొమ్మిది బ్యాంకు ఉద్యోగ సంఘాల ఐక్య వేదిక యూఎఫ్‌బీయూ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సమ్మె విజయవంతమైంది. ఉద్యోగుల సమ్మెతో బ్యాంకు కార్యకలాపాలు స్తంభించిపోయాయి. జిల్లా వ్యాప్తంగా 474 బ్యాంకు బ్రాంచిలు మూతపడ్డాయి. సమ్మెలో భాగంగా ఒంగోలులోని నెల్లూరు బస్టాండ్ వద్ద ఉన్న ఆంధ్రా బ్యాంకు ప్రధాన శాఖ వద్ద నిర్వహించిన సభలో యూఎఫ్‌బీయూ కన్వీనరు పార్థసారథి మాట్లాడుతూ ఈ సమ్మె ఉద్యోగుల జీతాల కోసమో, వ్యక్తిగత ప్రయోజనాల కోసమో చేస్తున్నది కాదన్నారు. ప్రజల ప్రయోజనం కోసం చేస్తున్నదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బ్యాంకుల సంస్కరణల పేరుతో అనుసరిస్తున్న మొండి వైఖరిని దుయ్యబట్టారు. విలీనం ద్వారా బ్యాంకింగ్ వ్యవస్థను ప్రైవేటుపరం చేయడానికి ప్రభుత్వం కుట్ర పన్నిందని ఆరోపించారు. దానిని ప్రజానీకం తిప్పికొట్టాలన్నారు. బ్యాంకులకు పేరుకుపోయిన రూ.లక్షల కోట్ల మొండి బకాయిలను వెంటనే వసూలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే భవిష్యత్తులో ప్రజల మద్దతుతో మరిన్ని సమ్మెల ద్వారా ప్రభుత్వ బ్యాంకులను కాపాడుకుంటామన్నారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పీవీఆర్ చౌదరి మాట్లాడుతూ ప్రభుత్వ బ్యాంకులను కాపాడుకోకపోతే మనుగడ లేదన్నారు. కార్పొరేట్ సంస్థలకు రుణాలు దోచిపెట్టి, వారు ఎగ్గొటినా కాపాడే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఖాతాదారుల ప్రయోజనం కోసం ఉద్యోగులు చేస్తున్న సమ్మెతో ప్రభుత్వానికి కనువిప్పు కలగాలన్నారు. సీపీఐ నగర కార్యదర్శి యు.ప్రకాశం మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరుగుతున్న బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు తమ పార్టీ పూర్తి మద్దతుగా నిలుస్తుందన్నారు. రూ. లక్షల కోట్ల మొండి బకాయిలను వసూలు చేయకుండా, వాటిని మాఫీ చేయాలని చూస్తే బ్యాంకింగ్ వ్యవస్థ దెబ్బతింటుందన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి కొండారెడ్డి, ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం కార్యదర్శి శ్రీనివాసరావు, ఏఐబీఓఏ డిప్యూటీ జనరల్ సెక్రటరీ పి.కె.రాజేశ్వరరావు, ఏఐబీయూసీ ప్రాంతీయ కార్యదర్శి వి.శ్రీనివాసరావు, ఎన్‌సీబీఈ ఉపాధ్యక్షుడు జి.విజయమోహన్, ఏఐబీఈఏ ప్రతినిధి వి.వేణుగోపాల్, ఏఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.ఎస్.సాయి, బీఈఎఫ్ఐ నాయకుడు చిడితోటి శోభన్‌బాబు తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో నరేంద్రబాబు, కిరణ్‌రాకేష్, ప్రసాద్, జానకీరాం, రామచంద్రరావు, బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి, లక్ష్మీనృ సింహస్వామి దేవాలయాల్లో బుధవారం ప్రత్యేక పూజలు జరుగనున్నాయి. పుబ్బ నక్షత్రం విదియ తిథి. ఉదయం ఆరు గంటలకు అభిషేకం, మధ్యాహ్నం, 1.00 నుంచి 1.30 గంటల వరకు పంచహారతులు, 1.30 నుంచి 2.00 వరకు స్వల్ప విరామం ఉంటుంది. సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు ఆలయ శుద్ధికి దర్శనాలు నిలిపివేస్తారు. రాత్రి 7.00 నుంచి 7.45 గంటలకు ప్రదోష కాలార్చన అనంతరం ఆలయ తలుపులు మూసి వేస్తారు. నిత్యాన్నదాన పథకం ద్వారా 50 మంది భక్తులకు అన్నదానం చేస్తున్నట్లు వేదపండితులు వంగల హరిశంకరావధాని తెలిపారు. షిర్డీ సాయిబాబా మందిరంలో అన్నదానం చేస్తారు.

– న్యూస్‌టుడే, శింగరకొండ (అద్దంకి).

పరిమితికి మించి ప్రాణాలకు తెగించి!





ఆ మార్గంలో ప్రయాణమంటే కత్తి మీద సామే. దారి పొడవునా గోతులు ఉండడంతో చోదకులు ఆచీ తూచీ ప్రయాణం సాగించాల్సిందే. కానీ ప్రయాణీకులు ప్రాణాలు పణంగా పెట్టి జీపు టాపుపై వెళ్తున్నారు. కనీస భద్రత పాటించాల్సిన జీపు చోదకులు అవేవీ పట్టించుకోకుండా పరిమితి మించి ఎక్కువ మందిని తీసుకెళ్తూ ప్రమాదాల బారిన పడుతున్నారు. బల్లికురవ-అద్దంకి రహదారిలో బండివారి పాలెం-కొప్పరం గ్రామాల మధ్య సోమవారం కనిపించిన దృశ్యాలివీ.. రెండు జీపుల్లో బాయినెట్, టాపుపై కూర్చుని వెళ్తున్నారు. గోతుల వద్ద ఏ మాత్రం ఒరిగినా ప్రమాదం తప్పదు మరి. సకాలంలో బస్సులు నడుపకపోవడంతో ఇలా వెళ్తున్నామని ప్రయాణీకులు చెబుతున్నారు. – న్యూస్‌టుడే, బండివారిపాలెం (సంతమాగులూరు)

మార్కాపురంలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో నీటి ఎద్దడితో అల్లాడుతున్న మార్కాపురం పట్టణంలో... గ్రామీణ ప్రాంతాల నుంచైనా నీటిని తెచ్చి సరఫరా చేయాలని ప్రజారోగ్యశాఖ ఎస్ఈ టి.మోహన్ సూచించారు. సోమవారం 'ఈనాడు' ప్రధాన సంచికలో ప్రచురితమైన 'బిందెడు కష్టం' శీర్షికన ప్రచురితమైన కథనానికి పురపాలకశాఖ ఉన్నతాధికారులు స్పందించారు. మార్కాపురంలో నెలకొన్న ఇబ్బందులు తెలుసుకునేందుకు ఎస్ఈ మోహన్... ఇంజినీరింగ్ విభాగ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం అందుబాటులో ఉన్న సాగర్ జలాలు మరో పదిరోజులకు మించి వచ్చే అవకాశాలు లేనందున ఇతర మార్గాలపై దృష్టిపెట్టాలన్నారు. పట్టణం చుట్టుపక్కల 15 కిలోమీటర్ల పరిధిలోనైనా నీటిని సేకరించి ప్రజలకు ట్యాంకర్ల ద్వారా అందించేందుకు ప్రయత్నించాలన్నారు. ఇటీవల మార్కాపురం మండల పరిధిలో సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు, కుంటలు నిండినట్లు సమాచారం ఉందన్నారు. ఆయా గ్రామాలకు వెళ్లి పంచాయతీ అధికారులు, సర్పంచులతో మాట్లాడాలన్నారు. ఈ విధంగా సేకరించిన ఒక్కో ట్రిప్పు నీటికి రూ.600 వరకు చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. మున్సిపాలిటీ ఆధీనంలో పనిచేయకుండా ఉన్న 150కి పైగా డీప్‌బోర్ల లోతు పెంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆ మేరకు అనుమతులు వెంటనే మంజూరు చేస్తామన్నారు. తొలి విడతగా 50 డీప్‌బోర్లలో లోతు పెంచాలన్నారు. ఎక్కడైనా నీరు పడే అవకాశం ఉంటే అక్కడ నూతన డీప్ బోర్లు వేయాలన్నారు. వ్యవసాయ డీప్‌బోర్లను రైతులతో మాట్లాడి తీసుకోవాలన్నారు. సెప్టెంబరు మొదటి వారం నుంచి ఇబ్బందులు అధికమయ్యే అవకాశమున్నందున ఇప్పటి నుంచే అన్ని మార్గాలపై దృష్టిపెట్టి యుద్ధప్రాతిపదికన పనులు చేయాలన్నారు. సమీక్షలో ప్రజారోగ్యశాఖ ఈఈ రామ్మోహనరావు, కమిషనర్ షేక్ ఫజులుల్లా, డీఈ ఎర్నాయుడు, 6వ వార్డు కౌన్సిలర్ వక్కలగడ్డ మల్లికార్జున్ పాల్గొన్నారు.



నీటి సమస్యపై స్థానిక అధికారులతో చర్చిస్తున్న ప్రజారోగ్యశాఖ ఎస్ఈ మోహన్

ఈనాడు కథనానికి స్పందన

గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట

నిప్పట్లపాడులో పర్యటించిన రాష్ట్ర ప్రణాళిక బృందం

చీమకుర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని రాష్ట్ర ప్రణాళికా బృందం అధికారిణి బి.విజయకుమారి పేర్కొన్నారు. దత్తత తీసుకున్న వారు, దాతలు, ఔత్సాహికుల భాగస్వామ్యంతో గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని వివరించారు. ఆయా పనులకు 70 శాతం నిధులను ప్రభుత్వమే సమకూరుస్తుందన్నారు. చీమకుర్తి మండలం నిప్పట్లపాడులో మంగళవారం ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... జిల్లాలో ఎంపిక చేసిన రెండు ఆదర్శ గ్రామాల్లో నిప్పట్లపాడు ఒకటన్నారు. గ్రామానికి చెందిన ప్రవాస భారతీయుడు మువ్వా రఘుకిరణ్ దీనిని దత్తత తీసుకున్నారు. ముందుగా పంచాయతీ కార్యాలయంలో మండల అధికారులు, రఘుకిరణ్ తండ్రి మువ్వా మాలకొండయ్య, పలువురు గ్రామస్థులతో విజయకుమారి సమావేశమయ్యారు. ఇప్పటి వరకు గ్రామంలో చేపట్టిన, చేపట్టాల్సిన పనుల వివరాలు తెలుసుకున్నారు. శ్మశానవాటిక అభివృద్ధి, మంచినీటి సరఫరా, మొక్కల పెంపకం, మరుగుదొడ్ల నిర్మాణం తదితర పనులు జరుగుతున్నాయని... ఆరోగ్య ఉప కేంద్రం, అంగన్‌వాడీ కేంద్రాలు, సైడు కాలువలు, అయ్యప్పరాజుపాలెంలో శ్మశానవాటికకు రహదారి ఏర్పాటు తదితరాలు చేపట్టాల్సి ఉందని వివరించారు. అనంతరం శ్మశాన వాటిక, ఇతర అభివృద్ధి పనులను పరిశీలించారు. ప్రాథమిక పాఠశాల, శిథిలావస్థలో ఉన్న ఆరోగ్య ఉప కేంద్రం భవనాన్ని చూశారు. ఆరోగ్య ఉప కేంద్రం పునర్నిర్మాణానికి రూ.15 లక్షలు, కాలువల నిర్మాణానికి రూ.50 లక్షలు, రెండు అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణాలకు రూ.15 లక్షలు, రెండు ఆర్వో ప్లాంట్ల నిర్మాణాలకు రూ.12 లక్షలతో ప్రతిపాదించారు. అయ్యపరాజుపాలెంలో శ్మశానవాటిక రహదారి ఏర్పాటుకు నిర్ణయించారు. ప్రణాళికా బృందం సభ్యురాలు ఎం.అనిత, డ్వామా అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ కాత్యాయని, తహసీల్దారు అశోకవర్ధన్, ఎంపీడీవో ప్రసాద్, పశు వైద్యాధికారిణి డాక్టర్ ప్రశాంతి, ఎంఈవో కిషోర్ బాబు, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శి శంకరరావు, సర్పంచి పేరమ్మ, గంగిరెడ్డి ఓబులరెడ్డి తదితరులు పాలొన్నారు.



శ్మశాన వాటిక అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న అధికారులు